RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 136, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 27 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-

## నేడు వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం!

బలపడుతున్న ఉపరితల ఆవర్తనం



ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో వర్షాలు

ఉపరితల ఆవర్తనంతో ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో ఇప్పటికే పలుచోట్ల భారీ వర్షాలు

2లో

# రొటీన్ సమావేశాలు వద్దు..
# ప్రజల కోసం పనిచేయండి

: బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

బ్యాంకర్ల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి

సీజన్ చివర్లో రైతులకు రుణాలిస్తే ఏం ప్రయోజనమని ప్రశ్న

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని హితవు



అమరావతి: కేవలం సమావేశాలు నిర్వహించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని... బ్యాంకులు తమ నిర్ణయాలను ప్రజలు, రైతులు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో మాట్లాడుతూ, బ్యాంకర్లు తమ పనితీరును మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. మిగతా..2లో

## భారత్‌లో సుజుకీ మెగా ప్లాన్...
## రూ. 70,000 కోట్ల భారీ పెట్టుబడులు

రాబోయే ఐదారు సంవత్సరాల్లో ఈ పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడి




తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ 'ఈ-విటారా'ను ప్రారంభించిన ప్రధాని మోదీ

గుజరాత్‌లోనే తయారీ..

100కి పైగా దేశాలకు 'ఈ-విటారా' ఎగుమతి

2లో



## ఈ నెల 30 నుంచి అసెంబ్లీ

ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు..

'కాళేశ్వరం' నివేదికపై చర్చ!

- సభ ముందుకు జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ కాళేశ్వరం నివేదిక
- ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం
- అసెంబ్లీలో చర్చించాకే కాళేశ్వరం అవకతవకలపై చర్యలని కోర్టుకు స్పష్టం చేసిన ప్రభుత్వం

2లో

## కూటమి ప్రభుత్వానికి
# మానవత్వం లేదు

దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు ఆరోపణలు

కూటమి సర్కారుపై షర్మిల విమర్శలు

రీ-వెరిఫికేషన్ పేరుతో అర్హులను వేధిస్తున్నారని ఆరోపణ

బోగస్ పెన్షన్ల ఏరివేతను స్వాగతిస్తున్నామన్న షర్మిల

అనర్హుల జాబితాను మరోసారి పరిశీలించాలని ప్రభుత్వానికి డిమాండ్




అమరావతి: దివ్యాంగుల పెన్షన్ల రీ-వెరిఫికేషన్ పేరుతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను వేధిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. అనర్హులను ఏరివేసే నెపంతో, అర్హులైన దివ్యాంగుల పింఛన్లను సైతం తొలగించి వారి పొట్టకొట్టాలని చూడటం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల మానవత్వంలేదంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా మిగతా..2లో

## అలా చేస్తే న్యాయవ్యవస్థపై నమ్మకం పోతుంది: సుప్రీంకోర్టు

తీర్పుల వెల్లడిలో జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన



న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని వ్యాఖ్య

మూడు నెలల్లో తీర్పు ఇవ్వకపోతే సీజే దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశం

అప్పటికీ ఆలస్యమైతే కేసును మరో బెంచ్‌కు బదిలీ చేయాలని సూచన

అలహాబాద్ హైకోర్టులో ఏడాదిగా తీర్పు పెండింగ్‌పై తీవ్ర ఆశ్చర్యం

అన్ని హైకోర్టులకు ఈ ఆదేశాలు పంపాలని రిజిస్ట్రార్లకు ఉత్తర్వులు

2లో

భారత్ పై అమెరికా భారీ టారిఫ్ లు...

## ఆ రెండు దేశాలకు లాభదాయకం



భారత ఎగుమతులపై అమెరికా భారీ సుంకాల విధింపు

ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్న 50 శాతం టారిఫ్‌లు

చైనా, వియత్నాం వంటి దేశాలకు లాభం చేకూరే అవకాశం

2లో

## కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా...

పీసీసీ చీఫ్ ఒక గజినీ: బండి సంజయ్




- బీజేపీ ఎంపీల గెలుపుపై దొంగ ఓట్ల ఆరోపణలను ఖండించిన బండి సంజయ్
- ఆరు గ్యారంటీల హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రశ్న
- కరీంనగర్‌లో ఒకే మైనారిటీ ఇంట్లో 200 ఓట్లు ఉన్నాయని ఆరోపణ

# క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..
# ఇక మనమే గ్లోబల్ హబ్

అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం

- ★100 దేశాలకు 'మేడ్ ఇన్ ఇండియా' ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులు ప్రారంభం
- ★క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీలో భారత్ ప్రపంచ హబ్‌గా మారుతుందన్న ప్రధాని
- ★భారత్‌లో బ్యాటరీల తయారీ కోసం మూడు జపాన్ కంపెనీల భాగస్వామ్యం
- ★పెట్టుబడుల కోసం రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ ★పడాలని మోదీ పిలుపు
- ★సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలపై ఇకపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్న ప్రధాని



ఢిల్లీ: ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని



మిగతా..2లో



## ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

- విద్యాభివృద్ధికి ప్రైవేటు సంస్థలు కలిసి రావాలి

2లో

సముద్రంలో శత్రువులకు చెక్..

## నౌకాదళంలోకి రెండు స్వదేశీ యుద్ధనౌకలు

భారత నౌకాదళంలో చేరిన ఐఎన్ఎస్ హిమగిరి, ఉదయగిరి యుద్ధనౌకలు



ఒకేరోజు రెండు ప్రధాన యుద్ధనౌకల జలప్రవేశం ఇదే తొలిసారి

75 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మాణం

2లో

## మర్యాద తగ్గిందో జాగ్రత్త..
## ప్రపంచ దేశాలకు ట్రంప్ వార్నింగ్

మాకు మర్యాద ఇవ్వకుంటే వడ్డింపులు తప్పవన్న అమెరికా అధ్యక్షుడు



చైనా కంపెనీలను ప్రోత్సహిస్తున్నాయని పలు దేశాలపై ఆరోపణలు

అమెరికా చిప్ ఎగుమతులపై భారీగా పన్నులు విధిస్తున్నాయని ఫైర్

2లో



## ఖైరతాబాద్ గణేశుడి తొలి పూజలకు సీఎం, గవర్నర్

హైదరాబాద్/ఖైరతాబాద్,: ఖైరతాబాద్‌లో విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ముస్తాబైన స్వామి వారికి చవితి పండుగ రోజున తొలి పూజలను సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించనున్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సైతం పూజలకు హాజరు కానున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. సోమవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దానం నాగేందర్ నేతృత్వంలో ప్రతినిధులు సీఎంను ఆయన నివాసంలో కలి'ట ఆహ్వాన పత్రికను అందజేశారు. తొలిరోజు పూజలకు హాజరవుతానని సీఎం హామీ ఇచ్చినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు..

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అంశంపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఈ నెల 30 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనుంది. దాదాపు ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశాల్లో కాళేశ్వరం నివేదికపైనే ప్రధానంగా చర్చ జరగనుండటంతో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇటీవలే ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది. అయితే, ఈ నివేదికను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలన్న పిటిషనర్ల అభ్యర్థనను తోసిపుచ్చింది. విచారణ సందర్భంగా, అసెంబ్లీలో నివేదికపై చర్చ జరిపిన తర్వాతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం తరఫున కోర్టుకు స్పష్టం చేశారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఒకవేళ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించింది. పూర్తి వివరాలతో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఐదు వారాలకు వాయిదా వేసింది.

## కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా... పీసీసీ చీఫ్ ఒక గజినీ: బండి సంజయ్

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలు నిరాధారమని, కరీంనగర్‌తో పాటు 8 నియోజకవర్గాల ప్రజలను అవమానించారని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని వ్యక్తి దొంగ ఓట్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. "గతంలో నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి దిగిపోయినప్పుడు, ఒక బీసీగా స్పందించానని చెప్పిన మహేశ్ గౌడ్, ఇప్పుడు నేను బీసీని కాదని చెప్పడం విడ్డూరం. ఆయన్ను చూస్తే నాకు గజినీ సినిమా గుర్తుకొస్తోంది" అంటూ ఎద్దేవా చేశారు. దొంగ ఓట్ల గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు, జగిత్యాలలో జరిగిన ఓట్ల చోరీ గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బండి సంజయ్ దుయ్యబట్టారు. "మహిళలకు ఇస్తామన్న రూ. 2,500, పెంచుతామన్న పింఛన్లు, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు, తులం బంగారం, స్కూటీలు ఎక్కడికి పోయాయి రేవంత్ రెడ్డి?" అని నిలదీశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని, త్వరలో ప్రజలు కాంగ్రెస్ నేతలను రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుందని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు నయా పైసా కూడా విడుదల చేయలేదని దుయ్యబట్టారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తోందని బండి సంజయ్ విమర్శించారు. కరీంనగర్‌లోని కొన్ని మైనారిటీ ఇళ్లలో ఒక్కో ఇంట్లో 200 ఓట్లు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ ధర్మం, సనాతన ధర్మం కోసం బీజేపీ ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. "భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెస్ నేతలు ఎక్కడికి పోయారు? హిందూ పండుగలకు గుళ్లలో సౌండ్ పెట్టొద్దని చెప్పడం దుర్మార్గం" అని మండిపడ్డారు. యూపీఏ హయాంలోనే దేశంలోకి రోహింగ్యాలు పెద్ద ఎత్తున ప్రవేశించారని, టోపీలు పెట్టుకుని డ్రామాలు ఆడేది కాంగ్రెస్ నేతలేనని ఆయన విమర్శించారు.

## మర్యాద తగ్గిందో జాగ్రత్త.. ప్రపంచ దేశాలకు ట్రంప్ వార్నింగ్

అమెరికా: అమెరికాకు మర్యాద ఇవ్వని దేశాలపై టారిఫ్ లు విధించే విషయంలో వెనక్కి తగ్గబోనని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. అగ్రరాజ్యంలోని పలు టెక్ కంపెనీల పట్ల విదేశాల్లో తీవ్ర వివక్ష కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం 'ట్రూత్ సోషల్' లో తాజాగా ఓ పోస్టు పెట్టారు. అమెరికాకు చెందిన టెక్ కంపెనీల ఎగుమతులపై వివిధ దేశాలు భారీగా సుంకాలు విధిస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. అదే సమయంలో చైనా కంపెనీల పట్ల అవే దేశాలు ఉదారంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఈ వివక్షకు ఇకపై ముగింపు పలకాలని హెచ్చరించారు. అమెరికా పట్ల కనీస మర్యాద చూపకుండా తమ కంపెనీలపై భారీగా పన్నులు వేస్తున్న సుంకాలను వెంటనే సవరించాలని సూచించారు. లేనిపక్షంలో అమెరికా అధ్యక్షుడిగా ఆయా దేశాలపై భారీ మొత్తంలో టారిఫ్ లు విధిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. తమ దేశానికే ప్రత్యేకమైన అత్యున్నత సాంకేతికత, చిప్ ల ఎగుమతిపై ఆంక్షలు విధిస్తానని హెచ్చరించారు. అమెరికా, అమెరికన్ కంపెనీలు ఇకపై ప్రపంచ దేశాలకు పిగ్గీ బ్యాంక్ లా ఉండబోవని ట్రంప్ స్పష్టం చేశారు.

## అలా చేస్తే న్యాయవ్యవస్థపై నమ్మకం పోతుంది: సుప్రీంకోర్టు

ఢిల్లీ: దేశంలోని పలు హైకోర్టులు తీర్పులు వెలువరించడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. విచారణ ముగిసి, తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత నెలలు, సంవత్సరాల తరబడి వెలువరించకపోవడం న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ జాప్యాన్ని నివారించేందుకు అత్యున్నత న్యాయస్థానం కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై ఏదైనా కేసులో తీర్పును రిజర్వ్ చేసిన మూడు నెలల్లోగా వెలువరించాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఆ గడువులోగా తీర్పు రాకపోతే, సంబంధిత హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఆ విషయాన్ని చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించింది. అప్పుడు చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని, సంబంధిత బెంచ్‌ను రెండు వారాల్లోగా తీర్పు ఇవ్వాలని కోరాలని సూచించింది. ఆ గడువులోగా కూడా తీర్పు రాకపోతే, ఆ కేసును విచారణ కోసం మరో బెంచ్‌కు బదిలీ చేయాలని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అలహాబాద్ హైకోర్టులో 2008 నాటి ఒక క్రిమినల్ అప్పీల్‌కు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో విచారణ ముగిసి ఏడాది కావస్తున్నా తీర్పు వెలువడకపోవడం "తీవ్ర దిగ్భ్రాంతికరం, ఆశ్చర్యకరం" అని ధర్మాసనం పేర్కొంది. చాలా హైకోర్టులలో తీర్పుల జాప్యంపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలకు సరైన యంత్రాంగం లేకపోవడం కూడా సమస్యను తీవ్రతరం చేస్తోందని అభిప్రాయపడింది. ప్రతి నెలా రిజర్వ్‌లో ఉండి, తీర్పు వెలువడని కేసుల జాబితాను రిజిస్ట్రార్ జనరల్స్ తప్పనిసరిగా చీఫ్ జస్టిస్‌కు అందించాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. తమ తీర్పు ప్రతిని దేశంలోని అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్‌కు పంపి, ఈ ఆదేశాలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

## భారత్‌పై అదనంగా మరో 25 శాతం సుంకాలు.. అమెరికా నోటీసు జారీ

భారతదేశం నుండి వచ్చే దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకాలను విధిస్తూ అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసు జారీ చేసింది. కొత్త సుంకాలు ఆగస్టు 27న అర్ధరాత్రి 12:01 నుండి అమల్లోకి వస్తాయి. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం జారీ చేసిన ఈ నోటీసులో, ఆగస్టు 6న సంతకం చేయబడిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు 14329ని సుంకాలు అమలు చేస్తున్నాయని పేర్కొంది. "రష్యన్ ఫెడరేషన్ ప్రభుత్వం అమెరికాకు చేస్తున్న బెదిరింపులకు" ప్రతిస్పందించాలని ఆ ఉత్తర్వు యూఎస్ ఏజెన్సీలను ఆదేశించింది. ఆ విధానంలో భాగంగా భారతదేశం కొత్త సుంకాలకు లక్ష్యంగా పెట్టుకుంది. నోటీసు అనుబంధంలో జాబితా చేయబడిన విస్తృత శ్రేణి భారతీయ ఉత్పత్తులకు ఈ సుంకాలు వర్తిస్తాయి. గడువు ముగిసిన తర్వాత ఉపయోగం కోసం వచ్చే లేదా గిడ్డంగులనుండి బయటకు తీసుకెళ్లే ఏవైనా వస్తువులకు ఈ సుంకాలు వర్తిస్తాయి. ఒప్పందం కుదరకపోతే రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై అదనపు సుంకాలు విధించవచ్చని లేదా మాస్కోపై అదనపు ఆంక్షలు విధించవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సంకేతాలిచ్చారు. ఎటువంటి పురోగతి సాధించకపోతే రాబోయే వారాల్లో "చాలా పెద్ద పరిణామాలు" ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇప్పటివరకు, చైనాతో సహా రష్యన్ చమురు కొనుగోలుదారులపై ఇలాంటి చర్యలను విధించకుండా అమెరికా తప్పించుకుంది. ఈ ఏడాది ఆగస్టులో, ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు, భారతదేశం నుండి వచ్చే వస్తువులపై మొత్తం సుంకాన్ని 50 శాతానికి పెంచారు, న్యూఢిల్లీ రష్యా చమురు కొనుగోలును కొనసాగించినందుకు జరిమానాగా. భారత అధికారులు ద్వితీయ సుంకాలు అని పిలవబడే వాటిని "అన్యాయం, అసమంజసమైనవి" అని విమర్శించారు. అదే సమయంలో శాంతి చర్చలలో పురోగతి పెరిగిన సుంకాల అవసరాన్ని తొలగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి తాను చేయగలిగినదంతా చేస్తామని భారతదేశం పునరుద్ఘాటించింది. మొత్తం సుంకాలను 50 శాతానికి పెంచిన అమెరికా చర్యను "చాలా దురదృష్టకరం" అని అభివర్ణించింది. వాషింగ్టన్ ఆర్థిక ఒత్తిడిని లెక్క చేయకుండా తన ప్రభుత్వం ఒక మార్గాన్ని కనుగొంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం అన్నారు. "ఎంత ఒత్తిడి వచ్చినా, దానిని తట్టుకునే శక్తిని పెంచుకుంటూనే ఉంటాం. నేడు ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ గుజరాత్ నుండి చాలా శక్తిని పొందుతోంది. దీని వెనుక రెండు దశాబ్దాల కృషి ఉంది..." అని అహ్మదాబాద్‌లో జరిగిన ఒక బహిరంగ ప్రసంగంలో ప్రధాని మోదీ అన్నారు.

## అమిత్ షా ప్రకటనపై 18 మంది మాజీ న్యాయమూర్తుల ఆక్షేపణ

ఢిల్లీ: 2011నాటి 'సల్వాజుడుం' తీర్పునకు సంబంధించి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాచేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని 18 మంది విశ్రాంత న్యాయమూర్తులు సోమవారం పేర్కొన్నారు. వ్యక్తిగతంగా అవమానపరిచే వ్యాఖ్యలు చేయడం మానాలని వారు హితవు పలికారు. మావోయిస్టులపై పోరాటంలో గిరిజన యువకుల్ని ప్రత్యేక పోలీసు అధికారులుగా ఉపయోగించుకున్న "సల్వాజుడుం" దళం.. చట్టానికి, రాజ్యాంగానికి విరుద్ధమైనదని.. దాన్ని రద్దుచేయాలని జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్.ఎస్.నిజ్జర్‌తో కూడుకున్న సుప్రీంకోర్టు ధర్మాసనం 2011 జులైలో తీర్పునిచ్చింది. ఆ తీర్పుపై దేశంలోనే ఉన్నతమైన రాజకీయ పదవిలో ఉన్న వ్యక్తి పక్షపాతంతో కూడుకున్న వ్యాఖ్యలు చేయడం న్యాయమూర్తులపై చెడు ప్రభావం చూపుతుందని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ మదన్ బి.లోకుర్ తదితరులతో కూడిన 18 మంది న్యాయమూర్తుల బృందం పేర్కొంది. వివిధ హైకోర్టుల్లో పనిచేసి రిటైరైన న్యాయమూర్తులు సి.ప్రవీణ్ కుమార్, ఎ.గోపాల్ రెడ్డి తదితరులతో పాటు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు ముగ్గురు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో మేధోమథనం

న్యూఢిల్లీ, : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై ప్రభుత్వం స్పష్టతకు వచ్చింది. రాజకీయ పోరాటంతో పాటు న్యాయ పోరాటం సైతం చేయాలని నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఈ అంశంపై వేసిన మంత్రుల కమిటీ సోమవారం ఢిల్లీకి చేరుకున్నారు. సాయంత్రం న్యాయ నిపుణుడు, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ సింఘ్వీతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీనియర్ నేతలు కేశవరావు, వి.హనుమంతరావు, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఇరవత్రి అనిల్ భేటీ అయ్యారు. కుల గణనపై నిపుణుల కమిటీ చైర్మన్, ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు, ఈరావత్రి అనిల్, వినయ్ కుమార్ కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని, అంతకంటే ముందు రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ఆదేశించిన అంశంపై ఇరువురితో చర్చించారు. బీసీలకు రిజర్వేషన్ల అమలు అధికారికంగా చేసే వెసులుబాటు లేకపోతే ఏ విధంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి? పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తే ఎలా ఉంటుంది? అనే అంశంపై చర్చించారు. రాష్ట్రపతి, గవర్నర్ కాలయాపనపై సుప్రీంను ఆశ్రయిస్తే? విద్య, ఉద్యోగాలు, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మార్చి 17న తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన రెండు బిల్లులూ ఐదు నెలలుగా రాష్ట్రపతి వద్దనే పెండింగ్‌లో ఉండటంపై చర్చించారు.



రాష్ట్రపతి, గవర్నర్‌ల కాలయాపనపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఎలా ఉంటుందని సింఘ్వీతో చర్చించారు. రాష్ట్రాలు పంపిన బిల్లులపైన 90 రోజుల్లోగా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన రూలింగ్ బీసీ రిజర్వేషన్ల బిల్లులకూ వర్తిస్తుందా? అనే అంశంపైనే ప్రధానంగా చర్చించారు. సుప్రీంకోర్టుకు వెళితే ఆ కారణం చూపి, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు హైకోర్టును గడువు కోరే అవకాశం పైనా చర్చలు జరిగాయి. సభలో బీసీ బిల్లులపై తీర్మానం పెట్టి ఆమోదించి, దాని ఆధారంగా జీవో తేవొచ్చా అనేదీ చర్చించారు. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో స్థానిక ఎన్నికలపై ముందుకు వెళుతూనే బిల్లుల ఆమోదం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించడం అనేదే ఖాయంగా కనిపిస్తోంది. ఆగస్ట్ 28 లోగా మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలి. 29న మంత్రివర్గ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలి. ఢిల్లీలో సోమవారం సమావేశంతో ఈ అంశంపై ఏం చేయాలన్న దానిపై స్పష్టత వచ్చినట్లు సమాచారం.

కేసీ వేణుగోపాల్‌తో రేవంత్, భట్టి భేటీ

కేసీ వేణుగోపాల్‌తో రేవంత్, భట్టి, ఉత్తమ్, పొంగులేటి, పొన్నం భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, మంత్రివర్గ విస్తరణ, జూబ్లిహిల్స్ ఉప ఎన్నికపై చర్చించారు. మంగళవారం ఉదయమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు బిహార్ వెళ్లనున్నారు. రాహుల్‌గాంధీ ఓటర్ అధికార్ యాత్రలో మంత్రులు పాల్గొంటారు.

## క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం.. ఇక మనమే గ్లోబల్ హబ్

క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. "గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది" అని ఆయన వివరించారు. భారత్-జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి. ఇదే మన రెండు దేశాల సంబంధాల బలానికి నిదర్శనం. మారుతి సుజుకితో మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ వేగంతో దూసుకెళుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు. గత దశాబ్దంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. "వ్యాపార అనుకూల వాతావరణం, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పెట్టుబడులకు అనువైన మార్గాలను సృష్టించాం. ఫలితంగా పదేళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 500 శాతం పెరిగింది" అని అన్నారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, "మేం ఇక్కడితో ఆగిపోం. ఇకపై సెమీకండక్టర్ల తయారీపై దృష్టి పెడతాం. త్వరలో ఆరు ప్లాంట్లు సిద్ధం కాబోతున్నాయి. అదేవిధంగా కీలక ఖనిజాల కోసం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించాం" అని ప్రధాని వెల్లడించారు. అభివృద్ధి అనుకూల విధానాల రూపకల్పనలో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## రొటీన్ సమావేశాలు వద్దు.. ప్రజల కోసం పనిచేయండి

బ్యాంకర్లు తమ పనితీరును మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే సగం కాలం గడిచిపోయిందని, ఈ సమయంలో రైతులకు అండగా నిలవాల్సిన బ్యాంకులు సీజన్ చివరిలో రుణాలు మంజూరు చేస్తే ప్రయోజనం ఉండదని చంద్రబాబు అన్నారు. "రైతులకు అవసరమైనప్పుడు రుణాలు, ఇతర ఇన్‌పుట్‌లు అందించాలి. కాలం దాటిపోయాక ఇచ్చే రుణాలతో వారికి ఉపయోగం శూన్యం" అని ఆయన చెప్పారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకులు కూడా కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచించాలని, నూతన సంస్కరణలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థ అమెరికా, చైనా వంటి దేశాలకు సవాలు విసిరేలా ఎదుగుతోందని, ఈ అభివృద్ధిలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కీలక పాత్ర పోషించాలన్నారు. సంపద సృష్టితో పాటు పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలను తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. 2047 నాటికి భారత్‌ను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాలన్న లక్ష్యంలో భాగంగా బ్యాంకులు సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, గ్రామీణ బ్యాంకింగ్ సేవలపై సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌కు గానూ రూ.1,80,540 కోట్ల రుణ లక్ష్యం కాగా, జూన్ నాటికి రూ.94,666 కోట్లు మంజూరు చేసినట్లు బ్యాంకర్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులకు రూ.985 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.49,831 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ.5,937 కోట్ల రుణాలు అందించినట్లు వివరించారు. వీటితో పాటు విద్యా రంగానికి రూ.252 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.1,146 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదు




ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ, "బోగస్ పెన్షన్లను గుర్తించి, దొంగ సర్టిఫికెట్లతో లబ్ధి పొందుతున్న వారిని ఏరివేయడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది. అలాంటిసర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, ఆ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. రీ-వెరిఫికేషన్ పేరుతో ఏళ్ల తరబడి పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్న నిజమైన వికలాంగులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు" అని అన్నారు. ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన 1.20 లక్షల మందిలో అత్యధికులు అర్హులే ఉన్నారని తమకు సమాచారం అందిందని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన అనర్హుల జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె డిమాండ్ చేశారు. "వికలాంగుల జీవితాలతో రాజకీయాలు చేయడం తగదు. ప్రభుత్వం వారి పట్ల మానవత్వంతో వ్యవహరించాలి. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని ఆమె హితవు పలికారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే జోక్యం చేసుకోవాలని షర్మిల కోరారు. అర్హులుగా తేలిన వారి పెన్షన్లను వెంటనే పునరుద్ధరించి, వారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమె డిమాండ్ చేశారు.

## ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

హైదరాబాద్: విద్యా రంగ అభివృద్ధికి ప్రైవేటు సంస్థలు ప్రభుత్వంతో కలిసి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్‌లోని ఓ ప్రైవేట్ సంస్థ విద్యా రంగంపై రూపొందించిన కాఫీ టేబుల్ పుస్తకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం ఉంటుందన్నారు. రాబోయే 50, 100 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తమ ప్రజా ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తోందని తెలిపారు. యువత కోసం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీలో పరిశ్రమలకు పనికొచ్చేలా సిలబస్‌ను రూపొందించామని తెలిపారు. కోఠి ఉమెన్స్ కాలేజీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టి రూ.500 కోట్లతో భవన నిర్మాణాలు చేపడుతున్నామని, ఉస్మానియా యూనివర్సిటీలో అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని భట్టి వివరించారు.

## నేడు వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం!

అమరావతి : వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం బలపడనుందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఉపరితల ఆవర్తనంతో ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో ఇప్పటికే పలుచోట్ల భారీ వర్షాలు పడుతుండగా మరో మూడు రోజులు అవి కొనసాగుతాయని పేర్కొంది. దీంతోపాటు కోస్తాంధ్ర, రాయలసీమల్లోనూ అక్కడక్కడ వానలు పడే అవకాశం ఉందని వివరించింది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. శ్రీకాకుళం జిల్లా నందిగం మండలం మదనపురంలో 3.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అదే మండలంలోని నందిగంలో 2.7 సెంటీమీటర్ల వర్షం పడింది. పార్వతీపురం జిల్లా గుమ్మలక్ష్మీపురం, శ్రీకాకుళం జిల్లా పాలకొండలో రెండు సెంటీమీటర్ల వర్షం కురిసింది. వచ్చే మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది. బుధవారం విశాఖపట్నం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది. సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున ఈ నెల 27 వరకూ ఉత్తరాంధ్ర జిల్లాల్లోని మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ అధికారులు హెచ్చరించారు.

## భారత్ పై అమెరికా భారీ టారిఫ్ లు... ఆ రెండు దేశాలకు లాభదాయకం

ఢిల్లీ: అమెరికా తీసుకున్న టారిఫ్ ల పెంపు నిర్ణయం భారత్‌కు గట్టి ఎదురుదెబ్బ కాగా, అదే సమయంలో చైనా, వియత్నాం వంటి ఇతర ఆసియా దేశాలకు భారీగా లాభం చేకూర్చే అవకాశం కనిపిస్తోంది. భారతదేశం నుంచి దిగుమతి అయ్యే పలు కీలక వస్తువులపై 50 శాతం మేర సుంకాలు (టారిఫ్‌లు) విధించాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి (ఆగస్టు 27) నుంచి అమలులోకి రానుంది. ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారుతుందని, ఇదే సమయంలో అమెరికా మార్కెట్‌లో భారత్ స్థానాన్ని ఇతర దేశాలు ఆక్రమించుకునేందుకు మార్గం సుగమం చేస్తుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) తన నివేదికలో హెచ్చరించింది. భారత్‌పై విధించిన ఈ సుంకాల వల్ల అమెరికా మార్కెట్‌లో ఏర్పడే ఖాళీని అందిపుచ్చుకోవడానికి చైనా, వియత్నాం, మెక్సికో, టర్కీ, పాకిస్థాన్ వంటి దేశాలు సిద్ధంగా ఉన్నాయని జీటీఆర్ఐ స్పష్టం చేసింది. ఆయా దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలు... భారత్ తో పోల్చితే చాలా తక్కువ అని చెప్పాలి . ముఖ్యంగా వస్త్రాలు, ఆభరణాలు, రొయ్యలు, ఫర్నిచర్ వంటి రంగాల్లో భారత ఎగుమతులు దెబ్బతినడం వల్ల, ఆయా ఉత్పత్తుల సరఫరా కోసం అమెరికా ఈ దేశాల వైపు చూసే అవకాశం ఉందని విశ్లేషించింది. దీంతో, భారత్ నష్టపోతున్న మార్కెట్ వాటాను ఈ దేశాలు సులభంగా దక్కించుకునే ప్రమాదం పొంచి ఉంది.

భారత ఎగుమతులపై పెను ప్రభావం

ఈ కొత్త టారిఫ్‌ల ప్రభావం సుమారు 60.2 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులపై నేరుగా పడనుంది. భారతదేశం నుంచి అమెరికాకు వెళ్లే మొత్తం ఎగుమతుల్లో ఇది 66 శాతం కావడం గమనార్హం. దీని పర్యవసానంగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 86.5 బిలియన్ డాలర్లుగా ఉన్న అమెరికాకు భారత ఎగుమతులు, 2026 ఆర్థిక సంవత్సరం నాటికి 49.6 బిలియన్ డాలర్లకు పడిపోవచ్చని జీటీఆర్ఐ అంచనా వేసింది. అంటే, కేవలం ఏడాది వ్యవధిలో ఏకంగా 43 శాతం క్షీణత నమోదు కావచ్చని హెచ్చరించింది. ముఖ్యంగా కార్మికులపై ఆధారపడిన వస్త్ర, కార్పెట్లు, ఫర్నిచర్ వంటి రంగాల్లో ఎగుమతులు 70 శాతం వరకు పడిపోయే ప్రమాదం ఉందని, ఇది లక్షలాది ఉద్యోగాలపై ప్రభావం చూపవచ్చని ఆ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది.

జీడీపీ వృద్ధికి గండి

ఈ ఎగుమతుల తగ్గుదల ప్రభావం దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటుపైనా స్పష్టంగా కనిపించనుంది. 2026 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధి రేటు సాధారణ పరిస్థితుల్లో 6.5% ఉంటుందని అంచనా వేయగా, ఈ టారిఫ్‌ల దెబ్బకు అది 5.6 శాతానికి పరిమితం కావచ్చని జీటీఆర్ఐ తెలిపింది. అంటే, దాదాపు 0.9 శాతం పాయింట్ల వృద్ధిని కోల్పోవాల్సి వస్తుంది. అమెరికా ఇప్పటికీ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయినప్పటికీ, ఈ కొత్త పరిణామాలు భారత ఆర్థిక వ్యవస్థ పోటీతత్వానికి, ప్రపంచ సరఫరా గొలుసులో స్థానానికి పెను సవాలుగా మారాయి. ఈ నష్టాన్ని నివారించేందుకు భారత్ తక్షణ వ్యూహాత్మక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భారత్‌లో సుజుకీ మెగా ప్లాన్... రూ. 70,000 కోట్ల భారీ పెట్టుబడులు

ఢిల్లీ: ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం, జపాన్‌కు చెందిన సుజుకీ మోటార్ కార్పొరేషన్ భారత్‌లో భారీ పెట్టుబడులకు సిద్ధమైంది. రాబోయే ఐదారు సంవత్సరాల్లో దేశంలో ఏకంగా రూ. 70,000 కోట్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు మంగళవారం ప్రకటించింది. ఈ పెట్టుబడులతో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, కొత్త మోడల్ కార్లను పరిచయం చేయడం ద్వారా ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్ అయిన భారత్‌లో తమ అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ తెలిపింది. గుజరాత్‌లోని హన్సల్‌పూర్ ప్లాంట్‌లో మారుతీ సుజుకీ తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ 'ఈ-విటారా'ను ఆవిష్కరించింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలి బ్యాచ్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజుకీ మోటార్ కార్పొరేషన్ అధ్యక్షుడు తోషిహిరో సుజుకీ ఈ కీలక ప్రకటన చేశారు. 'ఈ-విటారా' కారును పూర్తిగా గుజరాత్‌లోని ప్లాంట్‌లోనే తయారు చేసి, ఇక్కడి నుంచే జపాన్‌తో సహా 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తొలి షిప్‌మెంట్ పిపావావ్ పోర్ట్ నుంచి యూకే, జర్మనీ, ఫ్రాన్స్ వంటి యూరోపియన్ దేశాలకు బయలుదేరనుంది. గుజరాత్ ప్లాంట్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమొబైల్ కేంద్రాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతున్నామని, ఏటా 10 లక్షల యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యంతో దీనిని అభివృద్ధి చేస్తున్నామని తోషిహిరో సుజుకీ వివరించారు. భారతదేశ ప్రగతిలో గత నాలుగు దశాబ్దాలుగా భాగస్వామిగా ఉన్నందుకు గర్వంగా ఉందని, 'వికసిత భారత్' లక్ష్యానికి తమ వంతు సహకారం అందిస్తామని ఆయన అన్నారు. 'ఈ-విటారా' ఆవిష్కరణతో పాటు, 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో మరో కీలక ముందడుగు పడింది. భారత్‌లోనే తొలిసారిగా లిథియం-అయాన్ బ్యాటరీల ఉత్పత్తిని కూడా సుజుకీ ప్రారంభించింది. ముడి పదార్థాలు, కొన్ని సెమీకండక్టర్లు మినహా మిగిలిన భాగాలన్నీ దేశీయంగానే తయారు చేయనున్నారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు హైబ్రిడ్, ఇథనాల్, బయోగ్యాస్ వంటి విభిన్న ఇంధనాలతో నడిచే వాహనాలను తయారు చేస్తామని కంపెనీ తెలిపింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే, మంగళవారం మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ షేరు ధర 1.04 శాతం పెరిగి రూ. 14,608.10 వద్ద ట్రేడ్ అయింది.

## సముద్రంలో శత్రువులకు చెక్.. నౌకాదళంలోకి రెండు స్వదేశీ యుద్ధనౌకలు

ఢిల్లీ: భారత రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానం మరోసారి తన సత్తాను చాటింది. దేశీయంగా నిర్మించిన రెండు అత్యాధునిక నీలగిరి-క్లాస్ స్టెల్త్ యుద్ధనౌకలు 'ఐఎన్ఎస్ హిమగిరి', 'ఐఎన్ఎస్ ఉదయగిరి' మంగళవారం నౌకాదళంలోకి ప్రవేశించాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఈ రెండు యుద్ధనౌకలను లాంఛనంగా ప్రారంభించారు. దేశంలోని రెండు వేర్వేరు ప్రతిష్ఠాత్మక షిప్‌యార్డ్‌ల నుంచి ఒకేసారి రెండు ప్రధాన యుద్ధనౌకలను ప్రారంభించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రాజెక్ట్ 17 ఆల్ఫా (పీ-17ఏ)లో భాగంగా ఈ యుద్ధనౌకలను నిర్మించారు. ఇందులో 75 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను, సాంకేతికతను వినియోగించారు. ఇది 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి నిదర్శనమని అధికారులు తెలిపారు. ఐఎన్ఎస్ హిమగిరిని కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) నిర్మించగా, ఐఎన్ఎస్ ఉదయగిరిని ముంబైలోని మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ (ఎండీఎల్) తయారుచేసింది. ఈ రెండు నౌకలు ఒకేసారి దళంలోకి చేరడం, దేశీయ నౌకా నిర్మాణ సామర్థ్యం ఎంతగా పెరిగిందో తెలియజేస్తోందని రక్షణ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు నౌకలు తూర్పు నౌకాదళంలో సేవలు అందించనున్నాయి. హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న చైనా ప్రాబల్యాన్ని, వారి 'ముత్యాల హారం' వ్యూహాన్ని అడ్డుకోవడంలో ఈ యుద్ధనౌకలు కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు. ఈ నౌకల చేరికతో భారత నౌకాదళ యుద్ధ సన్నద్ధత మరింత పెరిగింది.

నౌకల ప్రత్యేకతలివే..

సుమారు 6,700 టన్నుల బరువు, 149 మీటర్ల పొడవు ఉండే ఈ నౌకలు గంటకు 28 నాట్ల (సుమారు 52 కిలోమీటర్లు) వేగంతో ప్రయాణించగలవు. వీటిలో అత్యాధునిక స్టెల్త్ టెక్నాలజీని వాడటం వల్ల శత్రువుల రాడార్లకు సులభంగా చిక్కవు. బరాక్-8, బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణులు, 76 ఎంఎం గన్ లతో వీటిని శక్తిమంతం చేశారు. అంతేకాదు, టార్పెడోలను ఎదుర్కొనే మారీచ్ వంటి పటిష్ఠ వ్యవస్థలను వీటిపై మోహరించారు. అంతేకాకుండా, రెండు హెలికాప్టర్లను కూడా ఆపరేట్ చేయగల సామర్థ్యం వీటి సొంతం.

## ఘనంగా విశ్వమాత మదర్ తెరిసా 116వ జయంతి వేడుకలు



మాచర్ల ఆర్సీ ఇంచార్జీ నేటి శుభోదయ ఆగస్టు 26: స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాచర్ల శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమంలో విశ్వమాత మదర్ తెరిసా గారి 116 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జీ.దాక్షాయణి మేడం గారు హాజరై ముందుగా స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఉన్న మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ జీ. దాక్షాయిని గారు మాట్లాడుతూ మదర్ తెరిసా గారు భారతదేశానికి చేసిన సేవలు ఎనలేని వని ముఖ్యంగా కుష్టు వ్యాధిగ్రస్తులకు, అనాధలకు, రోగ పీడితులకు ఆమె చేసిన సేవలు మరువలేనివని ఆమె కొనియాడారు. ఎక్కడో విదేశాల్లో పుట్టి భారతదేశానికి వచ్చి అనాధపిల్లలను చేరదీసి వారిని తమ సొంత పిల్లల్లాగా చూసుకొని జీవితాన్ని త్యాగం చేసిన మాతృ మూర్తి అని ఆమె తెలిపారు. మదర్ తెరిసా బాటలోనే నడుస్తున్న మెట్టు గోవిందరెడ్డి సేవలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఇలాంటి మహానుభావుల యొక్క పుట్టినరోజు వేడుకలను నిర్వహించడమే కాకుండా మాచర్ల మరియు పట్టణ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్న మెట్టు గోవింద రెడ్డిని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న ఆమె సూక్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని అదే బాటలో నడవాలని గోవింద రెడ్డి పిలుపునిచ్చారు. మనము గుడి, చర్చి, మసీదులలో ఎన్ని ప్రార్థనలు చేసినా కానీ వాటిని నిజ జీవితంలో అమలు జరిపి చూపించినప్పుడే మోక్షానికి అర్హులం అని తెలిపారు. అనంతరం స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఉన్న వృద్ధులకు, పిల్లలకు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ ముత్యాల పాపి రెడ్డి ఈ శ్రీహరి గారు గుంటూరు ప్రభావతి ,టీ. ఇందిరా దేవి , ఆర్టీసీ శ్రీనివాసరావు , యోగా సభ్యులు మరియు వృద్ధులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవతల వేషధారణలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు



రాథోడ్, హైదరాబాద్ , చింతల్, ఆగస్ట్ 26 :: వినాయక చవితి వస్తుందంటే చాలా ఊరు వాడల్లో సందడి నెలకొంటుంది గణనాథుడి విగ్రహాలు పెట్టి చిన్న పెద్ద సంబరాల్లో మునిగిపోతుంటారు. ఇక చిన్న పిల్లల సందడి అయితే మరింత ముచ్చటేస్తుంది. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా వినాయక చవితి ముందే సందడి నెలకొంది శ్రీ చైతన్య స్కూల్ చింతల్ బ్రాంచ్ నిర్వహించిన ముందస్తు వినాయక చవితి వేడుకలు ఆకట్టుకున్నాయి పార్వతీ పరమేశ్వరులు మరియు వినాయకుడి ఆకృతిలో విద్యార్థులు పాఠశాలకు వచ్చారు. విద్యార్థులు రేగడి మట్టి తెచ్చి చక్కనైన గణపతి విగ్రహాలను చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి వినాయక చవితి ప్రత్యేకతను





విద్యార్థులకు వివరించారు భారతీయులు అతి ముఖ్య పండుగలో ఇదొకటి అన్నారు. పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితి జరుపుకుంటారని ప్రతి ఒక్కరు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారు చేసి పండుగను జరుపుకోవాలని సూచించారు. పిల్లలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జోన్ ఏ.జీ.ఎం శివరామకృష్ణ, ఆర్.ఐ పద్మజ, అకాడమిక్ కో-ఆర్డినేటర్స్ మురళీకృష్ణ మరియు వెంకట శివ, పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, పాఠశాల డీన్ సైదులు, సి బ్యాచ్ ఇంచార్జ్ అంజలీదేవి, ప్రైమరీ ఇంచార్జ్ మానస, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన కమిటీ సమావేశం

### ఆర్.ఎం.పి పి.ఎం.పి యూనియన్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు ఎన్నిక

### ఆర్ఎంపి పిఎంపి కారంపూడి మండల నూతన అధ్యక్షుడిగా చంటి ఏకగ్రీవ ఎన్నిక



**(నేటి శుభోదయ):** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి కేంద్రం లో గల ఆర్ఎంపీ -పీఎంపీ యూనియన్ మొదటి సమావేశాన్ని ఈ రోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డివిజన్ నాయకులు కే పి వెంకయ్య సెక్రటరీ వల్లి దాచేపల్లి మండల అధ్యక్షుడు డివిజన్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు కె.పివెంకయ్య మాట్లాడుతూ కారంపూడి మండలంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన కారంపూడి మండల అధ్యక్షుడిగా ఆర్ఎంపి -పిఎంపీలు స్నేహం భావంతో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఈ సందర్భంగా



ఆయన వివరించారు ఈ సమయంలో నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు చేతుల మీదుగా ఆర్ఎంపి డిఎంపి మిత్రులు ఐదుగురికి ఐడి కార్డులు కెపి ఎంకయ్య ఆధ్వర్యంలో డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా కారంపూడి మండల ఆర్ ఎం పి మరియు పి.ఎం.పి యూనియన్ మండల అధ్యక్షుడిగా తాళ్ల పోగు అచ్యుతరావు చంటి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ ఆర్ఎంపి పి.ఎం.పి మిత్రులు కు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్క విషయంలోనూ నాకు తెలియ వచ్చిన తెలుపవచ్చునా విషయాలను అన్ని నా దృష్టికి ఏ విషయాలు యూనియన్కు సంబంధించిన కార్యక్రమాలు కు చురుగ్గా పాల్గొంటారని నా మీద నమ్మకంతో కారంపొడి మండలంలో ఉన్న ఆర్ఎంపి పిఎంపి మిత్రులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని చంటి అన్నారు డివిజన్ నాయకులు కేపీ వెంకయ్య , ఎస్ కే వలి మన్మధరావు, చంద్రపాల్ , కోటేశ్వరరావు, శివ,ఐదు మండలాల అధ్యక్షులు ఈ కారంపూడి మండల లో ఉన్న ఆర్.ఎం.పి పి.ఎం.పి మిత్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## మట్టి గణపతులను పంపిణీ చేసిన ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి



ఆగస్టు 26 **(నేటి శుభోదయ):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని చిత్తారమ్మ దేవి నగర్ లో గల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ లో ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున చైర్మన్ మరియు ఫౌండర్ సొంటి రెడ్డి పున్నా రెడ్డి విద్యార్థులకు మట్టి గణపతి లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని మనమందరం మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేయాలని దానివల్ల పర్యావరణం కాపాడ పడుతుందని విద్యార్థులకు సూచించారు. అంతేకాక ఈ మట్టి విగ్రహాలను పెట్టడం వల్ల వాటి తయారీ లో ఎటువంటి రసాయనాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి హానికరమైనవి లేనందువల్ల పర్యావరణానికి మనమెంతో మేలు చేసిన వారిమవుతామని, జల కాలుష్యం నుండి పశువులను, పక్షులను కాపాడిన వారమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చైతన్య రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్స్ అనే అంశాలపై అవగాహన సదస్సు





నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: వింజనంపాడు: స్థానిక కె.కె.ఆర్ అండ్ కె.ఎస్.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కిట్స్ కళాశాల)లోఎన్.ఎస్.ఎస్ విభాగం, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ గా గుంటూరు డిస్టిక్ ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ పాల్గొని ,ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్స్, గ్రూప్ వన్ గ్రూప్ టూ ఎగ్జామ్స్ ఎలా ప్రిపేర్ అవ్వాలి గవర్నమెంట్ సివిల్ జాబ్స్ ని ఎలా పొందాలి అనే అంశాల మీద వివరించారు .మరియు ఈ కార్యక్రమంలో సౌత్ డివిజన్ డిఎస్పి శ్రీ జి భానోదయ , ప్రతిపాడు పిఎస్ సిఐ నాగేశ్వరరావు మరియు వట్టిచెరుకూరు పిఎస్ సిఐ మ్. రామ్ నాయక్ పాల్గొన్నారు. ఎస్పీ శ్రీ



సతీష్ కుమార్ మాట్లాడుతూ యువతను చెడు మార్గం పట్టిస్తున్న మత్తు పదార్థాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. రాష్ట్రంలో ఏటా కొత్తగా ఆరేడు శాతానికి పైగా వీటికి అలవాటు పడుతున్నట్లు అంచనా. చిన్న అలవాటుగా మొదలై, ప్రమాదకర వ్యసనంగా మారి, ఆరోగ్యాన్ని హరించే డ్రగ్స్ వాడకానికి యువత దూరంగా ఉండాలని కోరుకున్నారు. ఈ గంజాయి, నల్లమందు, హెరాయిన్, కొకైన్ వంటి మాదకద్రవ్యాలు కొన్నాళ్లుగా నగరాలు, పట్టణాల్లోనూ నల్లబజారులో దొరుకుతున్నాయి. కోడ్ లాంగ్వేజీలో చలామణి అవుతున్నాయి. ఈ చీకటి వ్యాపారంలో దిగి అక్రమార్కులు దండిగా సంపాదిస్తుంటే, వాటిని తీసుకున్న యువత జీవితాలను నాశనం చేసుకుంటోంది.

తెలిసీ తెలియక వీటి రుచి చూసి నవారు, క్రమంగా మత్తుకు బానిసలవుతున్నారు. ఆ క్రమంలో నేరాలకు పాల్పడుతున్నారు. వీటి నుంచి యువతను దూరం చేసేందుకు ఇంజినీరింగ్ సహా అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అన్నారు. మరియు ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోయాయి.ముఖ్యంగా వృద్ధులు, మహిళలను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. రకరకాల పేర్లతో ఏమార్చి ప్రజలను దోచుకుంటున్నారు. బ్యాంకులు, క్రెడిట్ కార్డులతో మోసాలకు పాల్పడుతూ భారీగా డబ్బులు కొట్టేస్తున్నారు. ప్రభుత్వ పథకాల పేర్లతోనూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ అనే మాట ఎక్కువగా వినబడుతోంది.

### స్కామర్ల బారిన పడకుండా ఉండాలంటే..

స్పందించే ముందు సమాచారాన్ని ధృవీకరించుకోండి అనుమానాస్పద లింక్లను క్లిక్ చేయకండి నగదు లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్ధారించుకోండి అనుమానాస్పద కాల్లు/నంబర్లపై రిపోర్ట్ చేయండి అధిక రాబడి పథకాల పట్ల జాగ్రత్తగా ఉండండి కేవైసీని వ్యక్తిగతంగా అప్డేట్ చేయండి వ్యక్తిగత/బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు.

### స్కామర్లపై ఫిర్యాదు చేయండిలా..

నేషనల్ కన్స్యూమర్ హెల్ప్ లైన్ (1800-11-4000) సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (సైబరక్రైమ్. .gov.in) స్థానిక పోలీస్ స్టేషన్.

అని తెలియపరిచారు. మరియు ఉద్యోగాలు అంటే సాఫ్ట్వేర్ ఉద్యోగాలు మాత్రమే కాదు వాటికన్నా అత్యున్నమైనటువంటి ఈ సివిల్ సర్వీస్ జాబ్స్ మీరు కూడా, మీలో కొంతమంది అయినా ఈ సివిల్ సర్వీస్ వాటి గురించి తెలుసుకొని సివిల్ సర్వీసెస్ ద్వారా దేశానికి సేవ చేయడానికి ముందుకు రండి అని పిలుపునిచ్చారు.



భారతదేశంలో సివిల్ సర్వీసులు అనేవి దేశ పరిపాలన, పాలసీ అమలు, చట్టం, క్రమశిక్షణ, ఆర్థిక వ్యవహారాలు మొదలైన విభాగాలలో అత్యున్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలు. ప్రజా సేవ చేయడానికి గొప్ప అవకాశం,గౌరవప్రదమైన హోదా,ఆకర్షణీయమైన వేతనం, సౌకర్యాలు,ఉద్యోగ భద్రత ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ కోయ సుబ్బారావు మరియు కార్యదర్శి శ్రీ కోయ శేఖర్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి బాబు గారు మరియు అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె హరిబాబు , అధ్యాపకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీవిద్యార్థులుపెద్దసంఖ్యలో2000మందిస్టూడెంట్స్ పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డా.పి.బాబు

## జడ్పీటీసీ షఫీ కి జన్మదిన శుభాకాంక్షలు






**(నేటి శుభోదయ):** కారంపూడి ప్రాంతానికి చెందిన షఫీ జన్మదినాన్ని జండా చెట్టు వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. చిన్న వయసులోనే రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రజల హృదయాలను గెలుచుకున్న షఫీ, జడ్పీటీసీగా విజయకేతనం ఎగురవేశారు. ప్రజా సేవ కోసం ఉద్యోగాన్ని వదిలి ప్రజల మధ్యకు వచ్చి, వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపడమే తన ధ్యేయంగా కొనసాగుతున్నారు. విద్యా సంపన్నుడిగా, ప్రజా క్షేత్రంలో నిజాయితీతో కూడిన సేవ చేయడం ద్వారా షఫీకి ప్రజల్లో విశేషమైన ఆదరణ లభిస్తోంది. సమాజ upliftment కోసం కృషి చేస్తూ, ప్రత్యేకంగా విద్యా, ఆరోగ్య రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారు. జన్మదినం సందర్భంగా పలువురు ప్రజలు, అభిమానులు, రాజకీయ మిత్రులు, స్నేహితులు షఫీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ వెలుగులు నింపాలని, మరెన్నో ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరుకున్నారు.

## జగ్గంపేటలో భారీ అన్న సమారాధన



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఆగస్టు 26 నేటి శుభోదయ: శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని జగ్గంపేటలో కాకినాడ రోడ్ లో ఉన్న కృష్ణుడి ఆలయం వద్ద మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆగస్ట్ 16 కృష్ణాష్టమి వేడుకలు పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న కృష్ణుడి గుడి వద్ద కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. 16 నుంచి నేటి వరకు ప్రతిరోజు ఉత్సవాలు నిర్వహించి చివరి రోజు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ యాదవ్ సంఘం అధ్యక్షులు మొరుకుర్తి రాజు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా సంఘ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అదే రోజు సాయంత్రం కృష్ణుడు గోపికలు వ్యాసధారణలు వేసి ఉట్టుకొట్టే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఉత్సవాలు నిర్వహించి చివరి రోజున భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సంఘం గౌరవ అధ్యక్షులు వైబోగుల కొండబాబు యాదవ్ మాట్లాడుతూ సుమారు 1500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. వైస్ ప్రెసిడెంట్ సారిపల్లి బుచ్చిరాజు. లోడగల రాంబాబు. కంచి బోయిన గోపి. ఈగల శివ. వైబోగులు ప్రసాద్. పల్లా రాజా. వైబోగుల ఆదిబాబు. కల్లు సతీష్ , సానబోయిన సత్తిబాబు , ఇసరపు సురేష్ , కొల్లు ఏసు, తదితరులు పాల్గొన్నారు

## రేషన్ మరింత పారదర్శకంగా ప్రజలకు అందించేందుకు ఈ స్మార్ట్ కార్డు విధానం

### వెదురుపాకలో రేషన్ స్మార్ట్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



తూర్పుగోదావరి జిల్లా గోకవరం ఆగస్టు 26 నేటి శుభోదయ: ప్రభుత్వం రేషన్ పంపిణీ మరింత పారదర్శంగా జవాబుదారీతనంగా నిర్వహించాలని లక్ష్యంతో పాత కార్డులు స్థానంలో రాజముద్రతో ఏటీఎం కార్డు సైజులో ముద్రించి క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం వెదురుపాక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దాసరి సింగరమ్మ అధ్యక్షతన కొత్త రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రేషన్ సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా అందించేందుకు ప్రభుత్వం ఈ స్మార్ట్ కార్డు సిస్టం ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరూ రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీటిని బ్లాక్ మార్కెట్లో అమ్మకూడదని అన్నారు. ఒక కేజీ బియ్యం40 రూపాయల ఖర్చుతో మీకు ఉచితంగా పంపిణీ చేస్తుందని మీరు వాటిని మళ్ళీ అమ్మితే మిల్లర్స్ వాటినే మళ్లీ రీసైక్లింగ్ చేసి మీకు 60 రూపాయలకు అమ్ముతున్నారని దీనివల్ల మీకు, ప్రభుత్వానికి ఎంతో నష్టం వాటిలితుందని రేషన్ అక్రమ దందాను ప్రతి ఒక్కరు అరికట్టాలని



ఎమ్మెల్యే నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు పిల్ల చంటిబాబు, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, టిడిపి నాయకులు దాసరి తమన్న దొర, మంగ రౌతు రామకృష్ణ, ఎస్ బాబు, గునిపే భరత్, బదిరెడ్డి అచ్చన్న దొర, మలిరెడ్డి సిరి, గల్లా రాము, బొట్టా రామకృష్ణ, నలమహారాజు, గోపీనాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి దుర్గాప్రసాద్, గోకవరం ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎమ్మెస్ ఓ, రేషన్ డీలర్లు అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు కుదేలు

### వ్యాపారస్తుల ముఖాల్లో కనిపించని వినాయక చవితి



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఆగస్టు 26 నేటి శుభోదయ: బుధవారం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. దీంతో మార్కెట్లోకి వినాయకుడి విగ్రహాలు తోపాటు వాహనాలకు అనేక రకములు అయినటువంటి వివిధ రంగులతో కూడిన పేపర్ దండలు అనేక పండ్లు వస్తువులు అన్ని రకాల చెట్లు ఆకులను సేకరించి వాటిని పత్రిగా కట్టలు కట్టి అమ్మడం వాటిని స్వామివారికి సమర్పించడం పరిపాటిగా వస్తుంది . వీటిని మార్కెట్లో అమ్మడానికి జగ్గంపేటలో పెద్ద ఎత్తున మంగళవారం తీసుకొచ్చినప్పటికీ ఉదయం నుంచి వర్షం కారణమో లేక మంగళవారం సెంటిమెంట్ గానో తెలియదు కానీ మార్కెట్లో పెద్దగా కొనుగోలు సందడి కనబడలేదు దీంతోపాటు సంవత్సరం అంతా కష్టపడి ఈ యొక్క బొమ్మలు తయారు చేసే కళాకారులు అమ్మకాలు లేక మంగళవారం కొంచెం దిగాలుగా ఉన్నారు అయితే మంగళవారం సెంటిమెంట్ తో కొంతమంది మంగళవారం పొద్దు పోయిన తర్వాత రాత్రి కొనుగోలు చేస్తారో లేకపోతే బుధవారం ఉదయం కొనుగోలు చేస్తారా అన్న ఆశతో ఎదురుచూస్తున్న బొమ్మల తయారీదారులు చిరు



వ్యాపారస్తులు పత్రి వ్యాపారస్తులు ఎదురుచూస్తున్నారు అయితే చాలావరకు పల్లి గ్రామాల అయితే పట్టణ గ్రామాలు అయితే బయటకు వచ్చి మట్టి విగ్రహాలతో పాటు పత్రులు వినాయక చవితి కావాల్సిన సామాన్లు ముందు రోజు కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తుంది అయితే తుఫాన్ కారణంగా వీరు బయటికి రాకపోవడంతో వ్యాపార దారులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం - ఒమ్మి రఘురామ్

### మట్టి ప్రతిమలు తయారుచేసి అలరించిన వివేకానంద విద్యార్థులు



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఆగస్టు 26 నేటి శుభోదయ: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అత్యంత పవిత్రమైన తొలి పండుగ వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో మట్టి వినాయకున్ని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని వివేకానంద విద్యా సంస్థల ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు వివేకానంద విద్యా సంస్థల్లో విద్యార్థులు మట్టితో సృజనాత్మకతతో వివిధ ఆకారాలలో వినాయక ప్రతిమలు తయారు చేశారు. తొలుత విద్యార్థులు వినాయకుని రూపంలో ఏర్పడి వినాయకుని పట్ల వారికున్న భక్తి శ్రద్ధలను తెలియజేసారు.ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ మన ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాలని,అదే సమయంలో ప్రకృతికి, పర్యావరణానికి హాని తలపెట్టకూడదని,హాని తలపెడితే ప్రకృతి కన్నెర్ర చేస్తే వినాశనం తప్పదని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలు, ఇతర రసాయనాలు ఉపయోగించి తయారు చేసిన వినాయక ప్రతిమలు పూజలో వినియోగించి నిమజ్జనం చేయరాదన్నారు.వినాయక మండపాల వద్ద జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి ప్రమాదాలకు గురికావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టి వినాయక బొమ్మల తయారీలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## "ఈనెల 30న విశ్వవిద్యాలయంలో ఎన్ఆర్ఐ/ ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా,పిజె టిఏయూ-వెస్టర్న్ సిడ్ని యూనివర్సిటీల డ్యూయల్ డిగ్రీ కోర్సులకి వాక్ ఇన్ కౌన్సిలింగ్"



రాజేంద్రనగర్,ఆగస్టు 26 (నేటి శుభోదయ): ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా బిఎస్సి (ఆనర్స్) అగ్రికల్చర్,బీఎస్సీ(ఆనర్స్) కమ్యూనిటీ సైన్స్,బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ),బీటెక్( అగ్రికల్చరల్ ఇంజనీరింగ్)కోర్సులలో సీట్ల భర్తీకి వాక్ ఇన్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సిహెచ్ విద్యాసాగర్ ప్రకటించారు.అదేరోజు అనగా 30వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ కోర్సు బీఎస్సీ (ఆనర్స్)అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల కోసం వాక్ ఇన్ కౌన్సిలింగ్ జరగనుందని రిజిస్ట్రార్ తెలిపారు.రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ రెండు కౌన్సెలింగ్ లు నిర్వహించనున్నట్లు డాక్టర్ విద్యాసాగర్ వివరించారు.ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధృవపత్రాలు,వెబ్ సైట్ లో సూచించిన రుసుమును తీసుకొని కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన సూచించారు.పూర్తి వివరాల కొరకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.pjtau.edu.in ను సందర్శించగలరని రిజిస్ట్రార్ డాక్టర్.జి ఈ సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు.

# పాలకులు లేక గాడి తప్పిన పాలన

## మాజీ మున్సిపల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి



మహబూబాబాద్ నేటి శుభోదయ ఆగష్టు26: ఆరు నెలలుగా మున్సిపాలిటీకి పాలకులు లేక పారిశుధ్యం,పాలన అస్తవ్యస్తంగా మారిందని మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు.మంగళవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పట్టణ టిఆర్ఎస్ అధ్వర్యంలో,కమీషనర్ కు అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,పాలకులు లేక పారిశుధ్య పనులు నత్తనడకన సాగుతున్నాయని,వర్షాకాలం సీజన్ కారణంగా రోడ్లన్ని బురదమయమై శివారుకాలని ప్రజలు నడవటానికి ఇబ్బంది పడుతున్నారని,దోమల బెడద అధికమై సీజనల్ వ్యాధుల బారినపడుతున్నారన్నారు.కుక్కలు కోతులు,పందుల స్వైరవిహారంతో,ప్రజలు భయాందోలన చెందుతున్నారన్నారు. ప్రజలకు మున్సిపాలిటీ నీల్లు సరిగా అందడం లేదన్నారు.సెంట్రల్ లైటింగ్,వీధిదీపాలు నిర్వహణ విస్మరించారని,వెంటనే అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు ఫరీద్ మార్నేని వెంకన్న ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్ మాజీ కౌన్సిలర్లు సలీం వేణు నాయకులు గద్దెరవి యాల్లమురళీధర్ రెడ్డి మార్నేనిరఘు రాజ్ కుమార్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో దాదాపు వెయ్యి మట్టి గణేష్ విగ్రహాలు పంపిణీ

### నవ సేవా సంకల్ప ట్రస్ట్.



రాజేంద్రనగర్,ఆగస్టు 26(నేటి శుభోదయ): మానవసేవే మాధవసేవగా నిరంతరం ప్రజాసేవకే అంకితమై,నెలలో ప్రతి రెండో శనివారం ప్రభుత్వ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న రోగులకు, వారి సహాయకులకు ఉచితంగా భోజన సదుపాయాలు కల్పిస్తున్ నవ సేవా సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి సందర్భంగా రెండు రోజులు దాదాపు వెయ్యి మట్టి గణేష్ విగ్రహాలు మణికొండ నాల్గవ వార్డ్ సర్దార్ పటేల్ పార్క్ లో తానాషా నగర్,హుడా కాలనీ, ఎంప్లాయీస్ కాలనీ,భాగ్యనగర్ కాలనీ,క్వార్టర్స్,నివాసిత భక్తులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నవ సేవా సంకల్ప ట్రస్ట్ అధ్యక్షుడు మణి, అజార్,మహేష్,వాక్ మేట్స్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు రమేష్ బాబు,రేణికుంట భాస్కర్,రవి,సుధా రామకృష్ణ, సామాజికవేత్త పెంటా రెడ్డి,వయో వృద్దులు



రామానుజం,జిఎస్ ఆర్ ప్రభుజీ,సుగుణ రాజు,మీరావలి,గోవర్ధన్ రెడ్డి,శంకర్ రావు,జెఎస్ రావు,తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్,కోశాధికారి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## వెదురుపాకలో రేషన్ స్మార్ట్ కార్డు లు పంపిణీ చేసిన

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం నేటి శుభోదయ: తూర్పుగోదావరి జిల్లా గోకవరం ప్రభుత్వం రేషన్ పంపిణీ మరింత పారదర్శంగా జవాబుదారీతనంగా నిర్వహించాలని లక్ష్యంతో పాత కార్డులు స్థానంలో రాజముద్రతో ఏటీఎం కార్డు సైజులో ముద్రించి క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం వెదురుపాక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దాసరి సింగరమ్మ అధ్యక్షతన కొత్త రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రేషన్ సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా అందించేందుకు ప్రభుత్వం ఈ స్మార్ట్ కార్డు సిస్టం ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరూ రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీటిని బ్లాక్ మార్కెట్లో అమ్మకూడదని అన్నారు. ఒక కేజీ బియ్యం40 రూపాయల ఖర్చుతో మీకు ఉచితంగా పంపిణీ చేస్తుందని మీరు వాటిని



మళ్ళీ అమ్మితే మిల్లర్స్ వాటినే మళ్లీ రీసైక్లింగ్ చేసి మీకు 60 రూపాయలకు అమ్ముతున్నారని దీనివల్ల మీకు, ప్రభుత్వానికి ఎంతో నష్టం వాటిలితుందని రేషన్ అక్రమ దందాను ప్రతి ఒక్కరు అరికట్టాలని ఎమ్మెల్యే నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు పిల్ల చంటిబాబు, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, టిడిపి నాయకులు దాసరి తమన్న దొర, మంగ రౌతు రామకృష్ణ, ఎస్ బాబు, గునిపే భరత్, బదిరెడ్డి అచ్చన్న దొర, మలిరెడ్డి సిరి, గల్లా రాము, బొట్టా రామకృష్ణ, నలమహారాజు, గోపీనాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి దుర్గాప్రసాద్, గోకవరం ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎమ్మెస్ ఓ, రేషన్ డీలర్లు అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతకు కారణం కేంద్ర బిజెపి ప్రభుత్వమే

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




రాథోడ్, వైరా, నేటి శుభోదయ, ఆగస్ట్ 26 :: తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం తాళ్ళపల్లి కృష్ణ అధ్యక్షతన వైరా పార్టీ కార్యాలయం బోడేపూడి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే యూరియా సరఫరాను పెంచాలని, రైతులకు అవసరమైన మేరకు యూరియా రియా అందించాలి డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న పెసర, పత్తి పంటల రైతులకు నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రజలు విష జ్వారలతో త్రీవంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్లు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ, గ్రామాన పర్యటించి సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. వైరా మున్సిపాలిటీలో పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయాలని, కారేపల్లి, ఏన్కూర్ మండలాల్లో 50 పడకల ఆస్పత్రి నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై జరుగు పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాయకులు సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, దుగ్గి కృష్ణ, వైరా డివిజన్ కమిటీ సభ్యులు దోంతబోయున నాగేశ్వరరావు, కే.నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, చేరుకుమల్లి కుటుంబరావు, తోట నాగేశ్వరావు, బాధవత్ శ్రీనివాసరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, వజ్జా రామారావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, తూము సుధాకర్, మంగటి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.







# నాయకులు అంటే ఎమ్మెల్సీ అనంత బాబులా ఉండాలి అని పొగిడిన నాయకులే!...

### నేడు విమర్శలా!...
### రేషన్ కార్డులు లేవు!పెన్షన్లులేవు!...
### మహిళలకు 1500/వందల సంగతేంటి!...
### వై.సి.పి,మండల కమిటీ!...



వి.ఆర్.పురం, ఆగస్టు 26(నేటి శుభోదయ ప్రతినిధి) : నాయకులు అంటే ఎమ్మెల్సీ అనంత బాబులా ఉండాలి అని పొగిడిన నాయకులే నేడు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని వై.సి.పి,పార్టీ నాయకులు ఆరోపించారు.మంగళవారం అత్యవసర సమావేశం,ఐ.టి,వింగ్ అద్యక్షులు ముత్యాల గౌతమ్ ప్రభాకర్, అద్యక్షతన ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా వై.సి.పి,మండల అద్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు,ఎస్.సి,సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, మాట్లాడుతూ ఈనెల 24 తారీకున మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి,మండలంలో శబరి, గోదావరి, వరదబాధితుల సమస్యలు తెలుసుకోవడానికి వచ్చిందని ఇంటింటికీ



తిరిగి అందరిని పలకరిస్తూ పర్యటన సాగిందని వివరించారు. వై.సి.పి, అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, వీరులు, దీరులు, దమ్మున్న నాయకులు పనిచేస్తే ఇటువంటి నాయకుల దగ్గర పనిచేయాలని పొగిడిన నాయకులు ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్సీ అనంత బాబుని,మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి,ని విమర్శించటం, గురివింద సామెతను గుర్తుచేస్తుంది.తీవ్ర విమర్శలు చేశారు. వరద బాధితులను పరామర్శించడానికి వచ్చిన మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మికి వడ్డుగూడెం కాలనీ, రాజుపేట, శ్రీరామగిరి, చింతరేవుపల్లి, తదితర గ్రామాల వరద బాధితులు తమగోడును చెప్పుకున్నారని,వరదల సమయంలో స్థానిక శాసన సభ్యురాలు మాబాధలు చూడటానికి రాలేదు కూటమి ప్రభుత్వం వరద బాధితులను పూర్తిగా విస్మరించిందని నాలుగు ఐదురోజుల నుంచి వరరామచంద్రాపురం, మండలానికి రహదారులన్నీ పూర్తిగా అంతరాయం ఏర్పడిందని, చెప్పారని వారన్నారు.మాగ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకొని కూలిపనులులేక నిత్యవసర సరుకులులేక నానాఇబ్బందులు పడ్డామని ఈ వరదల సమయంలో మమ్ములను ఆదుకునే విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని బాధితులు మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి,కి తమ బాధను చెప్పుకోవడం జరిగిందని వివరించారు.కూటమి ప్రభుత్వాన్ని నాయకులను విమర్శించలేదని వరద సహాయ సహాకారాలు గురించి మాత్రమే మాట్లాడామని ఈసందర్భంగా వారు గుర్తుచేశారు. గత వై.సి.పి, ప్రభుత్వ హయాంలో విపరీతమైనటువంటి ప్రళయం లాంటి వరదలువచ్చినప్పుడు గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీ అనంత బాబు , అప్పటి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,నేరుగా నాలుగు మండలాలు తిరిగి వరద బాధితుల ప్రతీ ఇంటికివెళ్లి వారి బాధలు తెలుసుకొని వారికి ధైర్యాన్ని చెప్పి, వారికి కావలసిన నిత్యవసరాలు అన్నీ ప్రభుత్వం ద్వారా వచ్చేలా ఏర్పాటు చేసి వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవటం జరిగిందని వివరించారు,అలాగే ఆర్థిక సహాయాన్ని కూడా మండలం మొత్తం ప్రాంతాలతో సంబంధం లేకుండాఅందించిన ఘనత గత ప్రభుత్వానిది కాదాని ఈ సందర్భంగా గుర్తుచేశారు.గత వరదల సమయంలో నాలుగు మండలాల్లో మండలానికి ఇద్దరు ఐ.ఏ.ఎస్, అధికారులను నియమించి ఎక్కడా కూడా ఏఒక్క వరద బాధితునికి ఇబ్బంది కలగకుండా చేసిన సంగతి కల్లుండి మీరుచూడలేక పోతే? అదిమీ విజ్ఞతకే వదిలేస్తున్నాంమని,వారన్నారు. జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ,మాట్లాడుతూ,గడిచిన ఐదేళ్లలో మీరేమిచేశారు అని అడుగుతున్న నాయకులకు చెబుతా ఉన్నాం.ఈరోజుకి వరద బాధితులకు కొన్నిచోట్ల పూర్తిగా నిత్యవసర సరుకులు అందించలేదని,ఈప్రాంతంలో ఉన్న ఒక స్వచ్ఛంద సంస్థ వరద బాధితులను ఆదుకున్న విధంగా కూడా ఈకూటమి ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవడంలో విఫలమైందని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో నాలుగు మండలాల్లో సుమారుగా 32 గ్రామాలను ముంపులో చేర్చి ఫస్ట్ ప్రయారిటీలో గ్రామాలను కలిపి సర్వేలుచేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించిన ఘనత గత వై.ఎస్.ఆర్సి.పి ప్రభుత్వానిది కాదా అని వారు ప్రశ్నించారు.ఈప్రాంత గిరిజన గిరిజనేతరులు వైద్యానికి ముఖ్యంగా కిడ్నీ బాధితులు డయాలసిస్ చేపించుకోవడానికి చింతూరుకేంద్రంగా డయాలసిస్ సెంటర్ని ఏర్పాటు చేసింది గత ప్రభుత్వ హయాంలో కాదని వారు గుర్తుచేశారు.అలాగే డయాలసిస్ బాధితులకు ప్రతీ నెల పదివేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం ఇచ్చిన ఘనత గత ప్రభుత్వానిది కాదా ప్రశ్నలు సంధించారు. మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంత బాబును, విమర్శించేముందు మీరుఎన్నికల ముందు ఇచ్చినహామీలను ఏ మాత్రం నెరవేర్చారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. మేం అధికారంలోకి రాగానే వాలంటీర్లకు పదివేలరూపాయలు ఇస్తామని చెప్పి వారిఉద్యోగాలు పీకిన ఘనత మీది కాదా?నేటికీ ఒక్క కొత్త రేషన్ కార్డు గాని, కొత్త పెన్షన్ గాని, ఇచ్చిన దాఖలాలు లేవని వారు మండి పడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ తీసుకుంటూ భర్త చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ అందజేసిన ఘనత గత ప్రభుత్వాన్నిదైతే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పెన్షన్ తీసుకుంటూ భర్త చనిపోతే భార్యకు పెన్షన్ ఇవ్వని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని ఏద్దేవా చేశారు,అర్హత కలిగిన కొంతమంది దివ్యాంగులను టెక్నికల్ సాకులు చూపించి,దివ్యాంగులను తొలగించిన ఘనత కూటమి ప్రభుత్వానిది కాదాని వారు ఆరోపణలు చేశారు.ప్రతీ మహిళకు 1500/ రూపాయలు ప్రతీ నెల అందిస్తానని నేటికీ ఒక్కమహిళకు కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది కాదాని, వారన్నారు. అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఈరోజుకి ఒక్క నిరుద్యోగి కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని ఇది కాదా? 50 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి పెన్షన్ ఇస్తామని నేటికి ఒక్కరికి కూడా ఒక్క పెన్షన్ ఇవ్వకుండా ఆఊసే లేకుండా ఉంది కూటమి ప్రభుత్వం కదాని, వారు ఆరోపించారు.ఈరోజు వరకు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను ఏది కూడా పూర్తిగా అమలు చేయలేదు అన్నీ పథకాలు కూడా అరకొరగా ఇచ్చిహామీలు మొత్తం నెరవేర్చామని డబ్బా కొట్టడం మీకే సాధ్యమని వారు ఆరోపించారు.మీరు చెప్పినటువంటి ఆరోజు ఇచ్చినటువంటి హామీలు ఎన్నీ నెరవేర్చుతున్నారు రాష్ట్రప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రాబోవు రోజుల్లో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.గత ప్రభుత్వంలో ఇస్తున్నటువంటి పథకాలు చూసిఓర్వలేక ఉచితాలుఇస్తే శ్రీలంకఅయిపోతది అన్ననాయకులు అంతకంటే ఎక్కువ హామీలు ఇచ్చారు కదా మరిఇప్పుడు రాష్ట్రం శ్రీలంకకాదాని ప్రశ్నించారు. ప్రస్తుత మీక్యాబినెట్ మంత్రి మహిళలకు 1500 హామీ నెరవేర్చాలంటే రాష్ట్రాన్ని అమ్ముకోవాలని వ్యంగ్యంగా మహిళలమనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన సంఘటన మర్చిపోయారా!ని గుర్తు చేశారు. హామీ ఇచ్చేముందు ఖజానా ఖాళీ అయిన సంగతి గుర్తు రాలేదాని వారు విమర్శలు చేశారు.ఇప్పటికైనా కూటమి నాయకులు ధాంబికాలుమాని ఈ ప్రాంత పోలవరంనిర్వాసితులకు వరదబాధితులకు న్యాయంచేసే దిశగా ముందుకు వెళితే బాగుంటుందని హితవు పలికారు. ఈ అత్యవసర సమావేశంలో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు రోటరీ క్లబ్ సేవలు



మాచర్ల నేటి శుభోదయ ఆర్సీ ఇంచార్జ్ ఆగస్టు 26:: మాచర్ల రోటరీ క్లబ్ అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్ మాట్లాడుతూ, పేద వర్గాల కోసం క్లబ్ సేవలను విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. సోమవారం స్థానిక వైభవ్ రెసిడెన్సీ ఫంక్షన్ హాల్లో జరిగిన నూతన సభ్యుల పరిచయ కార్యక్రమంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. నూతన సభ్యులకు క్లబ్ ఆశయాలు, చేపట్టబోయే సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎ. కోటేశ్వరరావు, కోశాధికారి వై. వెంకట్రామయ్య, కర్నాటి శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ డి. వేణుబాబు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు మదర్ థెరిస్సా అవార్డు

### శుభాకాంక్షలు తెలియజేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు



గోకవరం నేటి శుభోదయ::: గోకవరం:- మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మదర్ థెరిస్సా జాతీయ పురస్కారము 2025 అందజేశారు.ఇందులో భాగంగా గోకవరం సిహెచ్ ఆసుపత్రి లో ప్రధాన వైద్యురాలు రామలక్ష్మి చేస్తున్న ఉత్తమ సేవలను గుర్తించి మదర్ తెరిసా జాతీయ సేవా 2025 పురస్కారంతో ఘనంగా సన్మానించడంతో రామలక్ష్మికి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు,అల్లాడ అరుణ, పిట్ట అరుణ్,ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# ఆర్టీసీ బస్సులో చెలరేగిన మంటలు..

# మెహిదీపట్నంలో ప్రమాదం



హైదరాబాద్,ఆగస్టు 26(నేటి శుభోదయ):మెహిదీపట్నంలో పెను ప్రమాదం తప్పింది.మెహదీపట్నం బస్టాండ్‌లో ఓ సిటీ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.దీంతో అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కన నిలిపివేశాడు.అనంతరం ప్రయాణికులు అందర్నీ కిందకు దించేశాడు.ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం పూర్తిగా కాలిపోయింది.డ్రైవర్ అప్రమత్తత వల్ల ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.మెహిదీపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ సిటీ బస్సు..లింగంపల్లి నుంచి మంగళవారం ఉదయం మెహిదీపట్నం చేరుకుంది.బస్టాండ్ సమీపంలోకి రాగానే బస్సు ఆగిపోయింది.దీంతో బస్సును రోడ్డు పక్కన ఆపేశాడు.మళ్లీ బస్సును సెల్ఫ్ స్టార్ట్ చేసేందుకు యత్నించగా స్టార్ట్ కాలేదు.దీంతో ప్రయాణికులందరూ కిందకు దిగిపోయారు.ఆ తర్వాత డ్రైవర్ బానెట్ ఓపెన్ చేసి కేబుల్స్ సరిచేసే ప్రయత్నం చేయగా..బస్సులో నుంచి మంటలు చెలరేగాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి హుటాహుటిన చేరుకున్నారు.కానీ అప్పటికే బస్సు ముందుభాగం పూర్తిగా దగ్ధమైంది.కాగా,ఘటనాస్థలికి చేరుకు మెహిదీపట్నం డిపో మేనేజర్,మెకానిక్ విభాగం ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.కాగా,దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# బిజెపిలో భారీగా చేరికలు

## కేంద్ర పథకాలను ప్రజలకు చేరవేయాలి

### పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండలానికి చెందిన పవన్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో సుమారు 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి భాజపాలో చేరారు. ఈ చేరికలు పాలమూరు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి.మహబూబ్‌నగర్ ఎంపీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణమ్మ, బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నేతల సమక్షంలో కొత్తగా వచ్చిన వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీ అరుణమ్మ మాట్లాడుతూ.. “కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేయాలి. కాంగ్రెస్ వైఫల్యాలను బహిర్గతం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ గారి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి” అని పిలుపునిచ్చారు.చేరిన వారిలో పవన్‌కుమార్ రెడ్డి, కృష్ణ, శ్రీశైలం, శివ, రాజు, మహేష్, మల్లేష్, రామకృష్ణ, శంకర్, వంశీ, ప్రవీణ్, ప్రసాద్, రాజశేఖర్, సిద్దు, అఖిల్, మల్లయ్య, రమేష్, జంగయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇన్‌చార్జ్ చెంది మహేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పసుల నర్సింహ యాదవ్, మండల కన్వీనర్ కంచుకోట మహేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి, పల్లె అంజయ్య, శివాజీ, తిరుపతి, సతీష్, దశరథ్, భక్తవత్సల్, గణేష్, విమల్, మధు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

### ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి



ఖమ్మం, నేటి శుభోదయ ::: గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది, బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గర్భిణీ లపై అంగన్వాడీ, ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డాక్టర్ చందు నాయక్, పీవో ఎన్సివి డాక్టర్ పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్డీ. సమీన్, జాగృతి ఎన్జిఒ ఎం. కుముదిని, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన కమిటీ సభ్యులను అభినందించిన

## మచిలీపట్నం ఎం. పి. బాలశౌరి

## ఘనంగా శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారం



గుడివాడ, ఆగష్టు 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ పట్టణం బేతవోలులోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్గా బుడుమ వీర్రాజు, ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ దేవాలయాల ధర్మకర్తల కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు దేవస్థానాల వైభవాన్ని మరింత పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బేతవోలు గ్రామం అంటేనే ప్రతి ఇంట్లో ఒక పవన్ కళ్యాణ్ ఉన్నట్టే అని అభివర్ణించారు..అనంతరం ధర్మకర్తల కమిటీ చైర్మన్ బుడమ వీర్రాజు ను ఎంపీ బాలశౌరి ఘనంగా సన్మానించారు.. కమిటీ సభ్యులు కంచనపల్లి నాగేశ్వరరావు, కృష్ణవేణీ, ముక్కపాటి సూర్యం, బెజవాడ ధనలక్ష్మి, వంగపండు అప్పారావు, గూడపాటి సుధారాణి,వరలక్ష్మి, శ్రీనివాసరావులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు..



## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలి



పులిచెర్ల, ఆగష్టు 26,(నేటి శుభోదయ) : వినాయక చవితి పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కల్లూరు. సీఐ జయరామయ్య అన్నారు. కల్లూరు పోలీస్ సర్కిల్ పరిధిలోని మండలాల్లో ప్రజలు పండగ సమయంలో వినాయక బొమ్మల వద్ద డీ జే లు అనుమతి లేదని, భక్తి గీతాలు ఆలపించాలని అన్నారు. వినాయక నిమజ్జం సమయంలో విగ్రహాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని నిమజ్జనం చేయాలని ఇందుకు పోలీసుల సహకారం ఉంటుందని అన్నారు. ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, మండల స్థాయి అధికారులకు. అందరికీ పోలీసు శాఖ తరపున వినాయక చవితి శుభాకాంక్షలు.

# పార్థివ గణపతులను భక్తులకు పంపిణీ



పులిచెర్ల, ఆగష్టు 26,(నేటి శుభోదయ) :పుంగనూరు పట్టణంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పార్థివ గణపతులను భక్తులకు పంపిణీ చేశారు. బాలసుబ్రమణ్యం దీక్షితుల ఆధ్వర్యంలో రాము దీక్షితులు, శ్రీ వారాహి టీం యువకులు ఎంతో భక్తిశ్రద్ధలతో శాస్త్ర పద్ధతిలో గణపతులను తయారు చేశారు. పసుపు, కుంకుమ, గోమయం, గజమయం, తెల్ల సాసులు, వట్టివేరు, పచ్చ కర్పూరం, శ్వేత చందనం, రక్త చందనం, విభూది, వివిధ ధాన్యాలు తదితర 21 శుభద్రవ్యాలతో ఈ విగ్రహాలను తయారు చేయడం విశేషం. దాదాపు 20 రోజుల పాటు అచ్చులు వేసి రూపుదిద్దిన 400 పైగా విగ్రహాలను ఆలయ ప్రాంగణంలో పంపిణీ చేయగా, భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సేకరించారు. ఇంత శ్రద్ధతో తయారు చేసిన పార్థివ గణపతులను పొందడం భక్తులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిగా మారింది. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం దీక్షితులు మాట్లాడుతూ కలియుగంలో అత్యంత శీఘ్ర ఫలదాయిని అయిన పార్థివ బింబ ఆరాధన సర్వ శ్రేయస్కరము, శాస్త్రబద్ధము, సర్వ సంపత్కరము, వంశవృద్ధికరము సర్వజయములను కలిగించును. కేతుగ్రహస్త అది దేవత అయినటువంటి గణపతిని పూజించిన యడల ముఖ్యంగా రాహు కేతు దోషం నివారణకు సమానమగు ఫలితం లభించును అని తెలిపారు.

# రివ్యూ సమావేశం!...






వి.ఆర్.పురం, ఆగష్టు 26(నేటి శుభోదయ ప్రతినిధి)వరరామచంద్రాపురం, మండలం మండల ప్రజాపరిషత్, కార్యాలయంలో! మంగళవారం రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఆర్-ఆర్ మిస్సింగ్ డాకుమెంట్స్, పైన ఎస్.డి.సి, బాలకృష్ణ, వరరామచంద్రాపురం, రెవెన్యూ అధికారులకు, మండల అధికారులకు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జరిగింది. ముఖ్యంగా సచివాలయ సిబ్బందికి, వి.ఆర్.ఓ,లకు మిస్సింగ్ డాక్యుమెంట్స్ కలెక్ట్ చేసే టైంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. ఇమ్మానుయేల్,సి.సి, దుర్గాప్రసాద్, తరుణ్,వి.ఆర్.ఓ,లు పంచాయతీ సెక్రటరీలు సచివాలయం సిబ్బంది హాజరయ్యారు.

# ప్రతి విద్యార్థి ఆత్మ రక్షణలో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ ను నేర్చుకోవాలి




గుడివాడ, ఆగష్టు 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ప్రతి విద్యార్థి ఆత్మ రక్షణలో సెల్ఫ్ డిఫెన్స్ ను అలవరచుకోవాలని టూటౌన్ సి. ఐ. హనీష్ బాబు కోరారు. మంగళవారం గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎ. జి. కె. మున్సిపల్ హై స్కూల్ లో కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో, ఇన్స్పెక్టర్ హనీష్ బాబు సెల్ఫ్ డిఫెన్స్ నిపుణులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కొనే విధానాలను సీఐ గారు, నిపుణులు ప్రాక్టికల్గా చూపించారు. ప్రత్యేకంగా బాలికలకు స్వీయ రక్షణ అవసరం ఎంత ముఖ్యమో వివరించారు. సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాల నుండి రక్షించుకోవడం కోసం విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, నేటి శుభోదయ ::: విఘ్నాలను తొలగించి జ్ఞానం ప్రసాదించే దేవుడు విఘ్నేశ్వరుడు. సాధ్యమైనంత వరకూ భక్తులంతా మట్టి గణపతి ప్రతిమలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరుకుంటూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఈ వినాయక చవితి ప్రజల జీవితాల్లో మరిన్ని సుఖ:సంతోషాలు తీసుకురావాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఆ మహాగణపతి ఆశీర్వాదంతో గత ఏడాది నుంచి ఏలూరు పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోగలిగామని, రాబోవు రోజుల్లో కూడా పోలవరం, ఎన్ హెచ్ ఏఐ సమస్యలు, హాస్పిటల్ రైల్వే అభివృద్ధి పనులు, కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్, రైల్వే క్రాసింగుల వద్ద ఆర్వోబీల నిర్మాణం సహా అనేక అభివృద్ధి పనులు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు చేసుకోబోతున్నామని, అన్ని పనులకు కూడా ఎటువంటి విఘ్నాలు లేకుండా ఆ గణపతి చూడాలని కోరుకుంటున్నానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

### మండపాల వద్ద జాగ్రత్త

పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొనే పండుగ వినాయక చవితి అని, ప్రజలంతా పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు, తమ ఆరోగ్యం, భద్రత పట్ల శ్రద్ధ వహించాలని ఎంపీ కోరారు. ఈ సందర్భంగా భక్తుల ఇబ్బందులను గమనించి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఎంపీ గుర్తుచేశారు. ఇందుకు చొరవతీసుకున్న ప్రియతమ యువనేత, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, సీఎం చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని వినాయక మండపాల నిర్వాహకులు జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, పోలీసు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారి సూచనలు పాటించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

# ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## కూటమి ప్రభుత్వం తలపెట్టే మంచి పనులకి విఘ్నాలు తొలగి, దిగ్విజయం అయ్యేందుకు వినాయకుడు ఆశీస్సులు అందించాలి

## నవరాత్రులు వినాయక మండపాలన్నీ కళకళలాడాలి.



గుడివాడ ఆగస్టు 26 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ): యావత్ ప్రజానికం, కూటమి శ్రేణులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ గణపతి నవరాత్ర మహోత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజానీకానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలియచేస్తూ సందేశాన్ని విడుదల చేశారు. ఆయురారోగ్యాలతో అందరూ క్షేమంగా ఉండాలని గణనాథుడిని వేడుకుంటున్నానన్నారు. కూటమి ప్రభుత్వం, ప్రజానికం మంచి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టే పనులకి విఘ్నాలు తొలగి, దిగ్విజయం అయ్యేందుకు ప్రథమ పూజ్యుడు వినాయకుడు ఆశీస్సులు అందించాలని ఆయన ఆకాంక్షించారు. తొలి పూజ అందుకునే ఆ గణనాథుడు దయతో అందరికీ శుభం కలిగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నవరాత్రులన్నీ రోజులు వినాయక మండపాలు కళకళలాడాలన్నారు. విఘ్నాలను అధిగమించి, రాష్ట్రం పురోగమనం సాధించేలా దీవించాలని కోరుకుంటూ మరోసారి ప్రజలందరికీ ఎమ్మెల్యే రాము వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం..



యాడికి ఆగస్టు 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): స్థానిక విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు "మట్టి గణపతిని పూజిద్దాం -పర్యావరణాన్ని కాపాడుదాం" అని నినాదంతో విజన్ హై స్కూల్ నందు నిర్వహించిన మట్టి వినాయకుల తయారీ కార్యక్రమం నందు చాలామంది విద్యార్థులు పాల్గొని మట్టి గణపతిని తయారు చేయడం జరిగింది. పర్యావరణానికి ఇబ్బంది కలగకుండా పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతతో మెలగాలని విద్యార్థులు ఈ పోటీలలో మట్టి గణపతి తయారు చేసి అందరి దృష్టి ని ఆకర్షించారు.. కేవలం మట్టి పసుపు, గోధుమ పిండిని ఉపయోగించి ఎటువంటి రసాయనాలు ఉపయోగించకుండా గణపతిని తయారు చేయడం జరిగింది . ఈ మట్టి వినాయక తయారీ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు విజన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది...



# స్త్రీ శక్తి భారీ మహాసభకు స్థల పరిశీలన

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



మాచర్ల నేటి ఆర్సీ ఇంచార్జీ నేటి శుభోదయ ఆగస్టు 26: 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్ డి ఏ కూటమి పార్టీలు ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు రాష్ట్ర మొత్తం తిరిగే విధంగా వెసులుబాటును కల్పిస్తూ ఉచిత బస్సు సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పించినందుకు కృతజ్ఞతా భావంగా పలనాడు జిల్లా కారంపూడి లో మాచర్ల నియోజకవర్గం స్థాయిలో మహిళలు ఈనెల 29వ తేదీ శుక్రవారం నిర్వహించబోయే స్త్రీ శక్తి భారీ మహాసభకు స్థల పరిశీలనకు మహిళలు, కూటమి పార్టీల మండల నాయకుల ఆహ్వానం మేరకు మంగళవారం కారంపూడి పట్టణానికి విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మండల ప్రజా పరిషత్ సముదాయాలకు ఎదురుగా ఉన్న ఉన్నం శ్రీనివాసరావు వేసిన వెంచర్ స్థలం ఈ భారీ బహిరంగ సభకు అనువైన ప్రదేశం గా ఉన్నందున, స్త్రీ శక్తి భారీ బహిరంగ సభను నిర్వహించుటకు సిద్ధం చేయవలసినదిగా నాయకులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ శ్రీనివాసరావు, ఎస్సై వాసు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, దుర్గి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏల్చూరి శంకర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, షేక్ మస్తాన్ జానీ, బొల్నేడి శ్రీనివాసరావు, కారంపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శేషగిరిరావు, పలిశెట్టి రాఘవరావు, గాడిపర్తి పూర్ణయ్య, ఎస్ ఎస్ ఆర్ కృష్ణ, మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బూస రామాంజనేయులు, మునుగోటి సత్యం, ఇంకా కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



పులిచెర్ల, ఆగష్టు 26,(నేటి శుభోదయ) : వినాయక చవితి పర్వదినం సందర్భంగా పులిచెర్ల ఎంపిపి సురేంద్రనాథ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి, మండల స్థాయి అధికారులకు ప్రజాప్రతి నిధులకు, ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు అందరూ మట్టితో తయారుచేసిన ప్రతిమలను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన తహసిల్దార్ కి మట్టి గణపతితో స్వాగతం పలికిన నాయకులు

### మహేశ్వరం మండల తహసిల్దార్ గా చిన్న అప్పలనాయుడు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి తహసిల్దార్ చిన్న అప్పలనాయుడు కి మట్టి గణపతి తో స్వాగతం పలికిన నాయకులు కడల భాస్కర్... అమీర్పేట్ గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి మట్టి గణపతి విగ్రహాన్ని ఇవ్వడం జరిగింది అలాగే వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు, ఎర్ర నవీన్ కుమార్ మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల రమేష్ ఇమ్మడి ప్రవీణ్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మట్టి గణపతిని పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ.. మట్టి గణపతిని పూజిద్దాం పర్యవరణాన్ని కాపాడుదాం అంటూ విద్యార్థిని విద్యార్థుల కు మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగింది ప్రతి ఒక్కరు కూడా మన పర్యావరణం మన ఆరోగ్యంగా ఉండాలంటే.. మట్టి గణపతులనే పూజించాలని తెలియజేస్తూ.. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన సమతా ప్రకాష్

## రావయ్య గణపయ్య.... మమ్మల్ని ఆశీర్వదించయ్య



ఏన్కూర్ ,నేటి శుభోదయం:: వినాయక చవితి వచ్చిందంటే చాలు పిల్లలు, పెద్దలు హంగామా అంతా అంతా కాదు. వివిధ మండపాలలో వివిధ రూపాలలో కొలువు దీరిన గణేషుడు... దీంతో పాటు మండపాలన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వీధులన్నీ ఉమ్మడిగా జరుపుకునే ఆనందాల పర్వదినం వినాయక చవితి. ఋగ్వేదం కాలం నుండి కీర్తించబడిన దేవతలలో మొదటి ప్రాధాన్యత ఎవరికైనా ఉంది అంటే ఒక వినాయకుడు మాత్రమే. బుధవారం వినాయక చవితి సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల ను ఏన్కూర్ మండల వ్యాప్తంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నవరాత్రి రోజులలో భక్తులు ఎంతో నియమ నిష్ఠలతో వినాయకుని పూజలు నిర్వహిస్తారు. యువకులు పోటీపడి గణేశు విగ్రహం కొనుక్కొని తీసుకొని వెళ్తారు. వివిధ రూపాలు గణేష్ విగ్రహాలు చూడముచ్చటగా ఉన్నాయి. ఈ పనిలోనైనా విఘ్నేశ్వరుని ధ్యానించడంతో పూజలు ప్రారంభిస్తారు. ఈ భూమిలోనే కాకుండా దేవతలు లోకం కూడా వినాయకుడు పూజలు అందుకుంటున్నట్లు పురాణాలు చెబుతున్నాయి. యువకులు గణేష్ నవరాత్రి ఉత్సవాల కోసం ప్రత్యేక శ్రద్ధతో మండపాలని రంగురంగులతో అలంకరించి ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామం లో రెండు నుంచి ఐదు వరకు గణేష్ మండప ల ను ఏర్పాటు చేశారు. ఇంట్లో పూజల కోసం మట్టి విగ్రహాలని ప్రతిష్టించి పూజలు నిర్వహించుకుంటారు. వినాయక పూజల కోసం 21 రకాల పత్రాల ను ఉపయోగిస్తారు. అష్టదల పద్మం లో బియ్యం పోసి వినాయకుని ప్రతిష్టించాలి. దీపాలను వెలిగించి పసుపుతో చేసిన గణేష్ ని తమలపాక పై ఉంచి పూజలు నిర్వహిస్తారు. వినాయకుని కథ విన్నవారికి విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరుతాయని పురాణాలు చెబుతున్నాయి.



### డిజె సౌండ్లకు అనుమతి లేదు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా పోలీసులు కమిటీ వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. డి జె సౌండ్ అనుమతి లేదని రాత్రి 10 గంటల తర్వాత మైకుల సౌండ్ నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు చూసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ఇలా ఉంటే ప్రమాదాలు జరగవా

## రోడ్డు మరమ్మతులు చేపట్టండి



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ) : మండల పరిధిలోని నిడద వెల్లి గ్రామం నుండి కేశంపేట వెళ్లే ప్రధాన రహదారి భారీ వర్షాలకు కోతకు గురి కావడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో వర్షపు నీరు వెళ్లడానికి సరైన కల్వర్టు లేకపోవడంతో భారీ వర్షం వచ్చినప్పుడు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇదేవిధంగా వర్షపు నీరు వెళుతున్న అధికారులు పట్టించుకోకపోవడం తీరుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మట్టి గణపతి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు

హనుమాన్ దేవాలయంలో.. మహేశ్వరం సీఐ చేతుల మీదుగా... మట్టి గణపతుల పంపిణీ

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు రాజు గొల్లూరు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఘట్టుపల్లి వీర హనుమాన్ టెంపుల్ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మహేశ్వరం పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం పర్యావరణానికి మంచిది మరియు స్థానిక కళాకారులకు ప్రోత్సహించినట్టు ఉంటుంది.అందరూ సాధ్యమైనంత వరకు మట్టి వినాయకులను పెట్టాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్,ఆవుల రమేష్, మంత్రి బాలరాజ్,బొల్లు కుమార్,యూత్ కాంగ్రెస్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు సుధాకర్, నాగేందర్, భాస్కర్, రవీందర్, రాజశేఖర్, ఆకాష్, విజయందర్,రాజు నాయక్, గణేష్ మరియు శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ పీసీసీ జనహిత పాదయాత్ర లో పాల్గొన్న

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు





వరంగల్, ఆగష్టు-26 (నేటిశుభోదయ): తెలంగాణ పీసీసీ జనహిత పాదయాత్ర వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట కు విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లకు హసన్ పర్తి వద్ద శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు.అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గంలోనీ ఇల్లంద మార్కెట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ తో కలిసి జనహిత పాదయాత్ర లో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు.

## నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ని..
## సన్మానించిన సి హెచ్ యాదయ్య

మహేశ్వరం నూతన తహసిల్దార్ గా.. అప్పలనాయుడు

మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ అప్పలనాయుడుని సన్మానించిన మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పేద ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని తెలియజేస్తూ మహేశ్వరం మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు

## అందెల కు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం



బాలాపూర్ మండలం లో... నేటి నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వహించనున్న ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామస్తులు నవారు శ్రీనివాస రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, శంకర్ రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## నెక్నాపూర్ చెరువును పరిశీలించిన్న మణికొండ
## మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి



రాజేంద్ర నగర్,ఆగస్టు26(నేటి శు భోదయ): మణికొండ మున్సిపాలిటీలోని నెక్నాపూర్ చెరువును పరిశీలించడం జరిగిందనీ మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి తెలిపారు.అంతే కాకుండా ఇక్కడ చెరువులో



ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గణనాథులని నిమజ్జనం ఉంటుంది.కనుక మున్సిపాలిటీ వారు వివిధ గణేష్ మండపాల నుండి వచ్చే గణనాథుల భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిమర్జనం సంపూర్ణంగా జరిగేటట్టు కావలసినన్ని ఏర్పాట్లు పనులు లైటింగ్ సిస్టం,క్రేన్,ఎమర్జెన్సీ సిబ్బంది,భక్తులకి త్రాగే నీరు అందుబాటులో ఉండే విధంగా చూడవలసిందిగా కోరారు.అదే విధంగా నిమజ్జన కార్యక్రమం



పూర్తయిన తర్వాత(గణేష్ నవరాత్రుల తర్వాత)ఇక్కడ డ్రైనేజీ వాటర్ డైరెక్ట్ మూసిలోకి వెళ్లేటట్టు చేసి వర్షం నీళ్ళు నిల్వ ఉంచే విధంగా మున్సిపాలిటీ కమిషనర్,డి.ఈ,ఏ.ఈ.ప్లాన్ చేయవలసిందిగా కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి,సి బీరప్ప,వేనన్న శంకర్ సింగ్,శ్రీనివాస్ రెడ్డి,శివరాం రెడ్డి,శివ,బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి రవి కాంత్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ కే శివరాం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో రా జగన్ రావాలి జగన్

**త్వరలో వైసీపీ జెండా ఎగర పోతుందా**
**తెలంగాణలో అభిమానుల మీటింగ్ లా వెనక అంతరమేంటిది**
**తెలంగాణలో వైయస్సార్ అభిమానులు ఐక్యం చేయటమైన లక్ష్యమా**
**గతంలో ఒక పార్లమెంట్, మూడు ఎమ్మెల్యే స్థానాల్లో నిలిచిన పార్టీ పూర్వ వైభవం కోసం ప్రయత్నాలు**







హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కేంద్రంలో ఉన్న రాజకీయ పార్టీలకు దీటుగా తమ రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన జగన్ తో పాటు తెలంగాణ ప్రాంతంలో వందలాది మంది వేలాది మందిగా వివిధ రాజకీయ పార్టీలో ఉన్న అగ్రస్థాయి నాయకులు జగన్ తోనే బాసటగా నిలిచిన పరిస్థితి తెలంగాణ ప్రాంతంలో ఉంది. తర్వాత క్రమంలో ఒక పార్లమెంట్ మూడు



ఎమ్మెల్యే స్థానాలు కైవసం చేసుకుని తెలంగాణలో కూడా జగనన్న సారథ్యంలో వైయస్సార్ అభిమానులు బలంగా ఉన్నారు అన్న విధంగా స్వరాష్ట్రంలో కూడా మా బలం మా బలగం వైయస్సార్



అభిమానులే అని అనేక వేదిక మీద జగన్ చెప్పిన పరిస్థితి అనేక విధాలుగా మనం చూసాం. తర్వాత క్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పార్టీ బలం తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వైసిపి పార్టీ తెలంగాణ వాదానికి పనిచేయలేదు, మేము ఉండలేము అని కొంతమంది నాయకులు పార్టీని వదిలి పోయినప్పటికీ వైయస్సార్ మీద ఉన్న అభిమానం జగనన్న మీద ఉన్న నమ్మకంతో చెక్కుచెదరని అభిమానంతో వేలాది మంది కార్యకర్తలు నాయకులు ప్రతి నియోజకవర్గంలో నిలిచిపోయిన పరిస్థితి కొన్ని తప్పని పరిస్థితులలో గెలిచిన నాయకులు పార్టీని వదిలిపెట్టి పోయారు. ఈ పరిస్థితుల్లో జగన్ కూడా పూర్తిస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై దృష్టి పెట్టడం తెలంగాణలో ప్రాబల్యం తగ్గిపోవడంతో తెలంగాణలో పార్టీని వదిలివేశారు అన్న అపోహం ఉన్నప్పటికీ కూడా అభిమానాన్ని ఏమాత్రం చంపుకోలేక నాటి నుంచి నేటి వరకు వైయస్సార్ వర్ధంతి జయంతి లను ఘనంగా నిర్వహిస్తూ రాష్ట్రంలో మళ్లీ వైయస్సార్

కలలుగన్న రాజన్న రాజ్యం అనేది జగన్ నాయకత్వంలో జరుగుతుంది తప్ప మరి ఇతర పార్టీలో జరగదు అనే నానుడి ఉంది. ఇతర పార్టీలో మీ మిమడలేం అని నిక్కాస్ అయినా కార్యకర్తల బలం తెలంగాణలో ఇప్పటికి కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఉన్నది దానికి నిదర్శనమే ఈ కొద్ది కాలంలో షర్మిల పార్టీ పేరు మీద వచ్చి తెలంగాణలో వైయస్సార్ రాజ్యం తీసుకొస్తా రాజన్న రాజ్యం తమ ధ్యేయం అని నమ్మించి నయవంచన చేసినప్పుడు కూడా వైయస్సార్ మీద ఉన్న అభిమానం తో నీ నేటి వరకు కూడా ఏదో ఒక రోజు తెలంగాణలో కూడా రాజన్న రాజ్య స్థాపన కోసం జగనన్న బాట వేస్తాడు ఆ బాటలో మేము కూడా సమీదలు కావాలి అని ఆశ ఆకాంక్షతోని నిస్వార్థమైనా మనసుతో వేయికన్నులతో వేచి చూస్తున్నా వైఎస్సార్ అభిమానుల యొక్క కోరిక తెలంగాణలో జగన్ పార్టీ స్థాపన మరొక మార్లు జరుగుతుందా లేదా అన్న అపోహనే నివృత్తి చేసే నాధుడు లేరా ఏం కొద్ది కాలంలో వైయస్సార్ అభిమానుల యొక్క విస్తృత సమీక్షలు సమావేశాలను వెనక ఆంతరం ఏంటిది ? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్నటువంటి శ్యామల రెడ్డి సమీక్ష సమావేశాలు జరపటం వెనుక తెలంగాణలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పురుడు పోసుకోబోతుందా దానికి కార్యచరణ రూపు దిద్దుతుందా రాష్ట్రంలో మరొక ప్రత్యేక రాజకీయం తెలంగాణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారానే జరుగుతుందా రాజన్న రాజ్య స్థాపన కోసం కరుడుఘట్టిన జగనన్న సైన్యం దానికి తగ్గ కార్యచరణ రూపుదిద్దుతున్నారా అంటే నిజమే అని తెలుస్తోంది. రాష్ట్రంలో అసలు ఏం జరగబోతుంది ఒకపక్క బీహార్ పార్టీ లో జరుగుతున్న అంతర్గత విభేదాలు తీవ్ర స్థాయికి చేరుతున్న తరుణంలో మరొక పక్క కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేకపోవడం జనాలలో వ్యతిరేక బావట ఎగరవేస్తున్న తరుణంలో మరొక పక్క బిజెపి కూటమిగా నిలవాలి చూస్తున్న తరుణంలో వైయస్సార్ అభిమానుల యొక్క బాట ఎటువైపు నిలుస్తుంది అని వేయి కన్నులతో ఎదురుచూస్తున్న ఇతర రాజకీయ పార్టీ నాయకులు యొక్క ఆశలు అరాశలు కాబోతున్నాయా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరొక సారి తెలంగాణలోరాజకీయ ప్రస్థానం స్థాపించబోతున్నారా స్థాపించడానికి అసలు జగన్ ఒప్పుకున్నాడా ఒప్పుకోకపోయినట్లయితే రాష్ట్ర అధికార ప్రతినిధి స్థాయిలో ఉన్న శ్యామల రెడ్డి లాంటి వ్యక్తులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటి విభాగాన్ని సంబంధించిన అగ్ర నాయకులు తెలంగాణలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు అంటే మరొకరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా తెలంగాణలో ఎగరవేయబోతున్నారా వేచి చూడాల్సిన అవసరం ఎంతగానో ఉంది. ఈ సమీక్ష సమావేశం వల్ల నిస్తైర్యంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



కోసం వేచి చూస్తున్నా వైయస్సార్ అభిమానుల్లో ఆనందం వెలువెత్తే విధంగా ప్రకటనలు త్వరలో ఉండబోతున్నాయా ఉంటే ఎప్పుడూ ఉంటాయో వేచి చూడాల్సిన అవసరం ఉందని శ్యామలారెడ్డి తోని



చర్చలు జరిపినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకులు జగనన్న అభిమానులు వైయస్సార్ అభిమానులు బాహాటంగానే చెబుతున్న పరిస్థితులు అనేక వినిపిస్తున్నాయి. ఏదైనా కానీ



తెలంగాణలో మరొక రాజకీయ ప్రస్థానం పురుడు పోసుకుంటుంది అన్ని భావించి వివిధ రాజకీయ పార్టీలో ఉన్న అసంతృప్తి వాదులు ఒక వేదిక కోసం వైయిటింగ్ చేస్తున్న వారికోసం ఈ మీటింగ్ వారిలో ఆశలు నిలుపుతుంది అని కూడా చర్చలు కొనసాగుతున్నాయి. తెలంగాణలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులారా సిద్ధంగా ఉండండి జగనన్న రాబోతున్నాడు అన్న సంకేతాన్ని ఇస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకి సూటిగా ఒకటే ప్రశ్న విధిస్తున్న వైయస్సార్ అభిమానులు స్థాపన ఎప్పుడు జగనన్న తెలంగాణలో ఎప్పుడు అడుగుపెట్టబోతున్నారో చెప్పాల్సిందిగా కోరుకుంటున్నా అభిమాను లు.

## మట్టి వినాయకయ్య వివేకానంద విద్యార్థుల చేతిలో తయారయ్య ...



యాడికి ఆగస్టు 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) మండల కేంద్ర పరిధిలో ఉన్న శ్రీ వివేకానంద హై స్కూల్ నందు వినాయక చవితి



సందర్భంగా మంగళవారం విద్యార్థిని , విద్యార్థుల చేత మట్టి విగ్రహాలు తయారు చేయించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులు వారి సృజనాత్మకత ఆలోచనలతో వివిధ ఆకారాలలో వినాయక విగ్రహాలు తయారుచేసి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు.ఇందులో భాగంగా మట్టి విగ్రహాల వలన కాలుష్యం జరగదని, రసాయనాలు వాడవలసిన అవసరం లేదని, ఇవన్నీ సమాజానికి హానికరం అని ,పర్యావరణం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ అయిన శైలజ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రంగారెడ్డి మరియు ప్రతాప్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## అర్హులైన వికలాంగ పెన్షన్లు రద్దు చేయడం దారుణం

వైసీపీ మండల కన్వీనర్



యాడికి ఆగస్టు 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) అర్హులైన వికలాంగ పెన్షన్ తీసివేయడం దారుణమని వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు ఆరోపించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు ఆధ్వర్యంలో మంగళవారం యాడికి ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని కోరుతూ అర్జీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి అర్హత ఉండి పింఛన్లు పొందుతున్న కొంత మంది వికలాంగులకు పెన్షన్ అర్హత లేదంటూ పింఛన్లు తొలగించడం చాలా బాధాకరమని అన్నారు. పెన్షన్ పై ఆధారపడి బతికే వికలాంగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మేము ఎలా బతకాలి అని కన్నీరు మున్నీరు అవుతున్నారు కావున ప్రభుత్వ అధికారులు మంచి మనసుతో ఒకటికి రెండుసార్లు వారి అర్హతను పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ ఈవో నాగేశ్వర్ రెడ్డి కి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది అటు చెయ్యని పిమ్మట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అధికారులకు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు ఉపేంద్ర గౌడ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడిపత్రి నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు శివ ప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చందన వెంకటరామిరెడ్డి, మనోహర్ రెడ్డి, రామాంజనేయులు, రాగుల వెంకటరామిరెడ్డి, బుజ్జిరెడ్డి, త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు...

## పిఎసిఎస్ చైర్మన్ పదవులు మరో ఆరు నెలలు పొడగింపు

పిఎసిఎస్ ఛైర్మన్ల మార్పుపై మంత్రి తుమ్మలతో కేఎల్ఆర్

కిచ్చెన్న సూచనను రాష్ట్రవ్యాప్తంగా సోసైటీలకు వర్తింపు.?

ఛైర్మన్ల పదవి కోసం కాంగ్రెస్ లో పెరిగిన ఆశావాహులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పిఎసిఎస్ ఛైర్మన్ల మార్పుపై వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావుతో ఫోన్లో మాట్లాడారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రాష్ట్రవ్యాప్తంగా కో-ఆపరేటివ్ సోసైటీల కాల పరిమితి ముగిసినందున్న మరో ఆరునెలలు పొడిగింపునకు తెలంగాణ ప్రభుత్వం అనుమతించింది. ప్రస్తుతం అధికారపార్టీ కాంగ్రెస్ ఉండటంతో బ్యాంక్ డైరెక్టర్లు ఛైర్మన్ పదవి కోసం కేఎల్ఆర్ ను ఆశావాహులు సంప్రదిస్తున్నారు. పార్టీ కోసం పని చేసి... అర్హతలు ఉన్న వారికి పట్టం కట్టాలని కిచ్చెన్న భావిస్తున్నారు. ప్రస్తుతం మహేశ్వరం, కందుకూరు మండలాలు, భాగ్యనగర్ బ్యాంకులకు ఛైర్మన్ల పదవి కోసం పోటీ నెలకుంది.ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మలతో మార్పు- చేర్పులపై లక్ష్మారెడ్డి మాట్లాడటం రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## మదర్ తెరిసా116 జయంతి వేడుకలు

మధర్ థెరిసా సేవా సమితి ఆధ్వర్యంలో మధర్ థెరిసా 116 వ జయంతి





మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నేటి శుభోదయ ఆగష్టు 26: ప్రపంచ మానవాలికి మధర్ థెరిసా జీవితం ఆదర్సనీయమని, అందుకే ఆమెను ప్రపంచ విశ్వమాత గా స్మరించుకుంటారని, మధర్ థెరిసా సేవా సమితి అధ్యక్షుడు, గాదె కిరీటిరెడ్డి అన్నారు... మధర్ థెరిసా 116 వ జయంతి సందర్భంగా. ఆమె విగ్రహానికి పూలమాల వాసి నివాలులు అల్పించారు. అనంతరం వారు మాట్లడుతూ మధర్ థెరిసా కుష్టు రోగులు, అనాథలు, వికలాంగులు. సమాజంలో బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాంతం సేవ చేశారన్నారు. మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మధర్ థెరిసా సేవ సమితి ప్రాథన కార్యదర్శి మోర భాస్కర్ రెడ్డి, యరబోతుల శ్రీనివాసరావు, సిస్టర్ అనిల, ముత్యాల పాపిరెడ్డి, అందుగుల చంద్రయ్య పలువురు కమిటీ సభ్యులు పాల్గున్నారు.

# ఇందూర్ అర్బన్ గణేష్ మండపలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సహకారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 26(నేటి శుభోదయ): ధన్ పాల్ లక్ష్మీ బాయ్ - విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూర్ గణేష్ మండపాలకు రెండో రోజు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆర్థిక సహకారం కార్యక్రమాన్ని కొనసాగించారు.రెండో రోజు కూడా భారీగా మండపం నిర్వాహకులు రావడంతో వారికీ ఇబ్బంది లేకుండా పది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు బాల గంగాధర్ తిలక్,ఛత్రపతి శివాజీ మహారాజ్ లను స్ఫూర్తిగా తీసుకొని హిందువులలో ఐక్యమత్యం పెంపొందించడానికి గత పదేళ్లుగా ధన్ పాల్ లక్ష్మీ బాయ్ - విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ పేరుమీద ఇందూర్ నగర గణేష్ మండపాలకు తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.సెక్యూలర్ ముసుగులో హిందువుల ఐక్యతను విడగొట్టే కుట్రలు జరుగుతున్నాయని అందులో భాగంగానే మార్వాడి గో బ్యాక్ తీసుకొచ్చారని అన్నారు. హిందూ దేవి,దేవతల గుడులపైన హిందూ ఆడబిడ్డల పైన జరుగుతున్నా దాడులను హిందువులు సంఘటితం అయ్యి ఎదుర్కోవాలని సూచించారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని రెండు రోజులు నిర్వహించడం జరిగిందని తెలియజేసారు,రెండు రోజుల్లో దాదాపు ఏడు వందల మండపలకు సహకారం అందించడం జరిగిందన్నారు. హిందూ ధర్మ రక్షణ - మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం హిందువుల్లో ఐక్యత పెంపొందించే ప్రతి కార్యక్రమానికి తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలియజేసారు, గణపతి నవరాత్రులను యువత భక్తిశ్రద్ధలతో నియమ,నిష్ఠలతో జరుపుకోవాలని విగ్రహ ప్రతిష్టపన నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహారించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు హిందూ బంధువులందరు వీలైనంత వరకు మట్టి గణపతులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని సూచిస్తూ ఇందూర్ అర్బన్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ధనపాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా ట్రస్ట్ సభ్యులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## మాజీ కౌన్సిలర్ ఏ ప్రశాంతి శ్రీధర్ గౌడ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ జల్ పల్లి మున్సిపల్ పరిధి జల్ పల్లి గ్రామంలో మున్సిపల్ కార్మికుడు యంజల అశోక్ తేదీ14/8/ 2025 నాడు అనారోగ్యంతో మరణించడం జరిగింది అది తెలుసుకున్న బిజెపి పార్టీ. 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎనగండ్ల ప్రశాంతి శ్రీధర్ గౌడ్. యంజల అశోక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జల్ పల్లి మున్సిపల్ అధ్యక్షులు మనోజ్ కుమార్. చింతకింది ప్రవీణ్ పాల్గొన్నారు

# కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 26(నేటి శుభోదయ) : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో మంగళవారం బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం ప్రశంసనీయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు.పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వ పరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్,ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు.ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,ప్రభు వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు,హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మణికొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం

## మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి.




రాజేంద్ర నగర్,ఆగస్టు26(నేటి శుభోదయ):మణికొండ మున్సిపాలిటీలోని పిఎంఎస్. ఎచ్.ఆర్.ఐ(పిఎం శ్రీ),మణికొండ ప్రాథమిక పాఠశాలలో మాధురి ఎన్నికల ప్రక్రియ పాఠశాలలోని విద్యార్థులు 1040 మంది విద్యార్థులకు ఎన్నికల అవగాహన కల్పిస్తూ బాలికలకు ఒక అధ్యక్షులు బాలురకు ఒక అధ్యక్షులను ఎన్నుకునే




విధంగా విద్యార్థులకు బ్యాలెట్ పత్రం ముద్రించి ఇవ్వడం జరిగిందనీ మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి తెలిపారు.వారికి పూర్తిగా సాధారణ ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో ఆ విధంగా ఎన్నికల నోటిఫికేషన్ దగ్గర నుండి ఓటింగ్ ప్రక్రియ కౌంటింగ్ ప్రక్రియ వంతు అన్నింటిలో ఎన్నికల అవగాహన కల్పిస్తూ విజేతలకు బాలుర విజేత ఏం వివేక్ టెన్త్ బి.తన సమీప విద్యార్థిపై ఒక ఓటు తేడాతో గెలుపొందడం జరిగిందన్నారు.బాలికల నుండి ఏ కావేరి టెన్త్ సి తన సమీప అభ్యర్థిపై 54 ఓట్ల తేడాతో గెలుపొందడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ పెద్దలను ఆహ్వానించడం జరిగింది.కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి విజేతలకు శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సి బీరప్ప,బాల్ రెడ్డి రవి కాంత్ రెడ్డి,బి శివ,స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు నిరంజన్,సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు వరలక్ష్మి,విజయ్,సత్యం,కిషన్ నిర్వహించారు.మిగతా ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు.అలాగే మ్యాజిక్ బస్ సంస్థ నుండి ఈవీఎంల ద్వారా కొన్ని కమిటీలను ఎడ్యుకేషన్.ఎం డిఎం.స్పోర్ట్స్ కల్చర్,ఈకో క్లబ్ హెల్త్ కమిటీలు లకు ఎన్నికలు నిర్వహించారు ఇందులో బాలు రోహిత స్వాతి స్నేహలు పాల్గొన్నారు.

# జీజీహెచ్ అభివృద్ధికి ఎమ్మెల్యే నసీర్ ముందడుగు

## రోగులకు మెరుగైన సేవలందించే దిశగా ప్రయత్నాలు
## వైద్య శాఖ మంత్రిని కలిసి విన్నవించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే
## వైద్య పరికరాలు, సిబ్బంది నియామకం, బడ్జెట్ కేటాయింపులకు వినతి
## రోగుల సేవలకు తప్పనిసరి అని పేరొన్న నసీర్
## సానుకూలంగా స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: రాష్ట్రానికే తలమానికమైన గుంటూరు ప్రభుత్వాస్పత్రి సమగ్ర అభివృద్ధి కోసం



గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. పేద రోగులకు సంజీవనిగా ఉన్న ఈ ఆస్పత్రిలో వైద్య సదుపాయాల మెరుగుదల కోసం ఇప్పటికే అనేక సార్లు వైద్య శాఖ మంత్రితోపాటు వైద్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి ఎమ్మెల్యే నసీర్.. మంగళవారం సెక్రటేరియట్ లో మరోసారి మంత్రి సత్యకుమార్ కు వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో పేద రోగులకు అత్యంత కీలకమైన వైద్య సేవలందిస్తోన్న గుంటూరు ప్రభుత్వాస్పత్రికి ఇప్పటి వరకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రి సత్యకుమార్ అందిస్తోన్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేస్తూ తీసుకున్న నిర్ణయాలతో జీజీహెచ్ లో రోగులకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నామని వివరించారు. ఈ క్రమంలో మార్కాపురం పీడియాట్రిక్ సర్జరీ సెంటర్ లో హెచ్ డీ ల్యాప్‌టాప్ సెట్, లాపరోస్కోపిక్ ఇన్‌స్ట్రుమెంట్ సెట్, మదనపల్లె జీజీహెచ్ లోని పిల్లల శస్త్రచికిత్స నిపుణులు లేనందున అక్కడ హెచ్ డీ ల్యాప్ సెట్‌లు నిరుపయోగంగా ఉన్నాయని, వీటిని జీజీహెచ్ కు తరలించాలని కోరారు. నెల్లూరులో 80 సిరంజి పంపులు ఉపయోగంలో లేవని, వీటిలో 50 గుంటూరు జీజీహెచ్ కు అందించాలని విన్నవించారు. కార్డియాక్ డయాగ్నస్టిక్ సేవల బలోపేతానికి ఆప్టికల్ కోహరెన్స్ టోమోగ్రఫీ (ఓ సి టి), ఫ్రాక్షనల్ ఫ్లో రిజర్వ్ (ఫ్ ఫ్ఆర్) పరికరాలు అవసరమని తెలిపారు. ట్రామా కేర్ సేవలను వేగవంతం చేయడానికి డెక్కన్ కంపెనీ ఆర్థో ట్రామా బ్లాక్ పరికరాల సేకరణ వేగవంతం చేయాలని కోరారు. ఆస్పత్రిలో అత్యవసర మరమ్మతులు, నిర్వహణ పనుల కోసం ?4.5 కోట్ల నిర్వహణ బడ్జెట్‌ను విడుదల చేయాలని విన్నవించారు. జీజీహెచ్ లో రోగులకు సేవలందించేందుకు %జీఏం/డీఏం% 120 పోస్టులు అవసరమని, వీటిలో 62 మంది సభ్యులకు ఆమోదం ఫైలు సెక్రటేరియట్ స్థాయిలో పెండింగ్‌లో ఉందని తెలిపారు. మరో అనస్థీషియా యూనిట్ అవసరమని, ప్రతి యూనిట్‌లో 1 ప్రొఫెసర్, 5 అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఈ సౌకర్యాల కల్పన ద్వారా జీజీహెచ్ లో మరింత వైద్య సేవలందించవచ్చని విన్నవించారు. ఎమ్మెల్యే నసీర్ విన్నవించిన అంశాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జీజీహెచ్ కు తగిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.. చిక్కిరి శ్రీకాంత్

## తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్



( నేటి శుభోదయ ప్రతినిధి రంగారెడ్డి ఆగస్టు 26:): రంగారెడ్డి జిల్లా తెలంగాణ అసైన్డ్ భూమి సమితి ఉపాధ్యక్షులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.....వినాయక చవితి ప్రతీ యేడు లాగే ఈ సంవత్సరమూ వస్తుంది.మనం మళ్లీ ఆయన విఘ్నాధిపతి అని,మూషిక వాహనుడని,పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని చెప్పుకుంటాం.ఇంతలో నిమజ్జనానికి ముహూర్తం వస్తుంది. స్వామి వారి ప్రతిమల్ని నీళ్లలో కలిపేస్తాం.అంతటితో మన భక్తి పారవశ్యం గంగపాలై సమాప్తమైపోతుంది! అసలు గణపతి వృత్తాంతం నుంచి ఇంతకంటే కొత్తగా తెలుసుకునేది ఏం లేదా? లంబోదరుడి ఉదార కోణం అంటూ ఏం లేదా? వినాయకుడు కూడా ఇతర అందరు హిందూ దేవుళ్లలాగే ఎన్నో మర్మాలు దాచుకున్న వాడు! ఊరికే కోరికలు కోరుకుని ఆయన దయతో నేర్చుకోవటం కాదు... ఆయన నుంచే మనం ఎంతో ప్రేరణ పొందవచ్చు! దీనికి భక్తితో పాటూ కాస్త శ్రద్ధ కూడా అవసరం. గణపతి వ్రత కథలో మనకు మొట్ట మొదట ఎదురయ్యేది ఆ పార్వతీ నందనుడు శివుడ్ని అడ్డగించటం.తల్లి ఆజ్ఞ మేరకు ద్వారం వద్ద వున్న తాను స్వయంగా పరమేశ్వరుడే వచ్చినా అనుమతించడు.ఇందులోంచి కొందరు నాస్తిక వాదుల్లాగా... "శివుడికే తన కొడుకు ఎవరో తెలియాదా?" వంటి మూర?పు ప్రశ్నలు వేయకుండా కాస్త ఆలోచిస్తే మనకు ఒక విషయం స్పష్టం అవుతుంది! విఘ్నేశ్వరుడు తనకు ఒక పని అప్పజెబితే దాన్ని ఎంత నిజాయితీతో, నిర్భీతగా చేశాడు... ఇదీ గ్రహించాల్సింది! అలా తన కర్తవ్యం పాటించే క్రమంలో ప్రాణాలకే ముప్పొచ్చినా బెదరలేదు. చెదరలేదు. బాలగణపయ్య మనకు నేర్పే మొదటి పాఠం ఇది! శివుడి ఆగ్రహం కారణంగా గజ ముఖంతో గజాననుడు అయిన అఖు వాహనుడు మరో సారి తన తెలివి ప్రదర్శిస్తాడు.విఘ్నాధిపత్యం కోసం కుమార స్వామితో పోటికి దిగాల్సిన అవసరం ఏర్పడితే ఆవేశపడి పరుగులు తీయడు. తెలివిగా తల్లిదండ్రుల్నే దైవాలుగా గ్రహించి వారికి ప్రదక్షిణ చేసి అనంత పుణ్యాన్ని పొందుతాడు.సుబ్రహ్మణ్యుడు ఎంత వేగంగా పుణ్యనదులన్నీ చుట్టి వచ్చినా తాను ముందే విజయం సాధిస్తాడు! ఈ ఉదంతంలో గణపతి బలం కంటే తెలివి ఎంత ముఖ్యమో నిరూపిస్తాడు! శివుడ్ని అడ్డగించినప్పుడు ధైర్యం, కుమార స్వామితో పోటిపడ్డప్పుడు తెలివి ప్రదర్శించిన స్కందాగ్రజుడు .... వ్యాసుడి వద్ద తన వేగాన్ని ప్రయోగిస్తాడు.వ్యాస మహర్షి మహాభారతం రచించాలనుకున్నప్పుడు ఈయనే ఆయనకు సమాధానమయ్యాడు! వ్యాసుడు చెబుతోన్న వేగం కంటే రెట్టింపు వేగంతో గణపయ్య మహాభారతమంత గ్రంథస్తం చేశాడు! ఇంతే కాదు, మరో సందర్భంలో వినాయకుడు రావణాసురుడి తప్పుడు ప్రయత్నానికి అడ్డుపడతాడు. ఆత్మ లింగం పట్టుకుని లంకకి వెళుతోన్న దశకంఠుని బ్రాహ్మణ బాలుడిగా మారు వేషంతో మోసగిస్తాడు. అవసరమైతే చెడుని ఎదుర్కోటానికి కాస్త వక్ర మార్గంలో అయినా ప్రయాణించటం తప్పు కాదని సందేశం ఇస్తాడు.నిజానికి రావణాసురుడు శివుని మెప్పించి ఆత్మ లింగం ఇంటికి తీసుకుపోతుంటే మోసగించి వేరోక చోట ప్రతిష్ఠంచటం తప్పు.కాని,ఆత్మ లింగం తనకు దక్కితే రావణుడు ఎలా విజృంభిస్తాడో అందరికీ తెలిసిందే! అందుకే,చెడ్డవానికి మేలు జరగకుండా వుంచేందుకు తానేం చేయాలో అది చేస్తాడు విఘ్నేశుడు! చెడుపై పోరాటంలో ఆయనలోని ఈ లక్షణం మనమూ నేర్చుకోవాలి. మొత్తం మీద,గణపతి దేవుడిగా మన కోరికలు తీరుస్తాడన్నది ఎంత నిజమో... ఒక ప్రేరణగా తన వృత్తాంతంతో ఎన్నో మంచి లక్షణాలు నేర్పుతాడన్నదీ అంతే నిజం! అవి శివుడ్ని ఎదిరించిన ధైర్యం కావొచ్చు, స్కందుడ్ని ఓడించిన తెలివి కావొచ్చు, వ్యాసుడ్ని మెప్పించిన వేగం కావొచ్చు, రావణుడ్ని మోసగించిన సమయస్ఫూర్తి కావొచ్చు. మనకు నేర్చుకోవాలనే శ్రద్ధే వుండాలిగాని లంబోదరుడు బోధించే పాఠాలెన్నో!!... సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



ఏన్కూరు ,నేటి శుభోదయం:: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారి ఆర్ ఆశాలత ప్రజలను కోరారు. ఏన్కూరు మండల కేంద్రంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మెడికల్ సబ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.... ప్రతి పంచాయతీ సెక్రటరీ హెడ్ క్వార్ట ర్ లో ఉండాలని అదేవిధంగా ఫేషియల్ అటెండెన్స్ చేయాలని ఆదేశించారు. పంచాయతీలలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని బ్లీచింగ్ పౌడర్ ను చల్లి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. . ఈ కార్యక్రమంలో కల్లూరు డి ఎల్ పి ఓ జీవీఎస్ నారాయణ, గ్రామపంచాయతీ సెక్రటరీ రాంకీ, గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ గాంధీ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# కంకర ట్రాన్స్పోర్ట్ వాహనాలు తప్పనిసరిగా నగర పరిధిలో రోడ్ల మీద కంకర పడకుండా ట్రక్ లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలని, సరైన ఏర్పాట్లు చేసుకోవాలి అని గుంటూరు మున్సిపల్ కమిషనర్ పులి. శ్రీనివాసులు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: కంకర ట్రాన్స్పోర్ట్ వాహనాలు తప్పనిసరిగా నగర పరిధిలో రోడ్ల మీద కంకర పడకుండా ట్రక్ లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే రోడ్ల మీద పడిన రాళ్ల వలన వాహనాల రాకపోకలకు, పారిశుధ్య పనులకు తీవ్ర ఆటంకంగా ఉంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నల్లపాడు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎన్జీఓ కాలనీ, ఏటి అగ్రహారం తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల కోసం కంకర, ఇసుక తరలించే వాహనాలు ట్రక్ లపై ఏవిధమైన కవర్ చేయకపోవడం వలన రోడ్ల మీద పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కనుక తప్పనిసరిగా ట్రక్ లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నల్లపాడులో పలు ప్రాంతాల్లో పర్యటించి, సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ప్రజలకు కార్యదర్శులు జవాబుదారీగా ఉండాలన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నూతన రోడ్లు లేదా డ్రైన్ల నిర్మాణాలు చేయాల్సి ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం కంకరగుంట ఆర్యూబి దగ్గర రైల్వే ట్రాక్ వైపు వ్యర్థాలు ఉండడం గమనించి సంబందిత శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసి, సదరు ప్రాంతంలో వ్యర్థాలు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మీ, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.





# తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న శాస్త్రవేత్తలపై విసి,రిజిస్ట్రార్ ల కక్షసాధింపు చర్యలకు నిరసన




రాజేంద్రనగర్,ఆగస్టు 26(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న శాస్త్రవేత్తలపై విసి,రిజిస్ట్రార్ ల కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ మధ్యాహ్నం12 గంటలకు వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు (టస)నల్ల బ్యాడ్జి లతో నిరసన వ్యక్తం చేశారు.వ్యవసాయ యూనివర్సిటీలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పై విసి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.ఉద్యోగుల విన్నపాలను పట్టించుకోకుండా కక్ష పూర్వకంగా ప్రశ్నించే గొంతులను నోక్కుతున్నారని శాస్త్రవేత్తలు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయలో ఆందోళన చేపట్టారు.అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

# స్థానికులతో ప్రాణహాని ఉంది..

## మీడియా సమావేశంలో ఒంటరి మహిళ ఆవేదన..




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగష్టు 26(నేటి శుభోదయ): ప్రహరీ గోడ విషయంలో స్థానికుల నుండి తనకు ప్రాణహాని ఉందని ఒంటరి మహిళ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.నిజామాబాద్ జిల్లాలోని డొంకేశ్వర్ మండలం జి జి నడుకుడ గ్రామానికి చెందిన మాడవేడి గోదావరి తన ఆవేదనను వెలిబుచ్చారు.గ్రామంలోని తన సొంత ఇంటికి సంబంధించి గ్రామపంచాయతీ అనుమతి ప్రకారం ప్రహరీ గోడను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.చుట్టుపక్కల అయితే ఈ గోడను నిర్మించుకోకుండా తమ చుట్టుపక్కల ఉండే కొమరం వెంకటి అతని భార్య నాగమణి,కొమురం లక్ష్మి,మగ్గిడి అలియాస్ బుర్కా రవి,జవ్వాజి రాజేశ్వర్ గౌడ్,జవ్వాజి శేఖర్ గౌడ్,బొంగోని రాజా గౌడ్,మగ్గిడి గంగుబాయిలపై చట్టరీత్యా పోలీసులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.ఇటీవల కాలంలో తన ఇంటి వద్దకు వచ్చి వారు గొడవలు చేస్తున్నారని,దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడుతున్నారని తనను హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె వాపోయారు.దీనిపై నందిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు మామూలు కేసుగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని గోదావరి ఆరోపించారు.పోలీస్ స్టేషన్లో కేసు నమోదైన తనను వేధించడం మన లేదని,వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వారి నుంచి తనకు ఎప్పటికైనా ప్రాణహాని ఉందని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి,జిల్లా పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

# గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇళ్ల నుండి వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి తీసుకోవాలని, నగర ప్రజలు కూడా వ్యర్థాలను వేరు చేసే ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: సోమవారం నెహ్రూ నగర్, ఆకులవారి తోట, అంకమ్మ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా ప్రజలు తమ ఇళ్లల్లోని వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసే ప్రజారోగ్య కార్మికులకు అందించాలన్నారు. కార్మికులు, కార్యదర్శులు కూడా ప్రజలకు వ్యర్థాల విభజన, హోం కంపోస్ట్ తయారీపై అవగాహన కల్గించాలన్నారు. నూతనంగా నిర్మాణాలు చేసే వారు నిర్దేశిత నిబందనలు పాటించాలని, నిర్మాణ సమయంలోనే పట్టణ ప్రణాళిక కార్యదర్శులు నిబందనలు పాటించని భవనాలకు నోటీసులు ఇచ్చి, నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించారు. జాతీయ రహదారి వెంబడి వ్యర్థాలు వేసేవారిపై నిఘా పెట్టి, అటువంటి వారిపై భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులకు తెలిపారు. పర్యటనలో డిఈఈ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో కొనసాగుతున్న తొమ్మిదవ రోజు పిజి పరీక్షలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: ఆగష్టు26(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీలో తొమ్మిదవ రోజు జరిగిన ఎం.ఏ/ఎం.కాం/ఎం.ఎస్సీ / ఎంబీఏ/ఎల్.ఎల్.బి /ఇంటగ్రేటెడ్ పీజీ కోర్సుల రెండవ,నాల్గవ సెమిస్టర్ పరీక్షలకు ఉదయం 2311 మంది విద్యార్థులకు గాను 2181 మంది విద్యార్థులు హాజరైనారు 130 మంది విద్యార్థులు గైరాజరు కాగా, ఉదయం జరిగిన బి.ఎడ్/ బి.పి ఎడ్ పరీక్షకు 93 మంది విద్యార్థులకు గాను 85 మంది విద్యార్థులు హాజరైనారని 08 మంది విద్యార్థులు గైరాజరైనారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు

## పొగాకు కొనుగోళ్లు ఆగకూడదు

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ




నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు జిల్లాలో రైతుల దగ్గర నుంచి పొగాకు కొనుగోలు ఆగకూడదని ఇందుకు సంబంధించి, ప్రభుత్వం తో పాటు ప్రతి ప్రైవేట్ కంపెనీలు కూడా రైతుల దగ్గర కొనుగోలు చేయాలని ఆదేశించారు. మంగళవారం ఆయన డి. ఆర్. సి హాల్ లో హెచ్. డి. బి. ఆర్. జి పొగాకు కొనుగోలు చేస్తున్న ప్రయివేట్ కంపినీలు, రైతులు మరియు రైతు సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి హెచ్. డి. బి. ఆర్. జి పొగాకు కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక పై చర్చించారు. జిల్లా లో సుమారు 3985 మంది రైతులు పొగాకు సాగు చేశారని, ఇందులో 3375 మంది రైతులు ప్రభుత్వానికి అమ్మడానికి సీఎం ఆప్ నందు నమోదు చేసుకున్నారని, ఇప్పటివరకు 1614 మంది రైతులకు కొనుగోలు కొరకు షెడ్యూల్ ఇవ్వగా 1063 మంది రైతుల దగ్గర ప్రభుత్వం ఏపీ మార్క్ఫెడ్ ద్వారా 2200 టన్నులు కొనుగోలు చేసిందని, అలాగే ప్రైవేటు కంపెనీలు కూడాజిల్లా లో సుమారుగా 3500 టన్నులు కొనుగోలు చేశాయని, ప్రభుత్వం జిల్లా కు కేటాయించిన 2800 టన్నులు పొగాకు కు సంబందించి ఇప్పటికే రైతులు కు షెడ్యూల్ ఇచ్చారు కావున,ఇప్పుడు రైతుల దగ్గర మిగిలిన పొగాకును ప్రైవేటు కాంపినీలు కొనడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి ఐత. నాగేశ్వరరావు మార్కెట్ జిల్లా మేనేజర్ తాటిగుట్ల. నరసింహా రెడ్డి గారు రైతులు, ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



## గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి

### అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్




మంథని, ఆగస్టు-26 (నేటి శుభోదయ): మంథని పట్టణంలోని రుషికా ఫంక్షన్ హాల్ లో మంథని సిఐ రాజు గౌడ్ ఆధ్వర్యంలో గణేశ్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... మండపం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. డీజే లకు అస్సలు అనుమతి లేదు . రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడొద్దన్నారు.మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలి.గణేష్ మండపాల వద్ద చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదు. వ్యక్తుల కదలికలు పోలీసులకు తెలియజేయాలి.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని ఏసీపీ హెచ్చరించారు. గణపతి మండప నిర్వాహకులు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, ఎమ్మార్వో కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఎస్ఐలు రమేష్, నరేష్ , మండప నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే నసీర్ వినాయకచవితి శుభాకాంక్షలు

### పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడంపై హర్షం



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వినాయకచవితి పండుగ వేడుకలు నిర్వహించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా వినాయకచవితి పందిళ్లకు ఉచితంగా విద్యుత్ అందించడం చరిత్రలో ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. పండుగ తొలి రోజు నుంచి నిమర్జనం వరకు ఎలాంటి విఘ్నాలు లేకుండా నిర్వహించుకోవాలని, ప్రతి ఒక్కరికీ గణనాథుని నిండు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

# ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### మహిళలు నైపుణ్యంతో లాభసాటి వ్యాపారాలను ప్రారంభించాలి

### వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణలు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం

### టేకులపల్లిలోని మహిళ ప్రాంగణం ను సందర్శించి, టైలరింగ్, కంప్యూటర్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ , డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రకియ విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి



కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం టేకులపల్లి లోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు పెరుగుతుందని అన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. వ్యవసాయ రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, సంవత్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలు దొరకడం లేదని, వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతూందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు. ప్రస్తుతం డ్రోన్ ద్వారా మందులు పిచ్చికారీ చేయడానికి ఎకరానికి 500 రూపాయల వసూలు చేస్తే మన జిల్లాలో సంవత్సరానికి 150 కోట్ల వరకు గరిష్టంగా వ్యాపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు



సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు. నానో యూరియా వాడకం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని, రాబోయే రోజుల్లో డ్రోన్ వినియోగం పెరుగుతుందని అన్నారు. టీవి, సెల్ ఫోన్ లాగా డ్రోన్ కూడా రాబోయే రోజుల్లో సర్వ సాధారణం అవుతుందని అన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్యత్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో లాభార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని, కష్టమర్లలో నమ్మకం కలిగించాలని, వ్యాపారం చేసే సమయంలో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని, ఆ దిశగా మన నైపుణ్యతను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, సిబ్బంది సరస్వతి, స్పందన, మల్లిక, విజయ్ కుమార్, సుధీర్, సుకన్య, మౌనిక, లాలయ్య, జయ, శారద, అనిత, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

## పార్కులు రోడ్లుల సమస్యలు పరిష్కరించాలని దేప భాస్కర్ రెడ్డిని కలిసిన నాయకులు

### అధికారులతో మాట్లాడిన దేప భాస్కర్ రెడ్డి

### రామకృష్ణాపురం డివిజన్ లోని పలు కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన కాలనీ సంక్షేమ సంఘం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ లోని పలు కాలనీ సమస్యల పరిష్కారానికై మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పార్కు, రోడ్ల సమస్యల పరిష్కారానికై సహకరించిన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. వెంటనే క్షేత్ర స్థాయిలో సమస్యను పరిశీలించి పరిష్కార దిశగా తగిన చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది.. వినాయక చవితి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణనాథుని ఆరాధించాలని నియోజకవర్గ ప్రజలందరిపై గణనాథుడి ఆశీస్సులు ఉండాలని, మీరు తలపెట్టే ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, భరద్వాజ్, రామారావు, సాయి, శ్యాంసుందర్, పెద్దవూర సైదులు,దుర్గాప్రసాద్, శ్రీనివాస్,విజయలక్ష్మి, సుజాత రెడ్డి, జగిని ఉమా మరియు తదితరులు పాల్గొన్నారు..

## కలెక్టర్,ఎమ్మెల్యేలు పాఠశాలను సందర్శించాలి

### జడ్పిహెచ్ఎస్ కాలూర్ స్కూలు స్థలాన్ని కబ్జాల నుండి కాపాడండి.

### దిపి డి ఎస్ యు డిమాండ్.




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగష్టు26(నేటి శుభోదయ): కబ్జాకు గురైన జడ్పిహెచ్ఎస్ కాలూరు స్కూలు స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కాలూరు జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ముందు విద్యార్థులతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ కాలూరు హైస్కూల్ స్థలం మూడు ఎకరాల 18 గుంటలు ఉన్నదన్నారు.గత ప్రభుత్వ హయాంలో నాటి అధికార పార్టీ నేతలు సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన స్కూలు స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించారన్నారు.గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు,పీ.డీ.ఎస్.యూ పోరాటంతో కబ్జాను నివారించడం జరిగిందన్నారు.ప్రస్తుతం ముస్కే సంతోష్ అనే వ్యక్తి పాఠశాల స్కూలు స్థలాన్ని కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్నాడన్నారు.ఈ విషయమై ఎమ్మెల్యే,కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ లకు ఫిర్యాదు చేశామన్నారు.అందరూ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారని,కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కై,కబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే,కలెక్టర్,మున్సిపల్ కమిషనర్లు చెప్పినా టౌన్ ప్లానింగ్ అధికారులు వారి సూచనలను బేఖాతరు చేస్తున్నారన్నారు.సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్,రూరల్ ఎమ్మెల్యేలు పాఠశాలని సందర్శించి,కబ్జాను నివారించాలన్నారు.లేనిచో ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు సృజన్,నసీర్, సాయికుమార్,వినోద్, అలేఖ్య,వైష్ణవి,మనితేజ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం! పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### మట్టి వినాయక ప్రతిమలు, పోస్టర్లను ఆవిష్కరించిన గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ హితం కోసం మట్టి వినాయకుని ప్రతిమలు,అవగాహన పోస్టర్లను గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ , నగర పాలక సంస్థ 18వ డివిజన్ కార్పోరేటర్ నిమ్మల వెంకట రమణ , జనసేన పార్టీ గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ నానాటికీ పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అందుకు తగ్గట్టుగా మట్టి వినాయకుని ప్రతిమలను తమ పూజలలో వినియోగించాలని వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. నిమ్మల వెంకట రమణ మాట్లాడుతూ వాయి కాలుష్యం కోరల్లో చిక్కుకోకుండా ఉండేందుకు గుంటూరు నగర ప్రజలలో చైతన్యం నింపుతూ ప్రతీ ఏడాది మట్టి గణపతి బొమ్మలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఉప్పు వెంకట రత్తయ్య మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాల వల్ల వాతావరణం పై తీవ్రమైన ప్రభావం పడి తద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని వాటిని రూపుమాపేందుకు మట్టితో చేసిన గణపతి లను పంపిణీ చేయడం ఎంతో శుభదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగోపుల జయదీప్, మేకా విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం గద్దె దిగాలి

### సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ డిమాండ్ చేశారు.

### రైతాంగానికి అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 26: మంగళవారం యాచారం మండల కేంద్రంలో రైతాంగానికి అవసరమైన యూరియాను అందించి పంట పొలాలను రక్షించాలని సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి అలంపల్లి నర్సింహ్ అన్నారు ఈరోజు యాచారం మండల ఏవో రఘునాథ్ తో మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా నర్సింహ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కావలసినంత యూరియా సరఫరా చేయక వివక్ష చూపుతోందని, నెలరోజులుగా నాట్లు వేసిన రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాచారంమండలం,సొసైటీలు ,ప్రైవేటుషాపులకు 900 మేట్రిక్ టన్నులు యూరియా అవసరం అన్నారు ఇప్పటికి 20 లారీలు మాత్రమే వచ్చాయని ఇంకా 25 లారీలు రావాలని అధికారులు తెలిపారు,మార్కెట్లో యూరియా బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు విక్రయమవుతోందనిఆరోపించారు పైగా రైతులను పురుగు మందులు బలవంతంగా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరుమళ్ళ అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, రైతులు మేతుకు పల్లి రాములు, బోడ కృష్ణ,పోలే సత్యనారాయణ వెంకన్న ఎల్లయ్య జంగయ్య క భూపాలు నరసింహ రాములు బొడ జంగయ్య ,సత్తయ్య రామచెంద్రి , రాంరెడ్డి,తదితరులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4న చలో డిచ్పల్లి

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాటిపల్లి గ్రామంలో కరపత్రాలు ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్: ఆగష్టు26(నేటి శుభోదయ): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సిరికొండ మండలం తాటిపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు ముట్టల దీపక్ అధ్యక్షతన గ్రామంలోని వికలాంగుల చేయూత పింఛన్ దారుల వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికుల సభ నిర్వహించడం జరిగింది. సెప్టెంబర్ నాలుగో తారీఖు గురువారం నాడు చలో డిచ్పల్లి ప్రోగ్రాం విజయవంతం చేయుటకై కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.అనంతరం డప్పు నర్సయ్య మాట్లాడుతూ వృద్ధులు వితంతులు బీడీ పింఛన్ ఒంటరి మహిళలు అందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫించన్ లు అమలు చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యాదసి రాములు సంగెం కిష్టయ్య మండలం నాయకులు దాసరపు చలపతి భాస్కర్ బొల్లం రాజు పొన్నం దేవయ్య మాంధల లక్ష్మి రాజయ్య టి రాజేందర్ దొబ్బల భూమయ్య ఇండ్ల సాగర్ కనకట్ల అరుణ్ మాలవత్ షీలా బాయ్ నీలకంఠం రాజవ్వ గ్రామస్థులు పాల్గొన్నారు

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## డ్రోన్ స్ప్రేయింగ్ అవగాహన కార్యక్రమం

### నేదునూరు గ్రామంలో..డ్రోన్ తో నానో ఎరువుల పిచికారీ చేయడం జరిగింది



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:): రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందకూరు మండలం, నేదునూరు గ్రామంలో డ్రోన్ స్ప్రేయింగ్ అవగాహన కార్యక్రమం తో పాటు డ్రోన్ తో నానో ఎరువుల పిచికారీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం కందుకూరు మండలం వ్యవసాయ అధికారిని వై. లావణ్య మరియు సీఆర్ఐడిఏ (సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్),



కేవీకే రంగారెడ్డి ఆధ్వర్యం లో జరిగింది సంయుక్తంగా రైతులలో డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నిర్వహించాయి. రైతులకు డ్రోన్ స్ప్రేయింగ్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా సమానంగా ఎరువులు/పెస్టిసైడ్లు పడడం,తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం కవర్ చేయడం,శ్రమ తగ్గడం, రసాయనాల ప్రభావం నుండి భద్రత,ఉత్పాదకత పెరుగుదల, ఖర్చులు తగ్గించడం వంటి ప్రయోజనాలు వివరించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరయ్యారు:డా. చంద్రకాంత్ ఎం.హెచ్, హెడ్ కేవీకే , డా. ఎస్. విజయ్‌కుమార్ వ్యవసాయ ఇంజనీరింగ్) డా. టి.వి.రావు, ప్రధాన శాస్త్రవేత్త, క్రీడా డా. భార్గవి, శాస్త్రవేత్త (అగ్రానమీ) డా. గౌతమ్ వీర్ చౌహాన్, ఎస్ఎమ్ఎస్ (అగ్రానమీ) జి. రాజు, టెక్నికల్ ఆఫీసర్ వ్యవసాయ అధికారులు వై. లావణ్య , కందకూరు మండలం అదేవిధంగా యువ ప్రొఫెషనల్స్ డి. సునీత్ మరియు డి. సాయికుమార్ కూడా ఈ అవగాహన కార్యక్రమంలో సక్రియంగా పాల్గొన్నారు. మొత్తం 7 మంది రైతుల్లో 4 మంది మొక్కజొన్న పంట రైతులు, 3 మంది వరి పంట రైతుల వద్ద పిచికారీ చేయడం జరిగింది."స్థానిక రైతులు మల్లేశ్, మత్యాస్ రెడ్డి, అంజయ్య, సామ్యూల్ రెడ్డి 30 మంది రైతులు హాజరయ్యారు. తదితరులు ప్రత్యక్ష ప్రదర్శనలో పాల్గొని ప్రయోజనాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక సాంకేతికత ఆధారిత వ్యవసాయ పద్ధతులు అవలంబించడం రైతుల ఉత్పాదకత పెంచడంతో పాటు, ఖర్చులను తగ్గించడంలో కీలకమని సందేశం ఇవ్వబడింది. కార్యక్రమంలో భాగంగా వరి మరియు మక్కజొన్న పొలాలలో ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించబడింది.

## కౌశిక్ కిరాణం పేరుతో కబ్జాకు గురైన డ్రైన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల ఏడోవ డివిజన్లలో యదేచ్ఛగా డ్రైన్ ను ఆక్రమించిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. డివిజన్లలో గల టేకులపల్లి నర్సరీ సెంటర్ వద్ద కూడలిలో రెండు వైపులా రోడ్డు ఉంటుంది, ఆ జంక్షన్లో కౌశిక్ కిరాణం చిన్న స్థలంలో రేకుల షెడ్డు వేసి దాని చుట్టూ ఉన్న మురికి కాలువ పైన కూడా కట్టుబడి కట్టి జాలితో మరొక రూమ్ తయారు చేసి ఆ నీరు ఎటు వెళ్లకుండా నిలువ ఉంటుంది , ఇప్పుడు అసలే సీజనల్ వ్యాధులు వచ్చే క్రమంలో అక్కడున్న స్థానికులు అందరికీ సీజనల్ వ్యాధులు దోమల వల్ల వస్తున్నాయని తెలిసి కూడా పట్టించుకోకుండా వదిలేశారు. ఇదే సమయంలో అక్కడికి వచ్చి పోయే స్కూల్ బస్సులు తిరిగేందుకు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు ఇందిరానగర్ రోడ్డు నుండి టేకులపల్లి ఊరు మీదుగా డబల్ బెడ్ నివాసం ఉండే జన సమూహం 24 గంటలు తిరుగుతుంటే ఆ కూడలిలో చాలా ఇబ్బందిగా మారింది. వెంటనే ఆ రేకుల షెడ్యూల్ తొలగించి ఆ రోడ్డుకు అడ్డుగా ఉన్న జాలీలను తొలగించి మురికి కాలువను సాఫీగా నడిచే విధంగా చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## ట్రాలీ (కంటైనర్)-బొలెరో ఢీకొనడంతో తప్పిన పెను ప్రమాదం



తిరుమలాయపాలెం మండలం: ఆగస్టు 26 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం: ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై మాదిరిపురం గ్రామ సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్ వైపు వెళ్తున్న ట్రాలీ (కంటైనర్) ఖమ్మం వైపు వస్తున్న బొలెరో (TS 25 T 6551)ను ఎదురెదురుగా ఢీకొనడంతో బొలెరో ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. బొలెరోలో కొత్త టు-వీలర్ టైర్లు లోడింగ్ చేసి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ట్రాలీ డ్రైవర్ ఉప్పుతల నాగేశ్వరరావు (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం రుద్రంపూర్ నివాసి) స్వల్ప గాయాలు కాగా. అతన్ని 108 అంబులెన్స్ సాయంతో ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బొలెరో డ్రైవర్ వినయ్ (ఖమ్మం ఎక్స్‌రోడ్ నివాసి) ఎలాంటి గాయాలు కాలేదు. ఢీకొనడంతో ట్రాలీ (కంటైనర్)అదుపుతప్పి రహదారి పక్కనున్న వేపచెట్టును ఢీకొని అక్కడే ఆగిపోయింది. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు లేకపోవడం వల్ల ప్రాణ నష్టం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే తిరుమలాయపాలెం. పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎల్ వెంకటేశ్వర్లు, వీరస్వామి, ప్రసాద్, సిబ్బంది కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాలను రహదారి పక్కకు తరలించి ట్రాఫిక్ పునరుద్ధరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## రోడు ఇలా ప్రయాణం.. ఎలా..?

### జంగిల్ క్లియరెన్స్‌ఐనా చేయండి....! - రోడైనా మూసేయ్యండి.



నేలకొండపల్లి, ఆగస్టు 26: **(నేటి శుభోదయ)**:అది రెండు రాష్ట్రాలను కలిపే రోడ్డు.. నిత్యం వందలాది మంది ఆ రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి రోడ్డు నేడు పిచ్చి చెట్లు తో రహదారి కనిపించకుండా... ప్రమాదాలకు నిలయంగా మారింది.. దీంతో పరిసర గ్రామాల ప్రజలు రోడ్డెక్కి నిరసన తెలియజేసారు. రోడ్డు ఇలా ఉంటే ఎలా ప్రయాణం చేయాలని ప్రశ్నిస్తున్నారు. జంగిల్ క్లియరెన్స్ చేపించండి... లేదా రోడ్డైనా మూసేయ్యాలని వారు డిమాండ్ చేశారు.. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం-చెరువుమాధారం గ్రామాల మధ్య రహదారి కి ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగి రహదారి కనిపించటం లేదు. దీంతో వాహనాలు డీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారి ద్వారా రాయగూడెం, కొంగర, కట్టుకాచారాం, అప్పలనరసింహాపురం గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారిలో ఇరువైపులా పెరిగిన చెట్లు ను వెంటనే తొలిగించాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పటించుకోలేదని ఆయా గ్రామసులు వాపోతున్నారు. మంగళవారం రహదారి వద్ద స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెట్లు ను తొలిగించకపోతే... కనీసం రహదారి ని మూసివేయాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, బోయిన బలరాం, తీగ రమణయ్య, బోయిన వేణు, ప్రధానపు నాగయ్య, తీగ వెంకటేష్, శీలం వెంకటనర్సయ్య..ప్రసాద్. రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పునరాలోచన చేయాలి

### పోరాటాలతోనే సమస్యకు పరిష్కారం
### వివక్షతకు తెరదించండి
### ఐజేయు నగర సమావేశంలో
### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారని అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై పునరాలోచన చేయాలని, బ్యూరోక్రసి చట్టసభల ప్రతినిధులతో జర్నలిస్టులను సరిపోల్చటం సరికాదనీ సమస్యకు పరిష్కారం పోరాటాలతోనే సాధ్యమవుతుందని ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం నగర కమిటీ సమావేశం మంగళవారం స్థానిక జడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. యూనియన్ నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామ్ నారాయణ మాట్లాడుతూ మీడియా రంగంలో వచ్చిన మార్పులు కొన్నింటిని హవ్వానిస్తూనే జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, కనీస వేతన అమలు తదితర విషయాలపై యూనియన్ నేతత్వంలో ఆందోళనలు చేపట్టక తప్పదన్నారు. నివాస స్థలాల పట్ల పాలకులు సరైన రీతిలో స్పందించడం లేదని పంపిణీ చేసే అవకాశం ఉన్న చోట కూడా మోకాలు అడ్డున్నారన్నారనీ, నివాస స్థలాల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు సంబంధించి విద్య, వైద్యానికి సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని హెల్త్ కార్డులు పనిచేయక జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో క్యాష్ లెస్ వైద్యం అందించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేస్తున్నారని అన్నారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై స్పందించాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని అందుకు సిద్ధం కావాలని రామ్ నారాయణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం వేణుగోపాలరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, నర్వనేని వెంకట్రావు, జిల్లా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్ రావు, మహేందర్, స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు. జిల్లా కోశాధికారి జనతా శివానందనగర కార్యదర్శి జనార్ధన చారి, కోశాధికారి ఏలూరి వేణుగోపాలరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నామా పురుషోత్తం, శ్రీనివాసరావు, కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి పుసులూరి సత్యనారాయణ, అప్పారావు, ఖమ్మం టీవీ శ్రీనివాస్, రజిని కుమార్ రెడ్డి, మేడి రమేషు, ఉదయ్ భాస్కర్, సింగం జనార్ధన్, రవి, భాను, ప్రకాష్, నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి

### ఉద్యమకారుల హక్కుల సాధన కోసం మరో ఉద్యమం తప్పదు.
### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి.



నేలకొండపల్లి, ఆగస్టు 26**(నేటి శుభోదయ)**: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. మండలం లోని కొత్తకొత్తూరు లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరవీరులైయ్యారని అన్నారు. వారి జ్ఞాపకాలుగా 100 ఎకరాలలో స్మృతి వనం ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు ఇంటిని మంజూరు చేయాలని కోరారు. ఉద్యమకారులకు పెన్షన్. ఆరోగ్య కార్డులు, బస్ లిపాసులు అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల . ముందు గానే హామీలు అమలు చేయాలని కోరారు. రాహుల్, ఖర్గే, సీఎం, మంత్రులను కలిసి తమ న్యాయమైన డిమాండ్ల ను అసెంబ్లీలో ప్రకటించాలని కోరారు. ఉద్యమకారుల హక్కుల సాధన కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దశల వారీ పోరాటాలు చేసేందుకు జేఏసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో కమిటిలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తులాజారెడ్డి, ఉపాధ్యాక్షుడు బీ. మోహన్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు, వడ్డె జగన్, కృష్ణమూర్తి, వి. బాబు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్యం పై దృష్టి సారించండి



నేలకొండపల్లి, ఆగస్టు 26**(నేటి శుభోదయ)**: గ్రామాలలో పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధికారులను కోరారు. మండలం లోని చెరువుమాధారం లో మంగళవారం పారిశుద్ధ్యం ను పరిశీలించారు. అధ్వానంగా ఉన్నా డ్రైయినేజీలను, పేరుకపోయిన చెత్తచెదారం ను పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.' అనంతరం స్థానిక పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పారిశుద్ధ్యం లోపించటం వలన ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. ఏ' వీధి చూసిన ఏముంది గర్వకారణం అన్నట్లు గా వీధులన్ని కంపు కొడుతున్నాయని అన్నారు. గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జీ గెల్లా నాగసాయి. మండల ప్రదాన కార్యదరి మల్లేబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల ఉపాధ్యాక్షుడు కొండా హర్షవర్ధన్, అల్లి భూలక్ష్మి, పురాణం దివాకర్, కళ్యాణం నాగేశ్వరరావు, కందరబోయిన వెంకటరమణ, లక్ష్మినారాయణ, బానోత్ శ్రీను, గెల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఐక్యతకు ప్రతీక గణపతి నవరాత్రి వేడుకలు

### ఈ వినాయక చవితితో అభివృద్ధి విఘ్నాలన్నీ తొలగిపోవాలి: జీవీ
### వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**(నేటి శుభోదయ)**: ఆధ్యాత్మికంగానే కాక సామాజిక ఐక్యతకు ప్రతీకగా గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ శుభ సందర్భంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ.. ప్రజలంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినుకొండ నియోజకవర్గం, పల్నాడుతో పాటు రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసిన చీఫ్ విప్ జీవీ.. రాష్ట్రంలో మొదటిసారిగా వినాయక మండపాలకు ఉచితవిద్యుత్ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, అందుకు చొరవ చూపిన మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విఘ్నాలను అధిగమిస్తూ, సుభిక్షంగా ముందుకు దూసుకుపోవాలన్నదే తన కోరికగా తెలిపారు. బొజ్జ గణపయ్య చల్లని ఆశీస్సుల్లో రాష్ట్రంలోని అన్ని రంగాలు.. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, ఆరోగ్య, క్రీడలు, సాంస్కృతికపరంగా అన్నింటా ముందుకు నడిపిస్తాయన్నారు.

## మదర్ తెరిసా జాతీయ పురస్కారం అందుకున్న
## మదర్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ బి.దేవలక్ష్మి



నేటి శుభోదయ, విజయవాడ: మదర్ తెరిసా ఎడ్యుకేషనల్ సొసైటీ 17వ వార్షికోత్సవం పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం సి ఆర్ సి ఫంక్షన్ హాల్ లో సొసైటీ చైర్మన్ దిడ్ల కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ వన్ టౌన్ రాజేష్ శర్మ నగర్ 40 రోడ్డు డివిజన్ కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త మదర్ కేర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు బి.దేవలక్ష్మి అనాధ బాలికలను, పేద బాలికలను, వృద్ధులను వితంతువులను నిరాధారణకు గురైన మహిళలను నిస్సాహాయ నడిరోడ్డుపై జీవనం సాగిస్తున్న అనాధలను అక్కున చేర్చుకుని ఆశ్రమాల్లో చేర్పించడం, రోడ్లపై భిక్షాటన చేస్తున్న బాల బాలికలను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆర్డర్ ద్వారా చిల్డ్రన్ హోమ్ లకు అప్పగించడం. అన్నదానం, ఉచిత మెగా వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం. పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం లాంటి అనేక సేవా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను గుర్తించి బి. దేవలక్ష్మికి అత్యంత ప్రతిష్టాత్మకమైన మదర్ తెరిసా ఉత్తమ ప్రేరణ జాతీయ అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు . అవార్డు అందుకున్న మదర్ కేర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు బో. దేవలక్ష్మి మాట్లాడుతూ నేను చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు గుర్తించి మదర్ తెరిసా ప్రేరణ ఉత్తమ జాతీయ అవార్డు అందించినందుకు మదర్ తెరిసా ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వడియార్, సిఆర్సి రూపకర్త విక్టరీ వెంకటరామిరెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ అక్షర వికాసం మార్గదర్శి కార్యక్రమం విజయవంతం



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 26: మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామ పరిధిలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ జిహెచ్ఎం గిరిధర్ ఆధ్వర్యంలో జరిగిన ఉల్లాస్ అక్షరవికాసం మార్గదర్శిని కార్యక్రమం విజయవంతం అయింది.ఉల్లాస్ వయోజన విద్య యొక్క లక్ష్యాలు పాఠశాల విద్యావకాశం పొందని 15 సంవత్సరాలు ఆ పై బడిన నిరక్షారస్యులను అక్షరాస్యులుగా చేయడం.కార్యక్రమంలో జిహెచ్ఎం గిరిధర్,పి ఎస్ హెచ్ ఎం,మోహన్ , ఆర్.పి శ్రీకాంత్,సి ఆర్ పి గిరీష్, పెరెంట్స్ కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్, డి ఆర్ పి యాదయ్ ,శివ,వివో పి జ్యోతి, జహీర్, వాలంటీర్లు పాల్గొన్నారు.



## పాఠశాలను సందర్శించిన
## కొండా విశ్వేశ్వర్ రెడ్డి-అందెల శ్రీరాములు యాదవ్

### విద్యా భారతి విజ్ఞాన కేంద్ర పాఠశాలను సందర్శించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు శ్రీరాములు అందెల
### విలువలతో కూడిన విద్యాలయాలుగా సరస్వతి శిశు మందిరాలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్ర సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భావిభారత పౌరులకు విద్యతో పాటు.. సమగ్రవికాసాన్ని బోధించే పాఠశాలలు శ్రీ సరస్వతీ శిశుమందిరాలు అని...కేవలం చదువుకే పరిమితం కాకుండా.. ఒక వ్యక్తిగా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని బోధిస్తున్నాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీర కర్ణ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, కుండే వెంకటేష్, తోట అరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా ప్రజలందరికీ, పోలీస్ కుటుంబ సభ్యులకు,మీడియా ప్రతినిధులకు వినాయక చవితి పర్వదిన హృదయపూర్వక శుభాకాంక్షలు - ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఐపీఎస్



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని" ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా, స్నేహసౌహార్దంతో, ఆనందంగా నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఇండోర్ పర్యటనలో నేర్చుకున్న అభివృద్ధి విధానాలను ఖమ్మంలో అమలు చేస్తాం

### ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు ఇండోర్ స్టడీ టూర్ పై విలేకరుల సమావేశాన్ని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, ఉప మేయర్ ఫాతిమా జోహార లు నిర్వహించారు. ఇండోర్ నగరానికి చేసిన స్టడీ టూర్‌లో అనేక విలువైన అనుభవాలను సొంతం చేసుకున్నాం అని చెప్పారు. ఇండోర్ నగరం వరుసగా దేశంలోనే శుభ్రమైన నగరంగా అవార్డులు పొందింది. ఆ విజయానికి కారణం వారి క్రమశిక్షణ, పారిశుద్ధ్యంపై ప్రజల్లో పెంచిన అవగాహన, ఆధునిక సాంకేతికతను వినియోగించి తీసుకున్న చర్యలు గురించి వివరించారు. అక్కడ మేము గమనించిన ముఖ్యమైన అంశాలు వ్యర్థాలను వేరు చేయడం, ప్రతి ఇంటి దగ్గర నుండి కచ్చితంగా అమలు చేయడం రీసైక్లింగ్ ద్వారా వ్యర్థాలను వనరులుగా మలచడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి శుభ్రతను ఒక ఉద్యమంగా తీర్చిదిద్దడం, గ్రీన్ ఎనర్జీ వినియోగం, సాంకేతిక పద్ధతులను, వెహికల్ ట్రాకింగ్ కంట్రోల్ రూమ్ వినియోగించడం ఇవి అన్నీ మన ఖమ్మం నగరానికి కూడా చాలా అవసరమైనవి అని చెప్పారు. అందుకే, ఖమ్మం కార్పొరేషన్ ఈ అనుభవాలను ఇక్కడ అమలు చేసే దిశగా త్వరలోనే మన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభిస్తున్నాం అని తెలిపారు. త్వరలో మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎన్జీవోస్ కూడా ముందుకు వస్తే వారి భాగస్వామ్యం తో ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపడతాము. మన ఖమ్మం ప్రజల సహకారం ఉంటే, ఖచ్చితంగా మన నగరాన్ని ఇండోర్ మాదిరిగా శుభ్రతలో పచ్చదనంలో, స్మార్ట్ సిటీ అభివృద్ధిలో ముందంజలో నిలపగలమని నమ్మకం ఉందన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మట్టి విగ్రహాలని ఆరాదించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ సమావేశంలో వారితోపాటు 49, 3 వ డివిజన్ల కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మలీదు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు.. సమతా ప్రకాష్

### కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ సందర్భంగా.. నియోజకవర్గం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఎలాంటి పూజా కార్యక్రమాలు మొదలుపెట్టిన ఆ యొక్క గణనాథుని ఆశీస్సులు మొట్టమొదటిగా తీసుకొని కార్యక్రమాలు మొదలు పెట్టుకుంటాం కాబట్టి అలాగే ప్రతి ఒక్కరు కూడా మట్టి వినాయకులను పెట్టవలసిందిగా కోరారు.. పర్యావరణం కాపాడడం మన అందరి బాధ్యత అని తెలియజేస్తూ.. ఆ గణనాథుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరి పైన ఉండాలని సమతా ప్రకాష్ తెలియజేశారు

## ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్ - కమిషనర్ ఆఫ్ పోలీస్,నిజామాబాద్ వారి ముందు 28 మందిని బైండోవర్ చేయడం జరిగింది




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగష్టు 26(నేటి శుభోదయ): నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం లో మంగళవారం రోజున,గణేష్ విగ్రహాల నిమజ్జనం,మిలాద్-ఉల్-నబి, దుర్గామాత ఉత్సవల సందర్భంగా పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్,ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్ -కమిషనర్ ఆఫ్ పోలీస్, నిజామాబాద్‌లిఆదేశాల ప్రకారం,డీజే ఆపరేటర్లు,డీజే యజమానులు,ట్రబుల్ మాంగర్స్, నిజామాబాద్ డివిజన్,ఆర్మూర్ డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ల లలో గతంలో నమోదైన కేసులలోని నిందితులను వచ్చే (6) నెలల పాటు సత్ప్రవర్తన ను కొనసాగించుటకు,డీజే యజమానులకు రూ.2 లక్షలు,ట్రబుల్ మాంగర్స్ కు 1 లక్ష,డీజే ఆపరేటర్లకు రూ.50,000/- స్వంత పూచీకత్తు పై పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్., ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్ %ర% కమిషనర్ ఆఫ్ పోలీస్, నిజామాబాద్ ముందు బైండోవర్ చేయబడ్డారు.పై పూచీకత్తు కాలంలో మళ్ళీ నేరాలు చేసినట్లు అయితే పూచీకత్తు ఇచ్చిన రూపాయలను జప్తు చేయబడును లేని యెడల జైలు శిక్ష విధించబడును.



### ప్రతివాదుల యొక్క వివరాలు

1) నిజామాబాద్ ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ - 04, 2) నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ - 02 3) ఆర్మూర్ పోలీస్ స్టేషన్ - 05, 4) నందిపేట్ పోలీస్ స్టేషన్ -06 5) నిజామాబాద్ ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్లో - 01, 6) కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ - 01 7) నిజామాబాద్ నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్లో - 09 మొత్తం 07 పోలీస్ స్టేషన్ల పరిధిలో 28 మందిని బైండోవర్ చేయనైనది.

## గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం...

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ




మంథని /పెద్దపల్లి, ఆగస్టు -26 (నేటిశుభోదయ): గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ... మన పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 32 స్కానింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్, ఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ,, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమా రెడ్ క్రాస్ సొసైటీఅధ్యక్షులు కే రాజగోపాల్, డెమో వెంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# "వాణిజ్య" పన్నుల శాఖలో అవినీతి తిమింగలం

### ఖమ్మం జిల్లాను కుదిపేస్తున్న అక్రమ అవినీతి పెత్తనం

### జిఎస్ టి అధికారి వసూళ్ల దందాకు అంతే లేదా

### అవినీతి ఒక్కడి చేతిలో ఉంటే, ఊరంతా ఊడ్చేస్తుంది



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, ఒకప్పుడు వ్యాపార సౌలభ్యం తో సందడి చేసే ఈ భూమి, ఇప్పుడు ఒక అవినీతి అధికారి చేతిలో బందీగా మారింది. ఖమ్మం వాణిజ్య పన్నుల శాఖలో ఓ జీఎస్టీ, డిప్యూటీ ఎస్ టి ఓ గా విధులు నిర్వహిస్తున్న ఈ అధికారి, నిర్మల్ సర్కిల్ నుండి డిప్యూటేషన్‌పై ఖమ్మం సర్కిల్-3కు వచ్చి, వసూళ్ల దందాలో రారాజుగా వెలిగిపోతున్నాడు. "అధికారం అవినీతితో కలిస్తే, సమాజం అగాధంలోకి జారుతుంది" అనే సూక్తి ఈ అధికారి తీరుకు సరిగ్గా సరిపోతుంది. రిజిస్ట్రేషన్ సెక్షన్ బాధ్యుడిగా, వాహన తనిఖీల పేరుతో ఈ అధికారి చేస్తున్న వసూళ్లు ఖమ్మం వ్యాపారులను వణికిస్తున్నాయి. జి ఎస్టీ న్యూ రిజిస్ట్రేషన్‌లలో ఇష్టానుసారంగా లంచాలు డిమాండ్ చేస్తూ, డీలర్లను బెదిరిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడు. "లంచం తీసుకునే చేయి, దేశాన్ని దోచే కత్తి" అన్నట్లు, ఈ అధికారి వసూళ్ల వేట ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కత్తిలాంటిది. గత కొన్ని వారాలుగా బాధిత వ్యాపారులు, డీలర్ల నుండి ఈ అధికారి వేధింపులపై ఫిర్యాదులు గుండెలు పిండేలా ఉన్నాయి. అవినీతి నిఘా విభాగం (ఏసిబి) ఈ అధికారి తీరుపై కన్నేసినా, ఆగష్టు అయదున, 2025 రాత్రి నుండి ఆగష్టు ఆరున, 2025 వరకు నిఘా అధికారులు చేరుకునేలోపు, ఈ "వసూళ్ల వీరుడు" చీమలా చీకట్లో చేజారిపోయాడు. "అవినీతి దొంగలు ఎప్పుడూ చీకటిలోనే పరిగెత్తుతారు" అనే సూక్తి ఈ సంఘటనకు సరిగ్గా సరిపోతుంది. ఈ అధికారి పెద్దల అండదండలతో ఇంత ధైర్యంగా పై అధికారి ఆదేశాల మేరకే వసూళు చేస్తున్నాడని, ఆ అండదండలే ఇతన్ని కాపాడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఖమ్మం జిల్లా వ్యాపారులు, సామాన్య ప్రజలు ఈ అవినీతి అధికారి చేతిలో చిక్కుకుని నలిగిపోతున్నారు. "అవినీతి అనేది దేశ రక్తనాళాలను ఆపేసే విషం" అని మన పూర్వీకులు హెచ్చరించారు. ఈ అధికారి వసూళ్ల దందా ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థను గుండెల్లో గునపంలా గుచ్చుతోంది. ప్రభుత్వం వెంటనే ఈ అవినీతి అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఈ వసూళ్ల వేట జిల్లాను మరింత కుదిపేస్తుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవినీతి నిరోధక విభాగం ఈ కేసును లోతుగా దర్యాప్తు చేసి, ఈ అవినీతి రాక్షసుడిని కటకటాల వెనక్కి నెట్టాలని ఖమ్మం జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# యూరియా.. ఏదయా!

### సొసైటీలు, షాపుల వద్ద రైతుల పడిగాపులు

### బ్లాక్ మార్కెట్లో ఒక్కో బస్తా రూ 400 పైమాటే

### లబోదిబోమంటున్న రైతాంగం

### పోలీస్ బందోబస్తు నడుమ యూరియా పంపిణీ




నేలకొండపల్లి, ఆగస్టు 26.**(నేటి శుభోదయ):** జిల్లాలో రైతాంగాన్ని యూరియా కొరత వేధిస్తోంది.. నేటికీ సక్రమంగా సరఫరా కాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. నేలకొండపల్లి, కూసుమంచి, ముదిగొండ, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ తదితర మండలాల్లో యూరియా కొరత అధికంగా ఉంది. మరో వైపు అధికారులు చూస్తే ఎక్కడా కొరతలేదని చెబుతున్నారు. రైతాంగం మాత్రం యూరియా కోసం సొసైటీలు, ఎరువుల దుకాణాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయినా లాభం ఉండడం లేదు. అసలే పంట కాలం. వరిసాగు చేసి ఇప్పటికే సుమారు నెల దాటింది. రెండోసారి యూరియా వేయాల్సి ఉంటుంది. యూరియా దొరక్క రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు ఎరువులు అందక బయట ప్రాంతాలకు పరు గులు పెడుతున్నారు. బ్లాక్ మార్కెట్ లో రూ 400 నుంచి రూ 450 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. సొసైటీలు, ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. రెండు, మూడు రోజులు కాళ్లరిగేలా తిరిగినా ఒక బస్తా కూడా లభించడంలేదని రైతులు వాపో తున్నారు. రైతులు సొసైటీలు, ఎరువుల దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు. పోలీస్ బందోబస్తు నడుమ అధికారులు యూరియా పంపిణీ చేస్తున్నారు. గంటల తరబడి లైన్‌లో నిలబడిన కొంత మంది రైతులకు ఒక బస్తా యూరియా లభించగా, మరి కొంత మందికి ఆ భాగ్యం కూడా కలగక నిరాశతో వెనుదిరుగుతున్నారు. పదులు సంఖ్యలో అవసరమైన యూరియా బస్తాలు ఒకటో రెండో ఇచ్చి సరి పెట్టుకోమంటే ఎలా గంటూ రైతాంగం ప్రశ్నిస్తున్నారు ఒకవైపు అన్నదాత లకు ఎక్కడా ఎరువుల కొరత ఉండకూడదని ప్రభుత్వం పదేపదే అధికారులకు సూచిస్తున్న ప్పటికీ ఫలితం ఉండడంలేదు. 10 ఎకరాలు సాగు చేసే రైతుకు ఒక బస్తా ఇస్తుండడంతో ఏం చేయాలో తోచక ఆందోళన వ్యక్తం చెందు తున్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా మాకేంటి ఈ తిప్పలు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

### యూరియా దొరకడం లేదు

యూరియా అందక ఇబ్బందులకు గురవుతున్నాం. ప్రస్తుతం పంటకు యూరియా వేయడం చాలా అవసరం.నేను 15 ఎకరాలు వ్యవసాయం చేస్తుంటే.. ఒక్క బస్తానే ఇస్తున్నారు. ఇలాగైతే వ్యవసాయం కష్టమవుతుంది.

చల్లా నాగరాజు,రైతు, భైరవునిపల్లి

### ఒక బస్తా ఇస్తుంటే ఎలా?

నేను 10 ఎకరాలు వ్యవసాయం చేస్తున్నా. అవసరానికి సరిపడా యూరియా దొరకడం లేదు. నాకు కనీసం 10 బస్తాలు అవసరం కాని ఒక్క బస్తామాత్రమే ఇస్తున్నారు. ఏమీ చేసుకోవాలో తెలియడం లేదు. కోసూరి రాజబాబు, రైతు, రాయగూడెం

## సిసి రోడ్డు వేయాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

### ఇబ్రహీంపట్నం సిపిఎం మున్సిపల్ కన్వీనర్ ఎల్లేష్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 26: ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ ఎల్లేష్ మాట్లాడుతూ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్య పై సర్వే కార్యక్రమం చేయడం జరిగింది, ఇబ్రహీంపట్నం లో ఎమ్మార్వో ఆఫీస్ నుండి వినోభ నగర్ వరకు సి సిరోడ్డు రోడ్డు వెయ్యాలి, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రోడ్ వైనింగ్ పేరుతో రోడ్ వేయడానికి 200 పిట్ల వెడల్పుతో కొలతలు వేయడం జరిగింది, ప్రజలకు నష్ట పరిహారం ఇవ్వలేదని, ఆ రోడ్డు పనులను నిలిపి వేశారు, ప్రజలకు నష్ట పరిహారం ఇచ్చి పనులు ప్రారంభించాలి, 1 వార్డు లో చంద్ర కల టాకీస్ ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది,, వాహనాలకు రాక పోకడలకు ప్రమాదం జరిగే ప్రదేశంగా మారింది, , ప్రక్కన యుపిఎస్,ఉర్దూ మీడియం, సిపిఎస్ మూడు స్కూలు ఉండడంతో స్కూల్ విద్యార్థులకు ప్రజలకు చాలా ఇబ్బంది పడుతున్నారు , కనుక ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు వేయాలని, ప్రభుత్వం నికి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమం లో సిపిఎం మున్సిపల్ కార్య దర్శి చింత పట్ల ఎల్లేశ, మున్సిపల్ కమిటీ సభ్యులు వై స్వప్న,, మల్లెల దశరథ, మల్లెల నర్సింహా, డోంకి నర్సింహా, చింత పట్ల ప్రమోద్, ముత్యాల బాలరాజ్, ముదిగొండ ఎల్లప్ప, మనోహర్ తదితరులు పాల్గొన్నారు



## గర్భిణీలు, రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ



గోకవరం నేటి శుభోదయ::: విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాలశ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అయన సిబ్బంది గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సిబ్బంది మనోజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 27 ) ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ 35 వార్డ్ పరిధిలో గల గాజులు వీధి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థకు సాంకేతికతను మేలవించడం ద్వారా ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత ఉంటుందన్నారు. స్మార్ట్ కార్డుతో క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే మొత్తం రేషన్ లావాదేవీలు అన్ని తెలియజేస్తాయి అన్నారు. గత ప్రభుత్వంలో గాడి తప్పిన ప్రజాపంపిణీ వ్యవస్థ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు చేరువుగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వార్డు అధ్యక్షులు శ్రీ లంక త్రినాథ్ , మాజీ కార్పొరేటర్లు శ్రీ ఆనందరావు శ్రీ పిల్లి రమణ లక్ష్మి , ఏ ఎస్ ఓ శ్రీ హరి , రఘు , సతీష్ , బాషా , మంగ , అరుణ , కళ , కళావతి , సంధ్య , ఐశ్వర్య , అశోక్ , సంధ్య , అప్పారావు, చందు , నౌషద్ , కూటమి ఇతర నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను అందజేసిన మహేశ్వరం డిసిపి సునీతరెడ్డి

### మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో..తుక్కుగూడ మున్సిపాలిటీ లో.. అందజేసిన నాయకులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది అనంతరం డిసిపి సునీత రెడ్డికి మట్టి వినాయకుడిని మహేశ్వరం నాయకులు అందజేసి మహేశ్వరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని నాయకులు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ని కోరారు అలాగే... మహేశ్వరం సిఐ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని.. మాట్లాడుతూ మహేశ్వరం మండల కేంద్రంలో.. అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది నాయకులు అందరూ కలిసి డిసిపి సునీత రెడ్డికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు

## మేకిన్ ఇండియాకు కొత్త అధ్యాయం : మోడీ



అహ్మదాబాద్ : అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాల కోసం లిథియం - అయాన్ బ్యాటరీ తయారీ కేంద్రాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ.. 'ఈ లిథియం అయాన్ బ్యాటరీ తయారీ కేంద్రం భారతదేశం యొక్క మేక్ ఇన్ ఇండియాకు కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇది భారత్ యొక్క మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్ లక్ష్యాల సాధనలో పెద్ద ముందడుగు' అని ఆయన అన్నారు. దేశంలో ప్రారంభమైన ఈ కేంద్రం ద్వారా భారత్ వంద దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలను ఎగుమతి చేయనుంది. గణేష్ ఉత్సవం రోజున ప్రారంభించిన ఈ కేంద్రం మేక్ ఇన్ ఇండియా కొత్త అధ్యాయంకు నాంది. ఈరోజు భారత్‌కు జపాన్ మధ్య స్నేహబంధానికి కొత్త కోణాన్ని అందిస్తోంది. ఒక విధంగా ఇరు దేశాల మధ్య స్నేహానికి 13 ఏళ్లు. అంటే టీనేజ్. ఈ వయసు రెక్కలు విప్పే కాలం. కలలు ఉద్భవించే కాలం. ఈరోజు మారుతి సుజుకి టీనేజ్ సంవత్సరాల్లోకి అడుగుపెడుతున్నందుకు సంతోషంగా ఉన్నాను. గుజరాత్ ముఖ్యమంత్రిగా నేనున్న సమయంలో 2012లో హన్సల్‌పూర్‌లో సుజుకి భూమిని కేటాయించాను. భారత్ విజయగాథకు బీజాలు 13 సంవత్సరాల క్రితమే నాటాము' అని అన్నారు. భారతదేశానికి ప్రజాస్వామ్యశక్తి, జనాభా ప్రయోజనమూ ఉన్నాయని మోడీ అన్నారు. దేశంలో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి పెద్ద సంఖ్యలో ఉంది. ఇది ప్రతి భారతీయ భాగస్వామికి గెలుపును అందిస్తుందని ప్రధాని తెలిపారు. జపాన్‌కు చెందిన సుజుకీ భారత్‌లో ఉత్పత్తి చేస్తోంది. ఇక్కడ తయారైన కార్లను జపాన్‌కు తిరిగి ఎగుమతి చేస్తామని మోడీ పేర్కొన్నారు.ం

## ఇరాన్‌తో దౌత్య సంబంధాలను కొనసాగించబోం



మెల్‌బోర్న్ : ఇరాన్‌తో దౌత్య సంబంధాలను కొనసాగించబోమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మంగళవారం ప్రకటించారు. ఇరాన్ రాయబారిని తమ దేశం నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్‌లో ఉన్న ఆస్ట్రేలియా దౌత్యవేత్తలను కూడా వెనక్కి రప్పించనున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియాలో రెండు యూదు వ్యతిరేక దాడులకు ఇరాన్ నేతృత్వం వహించిందని ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఆరోపించారు. సిడ్నీ రెస్టారెంట్, మెల్‌బోర్న్ యూదుల ప్రార్థనా మందిరంపై జరిగిన దాడులకు ఇరాన్‌తో సంబంధం కలిగిఉందని నిఘా సంస్థ ఆస్ట్రేలియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ (ఎఎస్‌ఐఓ) ధృవీకరించిందని అన్నారు. ఎఎస్‌ఐఓ సమాచారం తమను కలతకు గురిచేసిందని ఆస్ట్రేలియా ప్రధాని అన్నారు. దాడుల్లో తమ ప్రమేయం లేదని కప్పిపుచ్చేందుకు ఇరాన్ ప్రభుత్వం యత్నించిందని కానీ దాడుల వెనుక ఇరాన్ ఉన్నట్లు ఎఎస్‌ఐఓ విశ్వసనీయ నిఘా సమాచారాన్ని సేకరించిందని అన్నారు. ఇరాన్‌ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌ను ఉగ్రవాద సంస్థగా జాబితా చేసేందుకు ఆస్ట్రేలియా చట్టం చేయనుందని ఆయన పేర్కొన్నారు.ం

## ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి



పాట్నా : లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఓట్ల చోరీకి వ్యతిరేకంగా 'ఓటర్ అధికార్ యాత్ర'ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ యాత్ర మంగళవారం సుపాల్‌లో జరుగుతుంది. ఈ యాత్రలో నేడు వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్‌జెడి నేత తేజస్వియాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీహార్ కాంగ్రెస్ ఇంఛార్జి క్రిష్ణా అల్లవరు మీడియాతో మాట్లాడుతూ.. 'సార్వత్రిక ఎన్నికల్లో ఓటు చోరీ లేకపోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది. ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీపైన, ఇతర ప్రతిపక్షపార్టీల పైన ఉన్నాయి. ఓటు చోరీ జరగకపోయి ఉండి ఉంటే.. మోడీ మరోసారి ప్రధాని అయ్యేవారు కాదు. ఓట్లు దొంగిలించడం కారణంగానే బిజెపి అభ్యర్థులు ప్రతి నియోజకవర్గంలోనూ గెలిచారు. అందుకే మేము ఓటు చోర్ - గద్దీ చోర్ (ఓట్ల దొంగ.. సింహాసనం దొంగ) అని అంటున్నాము' అని ఆయన అన్నారు.ఐకాగా, ఈ యాత్రలో ఎస్‌పి అధినేత అఖిలేష్ యాదవ్, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్, తమిళనాడు సిఎం ఎం.కె స్టాలిన్‌తోపాటు పలువురు సీనియరర్ నేతలు కూడా పాల్గొననున్నారు.

## జమ్మూ కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలకు రెడ్ అలర్ట్



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జమ్మూ అండ్ కాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో కొన్ని జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్‌ను ప్రకటిస్తున్నట్లు వెల్లడించింది. రియాసి, జమ్మూ, సాంబ, కతువా, ఉదమ్‌పూర్, దోడా జిల్లాలకు ఐఎండి రెడ్ అలర్ట్ జారీ చేసింది. వీటితో పాటు మంగళవారం ఉదయం కిష్త్వార్ జిల్లాకు కూడా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్‌ను ప్రకటించింది. జమ్మూకాశ్మీర్‌లోని భారీ వర్షాలకు రోడ్లనీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా, హిమాచల్‌ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక చాంబా, మండి, కాంగ్రా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఐఎండి ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ రాష్ట్రంలో కొండచరియలు విరిగిపడి వరదలు సంభవించే అవకాశం ఉంది. దీంతో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండమని అధికారులు నివాసితులను కోరారు. అలాగే పంజాబ్‌లో లుథియానా, సంగ్రూర్, బర్నాలా, మాన్సా జిల్లాలో ఉరుమలు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

## పెరుగుతున్న కుబేరులు అప్పుల్లో ప్రభుత్వాలు



మొత్తం ప్రపంచ సంపద 471 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఇందులో సుమారు 16 ట్రిలియన్ డాలర్ల సంపద సుమారు మూడువేల మంది కుబేరుల మధ్య కేంద్రీకృతం కావడం ఆలోచించదగ్గ విషయం. ప్రపంచం మొత్తం లో అమెరికా, చైనా, రష్యాలు 50% బిలియనీర్లను కలిగి ఉన్నాయి. అమెరికా అత్యధిక సంపద 902 మంది బిలియనీర్ల చేతుల్లో ఉంది. చైనాలో 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద 450 మంది చేతుల్లో, ఇండియాలో 200 మంది కుబేరుల చేతుల్లో అత్యధిక సంపద కేంద్రీకృతమైనది. కొన్ని గణాంకాల ప్రకారం ప్రపంచంలోని మొత్తం సంపదలో 43 శాతం సంపద కేవలం 1% మంది చేతుల్లో ఉంది. కుబేరుల సంఖ్య పెరుగుతున్నా, ప్రపంచంలో పేదరికం మాత్రం పోవడం లేదు. ఈనాటికీ ప్రపంచంలో అత్యధిక శాతం మంది అత్యల్ప ఆదాయంతో జీవిస్తూ, జీవించడానికి కనీస మౌలిక సదుపాయాలు లేక చెట్ల క్రింద, ఫుట్‌పాత్‌ల మీద, మురికివాడల్లోను అత్యంత దుర్భర జీవితం గడుపుతున్నారు. కొన్ని దేశాల ప్రజలు తినడానికి తిండిలేక, తాగడానికి పరిశుభ్రమైన నీరు లేక అలమటిస్తున్నారు. అడ్డదారిలో డబ్బును సంపాదించడం, బినామీల పేరుతో కోట్ల కొలది సంపదను దాచడం, అందరికీ చెందవలసిన సంపద కేవలం కొద్ది మంది చేతిలో కేంద్రీకృతం కావడం వంటి చర్యల ద్వారా పేదలు మరింత పేదలుగా, కుబేరులు సంపదలో మరింత శక్తి వంతులుగా తయారు కావడం ప్రపంచంలో జరుగుతున్న దుర్మార్గమైన అవినీతి తతంగంగా పేర్కొనవచ్చు. తమ తెలివితేటలతో ధనవంతులుగా ఎదగడం ఒక ప్రక్రియ కాగా, అదే తెలివి తేటలతో, మోసంతో, సంపదనంతా ఒకే చోట కేంద్రీకృతం చేసుకోవడం అవినీతికి పరాకాష్ఠ. ప్రపంచ వ్యాప్తంగా ఈ అవినీతి జాడ్యం ఒక మహమ్మారిలా వ్యాపించింది. దీనికి అడ్డుకట్ట వేయడం ప్రస్తుతానికి సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. అవినీతికి, నిష్పాక్షికతకు ప్రతిరూపంగా కఠిన చట్టాలతో అవినీతిని అణచివేసే దేశాలుగా పేరుగాంచిన అమెరికా, చైనాల్లో కూడా అత్యధిక సంపద కేవలం కొద్ది కుటుంబాలకే పరిమితం కావడం ఆయా దేశాల ఆర్థిక డొల్లతనాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది. పైగా ఈ దేశాల ఆదాయం స్థిరాస్తుల పెరుగుదలవలన సాధ్యమయింది. ఆస్తుల విలువ పడిపోతే వీటి ఆర్థిక పతనం తథ్యం. ప్రస్తుత ప్రపంచ ఆదాయంలో అధిక శాతం రియల్ ఎస్టేట్, సాఫ్ట్‌వేర్ రంగాలనుంచి లభిస్తున్నది. అమెరికా, చైనా, జపాన్ దేశాలు జిడిపిలో ముందంజలో ఉన్నాయి. మరికొన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంతో అట్టుడికిపోతున్నాయి. ఎక్కడైతే సంపద సమానంగా పంచబడుతుందో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ప్రపంచ జనాభా పెరుగుతున్నది. పెరుగుతున్న జనాభాకు తగిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. విద్య, వైద్య, ఆరోగ్య రంగాలు అందరికీ అందుబాటులో ఉండాలి. ప్రజల తలసరి ఆదాయం పెరగాలి. అప్పుడే ప్రజల జీవన ప్రమాణాల స్థాయి మెరుగుపడుతుంది. ఆర్థిక అవినీతి వలన పేదలు ఇంకా పేదలుగా, ధనికులు మరింత ధనికులుగా మారిపోతున్నారు. ఆర్థిక అసమానతలు మరింత పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిణామాలకు మూలకారణం అవినీతి, ఆర్థిక దోపిడీ. ఆర్థికంగా ఎదగడానికి ఎన్నో అడ్డదారులు ఏర్పడుతున్నాయి. తక్కువ వేతనాలతో వెట్టిచాకిరీ చేయించడానికి బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించడం, మాదక ద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా, మహిళలను అనైతిక కార్యకలాపాలకు ఉపయోగించడం, ఉగ్రవాదులను ప్రోత్సహించడం ఇలా ఒకటేమిటి ఆర్థికంగా ఎదగడానికి చేసే అనైతిక చర్యలన్నింటినీ వినియోగించుకునే మార్గాలను సుగమం చేసుకోవడానికి చేసే అరాచకాలకు నడుస్తున్న ప్రపంచ చరిత్ర నిలువుటద్దం పడుతున్నది. ఆర్థిక అవినీతి అత్యంత పాపకార్యంగా మారిపోయి, అంతర్జాతీయ సమాజాన్ని శాసిస్తున్నది. ధనార్జన కోసం సాగే వేటలో సామాన్యులు సమిధలుగా మారిపోతున్నారు. అవినీతి విషవృక్షమై, శాఖోపశాఖలుగా విస్తరించి సామాన్యుల బతుకు ముఖచిత్రాలను తలక్రిందులు చేస్తున్నది. ఇకనైనా ప్రపంచ ఆర్థిక నీతి మారాలి. అభివృద్ధి అంటే అందరికీ కనీస అవసరాలు అందుబాటులోకి రావాలి. అపారమైన సంపద కేవలం కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతం కాకూడదు. అవినీతి రహితమైన ధనార్జన, ఆర్థిక ఎదుగుదల ఆహ్వానించదగ్గ పరిణామమే. అవినీతితో సంపన్నులు కావడం ముమ్మాటికీ అవాంఛనీయం. అవినీతి కోట్లాది మంది జీవితాలకు శాపంగా పరిణమిస్తున్నది. అవినీతి పరులను సమాజం క్షమించకూడదు. విలువల విధ్వంస ఫలితంగా ఏర్పడిన ఒక వ్యవస్థీకృత నేరం అవినీతి.

## గాజాలో మానవ కల్పిత క్షామం



లేని కరవును సృష్టించి గాజాను నాశనం చేస్తున్న ఇజ్రాయెల్ దుర్మార్గాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు గట్టిగా ప్రయత్నించక తప్పదు. కొన్ని నెలలుగా గాజాలో సహాయ కార్యక్రమాలు సాగిస్తున్న అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు, సహాయ సంస్థలు, డాక్టర్లు గాజా తీవ్ర దుర్భిక్షం అంచుల్లో ఉందని హెచ్చరిస్తున్నాయి. గాజాలో తిండిలేక ప్రతిరోజూ అనేక వందలాది మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నా, గాజాలో తాండవిస్తున్న తీవ్రకరవు, కాటకాలకు సంబంధించిన హృదయ విదారక కథనాలను పదేపదే ప్రపంచ దేశాలకు గాజా పౌర రక్షణ బృందాలు చాటి చెబుతున్నా ఇజ్రాయెల్ మాత్రం గత 22 నెలలుగా జాతి విధ్వంసక యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఈ కథనాలన్నీ కేవలం కట్టుకథలుగా తోసిపుచ్చుతోంది. ఇజ్రాయెల్ మిత్ర దేశాలు నామమాత్రపు ఆందోళన వ్యక్తం చేయడం తప్ప మరేమీ చేయడం లేదు. గతవారం ఐక్యరాజ్యసమితి మద్దతు గల ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేస్ క్లాసిఫికేషన్(ఐపిసి) గాజా నగరంలోను, పరిసర ప్రాంతాల్లోనూ మానవ కల్పిత క్షామం తాండవిస్తోందని అధికారికంగా నిర్ధారించింది. పశ్చిమాసియాలో ఇటువంటి పరిస్థితి రావడం ఇదే మొదటిసారి.

ఇక్కడ 5 లక్షల మందికి పైగా ఘోరమైన ఆకలితో అలమటిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితి నిపుణులు చెప్పారు. ప్రతి ఐదు కుటుంబాల్లో కనీసం ఒక కుటుంబమైనా తీవ్ర ఆహార కొరతలను ఎదుర్కొంటోందని, అలాగే పిల్లల్లో ప్రతి మూడో పిల్లవాడు లేదా అంతకన్న ఎక్కువ మంది తిండిలేక అలమటిస్తున్నారని ఐపిసి వెల్లడించింది. రోజూ ప్రతి పదివేల మందిలో కనీసం ఇద్దరైనా తిండిలేక దాపురించే రోగాలతో ప్రాణాలు కోల్పోతున్నారని వివరించింది. ఇజ్రాయెల్ ఒక పద్ధతి ప్రకారం అడ్డంకులు సృష్టిస్తున్నందువల్లే పాలస్తీనా భూభాగంలోకి ఆహారం వెళ్లడం లేదని యుఎన్ ఎయిడ్ చీఫ్ ఫ్లెచర్ స్పష్టం చేయడం గమనార్హం. ప్రఖ్యాత సంస్థ ఏదైనా అలాంటి విధ్వంసక నివేదికను వెల్లడిస్తే రణదాహంతో అల్లాడుతున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై ప్రభావం చూపిస్తుందని, అతని హృదయాన్ని ద్రవింప చేస్తుందని భావించడం పొరపాటే అవుతుంది. ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ గాజా సిటీలో ఎలాంటి కరవు లేదని వాదిస్తోంది. యుఎన్ నివేదిక హమాస్ ఉగ్రవాద సంస్థ చెప్పిన అబద్ధాల ఆధారంగా తయారు చేసిందని మండిపడింది. 2007 నుంచి ఇజ్రాయెల్ ముట్టడిలో ఉన్న గాజాలో నిత్యావసరాలు, మరే వస్తువులు ప్రవేశించకుండా ఇజ్రాయెల్ సుదీర్ఘకాలంగా ఆంక్షలు విధించింది. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి చేసిన తరువాత ఆ ఆంక్షలను మరీ కఠినతరం చేసింది. యుద్ధ విరమణ ఒప్పందాన్ని నెతన్యాహు ఉల్లంఘించిన తరువాత 2025 మార్చి 25 న గాజాలో ఎలాంటి నిత్యావసరాలు లేదా వస్తువులు ప్రవేశించకుండా మూడు నెలల పాటు ఇజ్రాయెల్ దిగ్బంధించింది. ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో ఇదివరకు నిర్వహించిన ఆహార పంపిణీ వ్యవస్థకు బదులుగా అమెరికా ఇజ్రాయెల్ సాయంతో ఏర్పాటైన గాజా హ్యూమనిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్‌ఎఫ్) అనే కొత్త సంస్థ ఏర్పాటైన తరువాత పరిమితంగా ఆహారాన్ని అందించడం జరుగుతోంది. దిగ్బంధంతోపాటు ఆహార పంపిణీపై ఇజ్రాయెల్ నియంత్రణ ఉండడంతో వేలాది మంది ఆకలి మంటలకు బలైపోతున్నారు. జిహెచ్‌ఎఫ్ కొద్దిగా ఏర్పాటు చేసిన ఆహార పంపిణీ కేంద్రాలకు అన్నార్తులైన పాలస్తీనియన్లు పరుగులు తీస్తుండడం, రద్దీని అదుపు చేయడానికి అన్న సాకున వారిపై ఇజ్రాయెల్ దళాలు, జిహెచ్‌ఎఫ్ వాలంటీర్లు కాల్పులు జరపడం నిత్యకృత్యమైపోతోంది. గత మే నెల నుంచి 1300 కన్నా ఎక్కువమంది పాలస్తీనియన్లు ఆహార పంపిణీ కేంద్రాల వద్ద ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని అంతర్జాతీయ సమాజం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నా, తాజాగా కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ అంగీకరించిందని ఖతార్, ఈజిప్టు దేశాలు ముందుకు తీసుకు వచ్చినా, కొత్తగా మళ్లీ నేరాలకు పాల్పడడానికి సిద్ధమవుతున్న రీతిలో గాజా సిటీని పూర్తిగా ఆక్రమించుకోడానికే ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేస్తోంది. గాజా నగరానికి ఉత్తరాన ఉన్న జబాలియాలోని శరణార్థుల శిబిరాలపై ఆదివారం రాత్రంతా దాడులు కొనసాగాయి. వైమానిక దాడులతోపాటు, ట్యాంకులతోనూ విరుచుకుపడుతోంది. గడిచిన 24 గంటల్లో 64 మంది మృతి చెందగా, 300 మంది గాయపడ్డారు. గాజా సిటీలోని నాజర్ ఆస్పత్రిపై సోమవారం జరిపిన దాడుల్లో ముగ్గురు జర్నలిస్టులతోపాటు కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 అక్టోబర్ 7న మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటివరకు 62 వేల మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. లక్షలాది మంది గాయపడ్డారు. 200 మందికిపైగా మీడియా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. గాజా సిటీ లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్‌కు ఇజ్రాయెల్ 60 వేల మందితో రిజర్వు దళాలను రంగం లోకి దింపింది. మొత్తం గాజా స్ట్రిప్‌ను తన ఆధీనం లోకి తెచ్చుకోవాలన్న రణకాంక్షతో ఇజ్రాయెల్ పేట్రేగిపోతోంది. హమాస్‌ను ఓడించి, బందీలను విడిపించేవరకు తాము నిద్రపోయేది లేదని ఇజ్రాయెల్ చెబుతోంది. గాజాలో పాలస్తీనియన్ల జీవితాలను, సమాజాన్ని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టేయాలన్నదే తన ఏకైక లక్ష్యం. రణకాంక్షతో ఇజ్రాయెల్ పేట్రేగిపోతోంది. ప్రపంచ దేశాల సాక్షిగా 2.3 మిలియన్ ప్రజలకు వ్యతిరేకంగా అత్యంత క్రూరమైన నేరాలు సాగుతున్నాయి. ఇకనైనా ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్ దురాగతాలను కొనసాగనీయకుండా నివారించే ప్రయత్రం చేయక తప్పదు.

## పింఛన్ల ఏరివేతకు స్పెషల్ డ్రైవ్ ఎందుకు?




రాష్ట్రంలో సామాజిక భద్రత పింఛన్ల పున:పరిశీలన పేరిట టిడిపి కూటమి ప్రభుత్వం నడుంకట్టి ఇప్పటి వరకు పింఛన్ పొందుతున్న లక్షల మంది పేదల గుండెల్లో మంట పెట్టింది. కనీసమాత్రపు కనికరం లేకుండా అనర్హత వేటు వేసి పెద్ద ఎత్తున వికలాంగుల పింఛన్లను సైతం రద్దు చేయబూనడం ప్రభుత్వ అమానుషానికి నిదర్శనం. తమ కుటుంబ పోషణకు కాస్తంత ఆసరా అవుతున్న పింఛన్ ఉంటుందో ఊడుతుందోనన్న భయాందోళనలు రాష్ట్ర వ్యాప్తంగా అలముకున్నాయి. ఆ పర్యవసానమే పింఛన్ల తొలగింపులకు నిరసనగా రోజురోజుకూ మిన్నంటుతున్న ఆందోళనలు. కూటమి ప్రభుత్వం రాగానే ఎన్నికల హామీ మేరకు వివిధ తరగతులకు ఇస్తున్న పింఛన్ మొత్తాలను పెంచడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పెన్షన్ పెరిగిందన్న ఆనందం పేదల్లో ఎంతోకాలం నిలవలేదు. రీ వెరిఫికేషన్ పేరిట గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లక్షల మందికి అనర్హులంటూ నోటీసులు జారీ చేస్తుండటంతో ఒక్కసారిగా కలకలం బయలుదేరింది. నోటీసులు అందుకున్న వారు తమ పింఛన్‌ను నిలుపుకునేందుకు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. వికలాంగులది మరీ దయనీయ పరిస్థితి. పింఛన్ పోతుందన్న బాధతో గుండెలు ఆగిపోతున్నవారు, కుంటుంబ సభ్యులతో సామూహిక బలవన్మరణాలకు పాల్పడుతున్న అభాగ్యులను చూస్తుంటే ఎంతటి పాషాణ హృదయాలైనా చలిస్తాయి. కానీ ప్రభుత్వం మాత్రం ఆ మరణాలకు, పింఛన్‌కు సంబంధం లేదని నివేదికలు తయారు చేయించడం ఘోరాతి ఘోరం. శనివారం శ్రీకాకుళం జిల్లా గార మండలంలో దంపతుల ఆత్మహత్య ఉదంతంలో సర్కారు ఇటువంటి దారుణానికి పాల్పడం సమాజానికే సిగ్గుచేటు. పింఛన్ల కోసం బోలెడన్ని నిధులు ఖర్చు చేస్తున్నామని ప్రతి నెలా పింఛన్ల పంపిణీ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులు, కూటమి గణాలు ఆకాశమే హద్దుగా ప్రచారం చేస్తున్నాయి. కూటమి సర్కారు అధికారంలోకొచ్చేనాటికి వివిధ కేటగిరీలన్నింటికీ కలిపి 66.34 లక్షల మందికి పెన్షన్లు అందుతుండగా ఈ ఆగస్టులో పంపిణీ చేసిన పింఛన్లు 62.19 లక్షలు. కూటమి ప్రభుత్వం మొదటి వార్షికోత్సవానికి తగిలించిన ట్యాగ్ లైన్ 'సుపరిపాలనలో ముందడుగు'. నాలుగున్నర లక్షల పేదల పింఛన్లకు నిర్దాక్షిణ్యంగా



కోతపెట్టి ఆ మాట మాట్లాడటం తగదు కాక తగదు. మంచి పరిపాలన అసలే అనిపించుకోదు. ధనవంతుల పింఛన్లు తీసేస్తే ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అనర్హత పేరిట అర్హులైన పేదల పింఛన్లకు ఎసరు పెట్టడం వల్లనే నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పదేళ్లుగా పింఛన్ పొందుతున్న వికలాంగులకు ఇప్పుడు అంగవైకల్యం కొలతలేసి అనర్హులుగా ప్రకటించి నోటీసులివ్వడం దుర్మార్గం. అప్పీల్ ప్రక్రియ ఒక పట్టాన లేదు. అన్నేసి కార్యాలయాలకు వికలాంగులు, మంచం పట్టిన వారు, దీర్ఘకాలిక రోగ గ్రస్తులు తిరగలేరు. అటువంటి వారి రోదనలను అగచాట్లను నిత్యం మీడియా కళ్లకుకడుతున్నా ప్రభుత్వం తన ఏరివేతలపై ముందుకేననడం ప్రభుత్వ అమానవీయతకు అద్దం పడుతుంది. అర్హులు ఆందోళన చెందవద్దంటూనే, గత ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అనర్హులు చేరారని, వారి పింఛన్లను తొలగిస్తామని ముఖ్యమంత్రే ప్రకటించి పేదల ఆసరాపై రాజకీయాలు ప్రేరేపించడం తగనిపని. ఇటువంటి ప్రకటనలు అడ్డగోలుగా పింఛన్లను తొలగించి పేదలను కడగండ్లపాల్జేస్తున్న అధికారులకు, సిబ్బందికి మరింత ఫ్రీహ్యాండ్ ఇచ్చి గో ఎహెడ్ అని నడిపిస్తాయి. ప్రతి నెలా పింఛన్లకు రూ.2,580 కోట్లు, ఏడాదికి రూ.31 వేల కోట్లు వ్యయం చేస్తున్నామంటూ, తమంతటి సంక్షేమపిపాసులు ఈ భూమ్మీద మరెవ్వరూ లేరని కూటమి నేతలు తమ వీపులు తామే చరుచుకుంటున్నారు. అదే నిజమైతే లక్షల సంఖ్యలో పింఛన్ల ఏరివేతకు స్పెషల్ డ్రైవ్ ఎందుకు? ఈ చర్యతో పింఛన్లను తగ్గించే ఉద్దేశం అర్థం కావట్లేదా? సామాజిక పింఛన్లు ప్రభుత్వం వేసే భిక్ష కాదు. ప్రజల హక్కు. పి-4 పథకం ద్వారా నిరుపేదలను పైకి తీసుకొస్తామంటున్న కూటమి ప్రభుత్వం, ఆ పేదలకు ప్రభుత్వం ద్వారా దక్కే కాస్తంత భరోసాకు గండికొట్టడాన్ని బట్టి ప్రభుత్వ అసలు నైజం బోధ పడుతుంది. పింఛన్ల ఏరివేతను ప్రభుత్వం తక్షణం నిలిపేయాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేయాలి. సార్వజనీన ప్రయోజనం కోసం నిబంధనలు సరళీకరించాలి.

## ఆప్ సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ నివాసంలో ఈడి సోదాలు



న్యూఢిల్లీ : మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ మాజీ ఆరోగ్యమంత్రి, ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ సహా ఇతరుల నివాసాలపై సోదాలు కొనసాగుతున్నాయని ఇడి వర్గాలు మంగళవారం తెలిపాయి. దేశ రాజధాని అంతటా 13 ప్రాంతాల్లో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నారని అన్నారు. ఢిల్లీలోని మునుపటి ఆప్ ప్రభుత్వం ఆరోగ్య మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించిన అవినీతి కేసుకు సంబంధించి ఈ చర్యలు తీసుకున్నట్లు ఈడి తెలిపింది. ప్రధాని విద్యా అర్హత వివాదంపై నుండి దృష్టిని మళ్లించేందుకు ఈడి సోదాలు చేపడుతోందని ఢిల్లీ మాజీ విద్యామంత్రి, సీనియర్ ఆప్ నేత మనీష్ సిసోడియా మండిపడ్డారు. ''నిన్న .. దేశం మొత్తం మోడీ డిగ్రీ గురించి ప్రశ్నలు లేవనెత్తింది. డిగ్రీ గురించి వాస్తవం బయటకు వచ్చినపుడు, దృష్టిని మళ్లించడానికి, ఈరోజు సౌరభ్‌భరద్వాజ్‌పై ఈడి దాడులు జరుగుతున్నాయన్న ప్రశ్న స్పష్టంగా ఉంది. మోడీ డిగ్రీ నకిలీదా కానీ ఆ ప్రశ్నకు సమాధానం చెప్పే ధైర్యం లేదు. అందుకే ఆప్ నేతలపై దాడులు ప్రారంభమయ్యాయి'' అని సిసోడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈడి ఆరోపించిన స్కామ్ జరిగిన సమయంలో భరద్వాజ్ మంత్రి కూడా కాదని, దీని అర్థం వారి డిగ్రీ నకిలీ అయినట్లే, ఈ కేసులు కూడా నకిలీవే అని అన్నారు. ఈ కేసులన్నీ నకిలీవి అనేందుకు ప్రత్యక్ష సాక్ష్యం మరో సీనియర్ ఆప్ నేత సత్యేందర్ జైన్‌పై కేసులని అన్నారు. ''సత్యేందర్ జైన్‌ను మూడేళ్ల పాటు జైలులో ఉంచారు. సిబిఐ మరియు ఈడి పగలు రాత్రి శోధించాయి. కానీ ఎటువంటి ఆధారాలు గుర్తించలేకపోయాయి'' అని అన్నారు.ం

## జమ్మూకాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్.. నలుగురు మృతి.. ఇళ్లులు ధ్వంసం



న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ బీభత్సం సృష్టించింది. దోడాలో మేఘావృతం కారణంగా ఒక్కసారిగా ఆకస్మిక వరదలు సంభవించాయి. నలుగురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. పది ఇళ్లులు ధ్వంసమయ్యాయి. ఆగస్టు 27 వరకు జమ్మూ డివిజన్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. ఇటీవలే కథువా, కిష్త్వార్‌లో క్లౌడ్ బరస్ట్ జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఇది మరువక ముందే మరొకసారి ఆకస్మిక వరదలు హడలెత్తించాయి. కథువా, సాంబా, దోడా, జమ్మూ, రాంబన్, కిష్త్వార్ జిల్లాలతో సహా జమ్మూ ప్రాంతంలోని అనేక ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఈ క్లౌడ్ బరస్ట్ జరిగింది. ప్రతికూల వాతావరణం దృష్ట్యా జమ్మూ డివిజన్ అంతటా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మూసివేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొండచరియలు విరిగిపడటం, రాళ్ళు విరిగిపడటం వంటి కారణాలతో ముందు జాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేశారు. దోడాలోని ఒక కీలక రహదారి కొట్టుకుపోయింది. ఇక తావి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. అనేక నదులు, వాగులలో నీటి మట్టం ఇప్పటికే ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తోంది. రాత్రికి మరింత పెరుగుదల ఉంటుందని అధికారులు తెలిపారు. దుర్బల ప్రాంతాల్లో రెస్క్యూ, రిలీఫ్ బృందాలను అప్రమత్తంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. వారాంతంలో జమ్మూలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. 24 గంటల్లో 190.4 మి.మీ వర్షపాతం నమోదైంది. వందేళ్లలో ఆగస్టు నెలలో ఇది రెండవ అత్యధిక వర్షపాతం. ఆగస్టు 5, 1926న 228.6 మి.మీ అత్యధిక వర్షపాతం నమోదైంది. రెండవ అత్యధిక వర్షపాతం ఆగస్టు 11, 2022న 189.6 మి.మీ. నమోదైంది. ఇటీవల 190.4 మి.మీ వర్షపాతం రికార్డ్ సృష్టించింది.

## బీహార్ ఎన్నికల ముందే బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎంపిక.. కసరత్తు ప్రారంభం!



న్యూఢిల్లీ : త్వరలోనే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. అయితే ఈలోపే బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎంపిక చేయాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. బీహార్ ఎన్నికల షెడ్యూల్ రాకముందే కొత్త అధ్యక్షుడిని నియమించాలని హైకమాండ్ భావిస్తున్నట్లు వర్గాలు పేర్కొన్నాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికలు పూర్తికానున్నాయి. అనంతరం బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకాన్ని కూడా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం. ప్రస్తుతం జేడీ నడ్డా జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. పలుమార్లు పదవీకాలం పొడిగింపబడింది. దీంతో కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాలని ఆలోచన కలిగి ఉంది. అంతకంటే ముందే ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక వంటి కీలక రాష్ట్రాల్లో కొత్త రాష్ట్ర అధ్యక్షులను నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ నుంచి బీజేపీ జాతీయ మండలి సభ్యుడిగా.. గుజరాత్ నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికవుతారు. అనంతరం కొత్త అధ్యక్షుడి నామినేషన్ పత్రాలకు ప్రతిపాదకులుగా వ్యవహరించడానికి వీరిద్దరూ అర్హులు అవుతారు. అయితే కొత్త జాతీయ అధ్యక్షుడి ఎంపిక కుల, ప్రాంతీయ లేదా సామాజిక సమీకరణాల ఆధారంగా జరగకూడదని పార్టీ నాయకత్వం ఆలోచిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. పార్టీని బలోపేతం చేసే వ్యక్తిని మాత్రమే ఎంపిక చేయనున్నట్లు సమాచారం. జాతీయ స్థాయిలో సంస్థాగతంగా మంచి అనుభవం ఉన్న సీనియర్ నేతకు ఆ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.ు

## మీది బిచ్చపు బతుకు.. ఓట్లకోసం టోపీలు పెట్టుకుని ఇఫ్తార్ విందులకు వెళ్తారు..

**హైదరాబాద్, :** ఇటీవల టీపీసీసీ చీఫ్ చేసిన వ్యాఖ్యలతో తెలంగాణలో రాజకీయాల్లో హీటు పెరిగింది. ముఖ్యంగా బండి సంజయ్కాం, గ్రెస్ పీసీసీ అధ్యక్షుల మధ్య మాటల ఘర్షణ మీడియా ఫోకస్‌లోకి వచ్చింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇటీవల ఇచ్చిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల పరిపాటిపై తీవ్ర చర్చలను రేకెత్తిస్తున్నాయి. బండి సంజయ్ మాట్లాడుతూ.. మీది బిచ్చపు బతుకు. ఓట్ల కోసం టోపీలు పెట్టుకుని ఇఫ్తార్ విందులకు వెళ్తారు అని పీసీసీ అధ్యక్షుని పై విమర్శలు చేశారు. ఆయన జీవిత రాజకీయాలలో కనీసం వార్డ్ మెబర్ స్థాయి నుండి పోటీ చేసి గెలుస్తే, ఓటు చోరీ వంటి విషయాలు తెలిసేవని వ్యాఖ్యానించారు. కాగా, పీసీసీ అధ్యక్షుని వ్యాఖ్యలు కరీంనగర్ పార్లమెంట్ ప్రజలను అవమానపరిచే విధంగా ఉన్నాయని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ హామీలను ప్రజలు అడుగుతారన్నారని, కానీ దీనికి వ్యతిరేక వ్యూహాలను అమలు చేస్తున్నారు అని బండి సంజయ్ విమర్శించారు. ఎన్నికలు వున్నా లేకున్నా, మేము హిందువుల అండగా ఉంటున్నాం. తెలంగాణలో హిందూ ఓటు బ్యాంక్ ని తయారు చేస్తామని అని ఆయన పేర్కొన్నారు. ఇంకా, రోహింగ్యాలు 2014కు ముందు దేశంలోకి వచ్చినట్లు, కొన్ని రాష్ట్రాల్లో బీఆర్ఎస్, మమత నేతల పాలనలో ఆశ్రయం పొందిన విషయాలపై ఆయన టచ్ చేశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, బీసీ రిజర్వేషన్లను అడిగితే ముస్లిం రిజర్వేషన్లు ఇచ్చారు అని మండిపడ్డారు.అంతేకాక, వినాయక చవితి ఉత్సవాలు కూడా సరిగ్గా జరుపుకోలేని పరిస్థితి ఉందని, ప్రజలకు లేని ఇబ్బంది ప్రభుత్వానికి ఎందుకు అనే ప్రశ్నను కూడా బండి సంజయ్ ప్రశ్నించారు.

# బ్లేడ్ పట్టి శస్త్రచికిత్సలు చేస్తున్న రోబోలు



రజనీకాంత్ నటించిన రోబో సినిమాలో ఆపరేషన్ థియేటర్‌లో డెలివరీ చేస్తున్న హ్యూమనాయిడ్ రోబో సన్నివేశం ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పించింది. సినిమాల్లోనే కాదు.. వాస్తవ ప్రపంచంలోనూ రోబోలు సర్జరీలను చకచకా చేస్తున్నాయి. అన్నింటా మనం అన్నట్టు ఈ విషయంలో భారత్ సైతం

### తగ్గేదేలే అంటోంది.

వైద్య పరిశ్రమ అంచనాల ప్రకారం భారత్‌లో ఇప్పటివరకు రోబోలు సహాయకులుగా 1,50,000 కంటే ఎక్కువ శస్త్రచికిత్సలు జరిగాయి. అంతేగాక పూర్తిగా రోబోటిక్ శస్త్రచికిత్సలు సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నారు మన వైద్యులు. ప్రస్తుతం మన దేశంలో 1,000 మంది సర్జన్లు ఏటా 12,000 కంటే ఎక్కువ రోబోటిక్ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారంటే ఆశ్చర్యంవేయక మానదు.

### విదేశీ రోగులకూ సేవలు..

ఫలితాలను అంచనావేసే ప్రిడిక్టివ్ అనలిటిక్స్, వ్యక్తులనుబట్టి చికిత్సా మార్గాల ద్వారా ఆరోగ్యాన్ని, ఆరోగ్య సంరక్షణ నిర్ణయాలను మెరుగుపర్చడం, రోగనిర్ధారణ కచ్చితత్వం ద్వారా శస్త్రచికిత్సా విధానాల సామర్థ్యాన్ని కృత్రిమ మేధ పెంచుతోందని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. శస్త్రచికిత్స సమయాలను ఏఐ దాదాపు 15 శాతం తగ్గించగలదని అంటున్నారు. రోబోటిక్ శస్త్రచికిత్సల కోసం వచ్చే విదేశీ రోగులకు గమ్యస్థానంగా భారత్ అవతరిస్తోంది. యూఎస్, యూరప్ వంటి దేశాలతో పోలిస్తే వైద్య ఖర్చులు మనదగ్గర కనీసం 50 శాతం తక్కువ. అమెరికా, యూకే, నైజీరియా, కెన్యా, సౌదీ అరేబియా, ఉజ్బెకిస్తాన్, ఒమన్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా నుండి ఎక్కువ మంది రోగులు భారత్‌కు వస్తున్నారు. భారతదేశ సర్జికల్ రోబోటిక్స్ మార్కెట్ ప్రస్తుతం రూ.7,830 కోట్లకుపైగా ఉంది. 2030-31 నాటికి దాదాపు రూ.34,800 కోట్లకు చేరుతుందని అంచనా.

### సంక్లిష్ట విధానాల్లో సౌలభ్యం

గుండెకు సంబంధించినవి, క్యాన్సర్ (ఆంకాలజీ), ఆర్థోపెడిక్స్, వెన్నెముక, నరాల సంబంధమైనవి, జీర్ణాశయం, గైనకాలజీ, యూరాలజీ, జనరల్ సర్జరీ వంటి సంక్లిష్టమైన ప్రక్రియల కోసం రోబోటిక్ శస్త్రచికిత్సలను ఆసుపత్రులు నిర్వహిస్తున్నాయి. వివిధ రకాల సంక్లిష్ట విధానాలను నిర్వహించడానికి సంప్రదాయ పద్ధతులకు మించిన సౌలభ్యం, కచ్చితత్వం, నియంత్రణను రోబోటిక్స్ అందిస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### ఇలా చేస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక శస్త్రచికిత్సా వ్యవస్థలలో.. భారత్‌లో ఎక్కువగా ఉపయోగిస్తున్నది 'డా వించీ సర్జరీ విధానం'. ప్రపంచ వ్యాప్తంగా ఈ విధానం ద్వారా సుమారు 8 లక్షల సర్జరీలు జరిగాయట. మనదేశంలో నిర్వహించే అత్యంత సాధారణ క్లినికల్ రోబోటిక్ సర్జికల్ వ్యవస్థలో కెమెరా ఆర్మ్, శస్త్రచికిత్సా పరికరాలతో కూడిన యాంత్రిక చేతులు (మెకానికల్ ఆర్మ్) ఉంటాయి. శస్త్రచికిత్స చేసే టేబుల్ పక్కన కంప్యూటర్ కన్సోల్‌లో కూర్చుని ఈ యాంత్రిక చేతులను సర్జన్ నియంత్రిస్తారు. త్రీడీ వ్యూలో పెద్దగా, అధిక స్పష్టతతో శస్త్రచికిత్స చేపట్టే భాగాన్ని ఈ కన్సోల్ చూపుతుంది.

### మెరుగైన ఫలితాలు..

అత్యవసరం కాని శస్త్రచికిత్సలకు రోబోటిక్స్ విభిన్న ప్రయోజనాలను అందించగలవని వైద్యులు అంటున్నారు. గాయం చుట్టుపక్కల కణజాలాలకు నష్టం తగ్గించేలా శస్త్రచికిత్సను కచ్చితంగా నిర్వహించడం ఇందులోని ప్రత్యేకత. రోబోటిక్స్‌తో మరో ప్రయోజనం ఏమిటంటే మరింత నియంత్రణ, స్పష్టంగా చూసే వీలు ఉండడంతో సంక్లిష్ట, వీలుకాని భాగాలనూ చేరుకోవచ్చు. అధిక సామర్థ్యం, శస్త్రచికిత్స తదనంతరం ఖర్చులు తగ్గడం, ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉండటం, ఔషధ మోతాదు తగ్గడం తదితర ప్రయోజనాలు ఉండడంతో ఈ ప్రక్రియ దేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది.

### ఖరీదైన వ్యవహారమే

రోబోటిక్ సర్జరీలకు డిమాండ్ పెరుగుతున్నప్పటికీ.. ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి చేయాల్సిన ముందస్తు పెట్టుబడి ఆసుపత్రులకు ఆందోళన కలిగిస్తోంది. రోబోటిక్ సర్జరీలలో చార్జీలు కేసును బట్టి.. ప్రధానంగా శస్త్రచికిత్స రకాన్ని బట్టి మారతాయి. డా వించీ రోబోటిక్ సర్జరీకి అవసరమైన యంత్ర పరికరాల విలువ సుమారు రూ.14 కోట్ల నుంచి గరిష్ఠంగా 20 కోట్ల వరకు ఉంటుందట. వార్షిక నిర్వహణ వ్యయాలు రూ.87 లక్షల నుంచి రూ.1.3 కోట్ల వరకు ఉంటాయని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. ఖరీదైన వ్యవహారం కాబట్టి చిన్న ఆసుపత్రులు, గ్రామీణ ప్రాంతాల్లో వీటి వినియోగం ప్రశ్నార్థకమేనని చెబుతున్నాయి. ఎస్ఎస్ ఇన్నోవేషన్ ్స ఇంటర్నేషనల్, మెరిల్ లైఫ్ సైన్సెస్, రిలయన్ ్స ప్రమోట్ చేస్తున్న యాడ్‌వర్బ్ టెక్నాలజీస్, మెడ్‌ట్రానిక్ వంటి కంపెనీలు ఈ అడ్డంకిని తొలగించడానికి భారీ అడుగులు వేస్తున్నాయి. అయితే రోబోటిక్ సర్జరీలపట్ల ప్రజల్లో అవగాహన పరిమితంగా ఉండడం, సమగ్ర బీమా కవరేజ్ లేకపోవడం వల్ల రోగులకు అధిక భారం పడుతోంది. సుమారు 70 శాతం తక్కువ ఖర్చుతో సంప్రదాయ పద్ధతుల్లో శస్త్ర చికిత్సలకు వీలుండడం ఈ రంగం వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయన్నది నిపుణుల మాట. ఇన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ రోబోటిక్ సర్జరీలు పెరుగుతుండడం గమనార్హం.

### రెండో స్థానంలో దక్షిణాది..

దేశంలో సర్జికల్ రోబోల వినియోగంలో ఉత్తర భారతదేశంలోని ఆసుపత్రుల వాటా 35 శాతంగా ఉందని నివేదికలు చెబుతున్నాయి. ప్రధానంగా ఢిల్లీ-ఎన్ సీఆర్ ఈ విషయంలో ముందుంది. ఆ తర్వాతి స్థానంలో 30 శాతం వాటాతో దక్షిణ భారతం నిలిచింది.

# ఈ మారణహోమం ఆగేదెలా?



'భార్యాభర్తలన్నాక ఇదంతా మామూలే కదా...' అన్నాడు గ్రేటర్ నోయిడాలో భార్యను హత్యచేసిన తర్వాత విపిన్ భాటీ అనే యువకుడు. బహుశా హైదరాబాద్‌లోని మేడిపల్లిలో గర్భిణిగా ఉన్న భార్యను గొంతు కోసి చంపి, మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోసి మూసీ నదిలో పడేసిన మహేందర్‌రెడ్డిని అడిగినా... భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలో రెండేళ్లపాటు భార్యను మానసికంగా, శారీరకంగా హింసించి తిండి కూడా పెట్టకుండా మాడ్చి ఆమె మరణానికి కారణమైన నరేశ్‌బాబును అడిగినా... పెళ్లయిన మూడు నెలలకే భార్యను ఊపిరాడకుండా చేసి చంపేసిన వరంగల్ జిల్లాలోని గణేశ్‌ను అడిగినా... మహబూబ్‌నగర్ జిల్లాలో భార్యను హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేసిన శ్రీశైలంను అడిగినా ఇదే చెబుతాడు. కేవలం రెండు మూడు రోజుల వ్యవధిలో వేర్వేరు చోట్ల జరిగిన ఈ ఘటనలు సమస్య తీవ్రతను చాటుతున్నాయి. అదనపు కట్నం కోసమో, అనుమానంతోనో, తమకన్నా అధికంగా సంపాదిస్తున్నదనో భార్యల్ని హింసించడం, హతమార్చటం సర్వసాధారణంగా మారింది. అందుకే 'భార్యాభర్తలన్నాక ఇదంతా మామూలేగా...' అనగలిగాడు విపిన్. ఈ ఉదంతాలన్నిటిలో మధ్యవర్తులు రాజీ చేశారని, అంతా బాగానే ఉందనుకున్నామని, ఇంతలోనే ఘోరం జరిగి పోయిందంటూ తల్లి తండ్రులు బావురుమనటం చూస్తాం. ఒకపక్క ఐపీసీ సెక్షన్ 498-ఏ దుర్వినియోగానికి గురవుతున్నదంటూ పదేళ్ల క్రితం మొదలైన అలజడి పర్యవసానంగా 2014లో అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలు జారీచేసింది. అటు తర్వాత అరెస్టులు తగ్గిపోయాయనీ, ఇది బాధిత మహిళలకు మరింత సమస్యాత్మకంగా మారిందనీ మహిళా సంఘాలూ, హక్కుల సంఘాలూ అభ్యంతరాలు చెప్పినా ఫలితం లేకపోయింది. ఇప్పుడు 498-ఏ భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)లో సెక్షన్ 85గా వచ్చిచేరింది. జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) నివేదికల్లో ప్రస్తావించే వరకట్నం వేధింపు కేసుల సంఖ్య, వాటిల్లో నిందితులు నిర్దోషులుగా విడుదలవుతున్న వైనం చూపి రాజీకి వీలున్న నేరం (కాంపౌండబుల్ అఫెన్స్)గా మార్చాలని గతంలో ప్రయత్నాలు జరిగినా మహిళా ఉద్యమాలతో కేంద్రం వెనక్కి తగ్గింది. సమాజంలోనైనా, కుటుంబాల్లోనైనా మహిళలపై ఇలాంటప్పుడు నలుమూలల నుంచీ వచ్చే ఒత్తిళ్లు ఏ విధంగా ఉంటాయో అందరికీ తెలుసు. భర్త పూర్తిగా మారిపోయాడనీ, ఇకపై జాగ్రత్తగా మసలుకుంటాడనీ ఒత్తిళ్లు తెస్తే సులభంగా కరిగిపోయే భార్యలు కోకొల్లలు. భర్తపై కేసు పెట్టిందని చిన్నచూపు చూసే సమాజం, ఎలాగోలా కాపురాన్ని నిలబెట్టుకోవాలని అయినవారు బతిమాలటం, చంటిపిల్లలతో కోర్టుల చుట్టూ తిరగకతప్పని స్థితి, ఒంటరి మహిళగా బతకటం కష్టమన్న భయాందోళనలూ స్త్రీలు రాజీపడక తప్పనిస్థితిని కల్పిస్తున్నాయి. విచారణ పూర్తవుతున్న దశలో మాట మార్చటంవల్ల కేసులు వీగిపోతున్నాయి. దారుణ మేమంటే... కన్నకూతురిని హతమార్చాడన్న కోపం కూడా లేకుండా కొన్నిసార్లు తల్లితండ్రులు రాజీ పడుతున్నారు. డబ్బుల వల్లనో, బెదిరింపుల వల్లనో వెనక్కి తగ్గుతున్నారు. దేశంలో సామాజిక కట్టుబాట్లూ, సంప్రదాయాలూ మహిళల్ని కట్టిపడేసినంతగా మగవాళ్లను పట్టించుకోవటం లేదు. పర్యవసానంగానే ఈ హింసాత్మక ఘటనలు పదే పదే జరుగుతున్నాయి. జరుగుతున్న హింసతో పోలిస్తే పోలీస్ స్టేషన్లకూ, కోర్టులకూ వెళ్లే ఉదంతాల సంఖ్య అత్యల్పం. కులం పేరిట, మతం పేరిట 'పెద్దలు' రంగంలోకి దిగి భర్తను మందలించినట్టుగా, అతడు మారాడన్నట్టుగా చూపించి ఇకపై సమస్యలు రావని హామీ ఇస్తున్నారు. ఇప్పుడు కన్నుమూసిన యువతుల్లో అనేకులు ఆ నరకకూపాల్లోకి మళ్లీ ప్రవేశించి ప్రాణాలు కోల్పోయినవారే. ఇలాంటివి జరిగినప్పుడు గతంలో రాజీకి ప్రయత్నించిన 'పెద్దల్ని' కూడా బాధ్యులుగా చేరిస్తే తప్ప ఈ మారణ హోమం ఆగదు. దౌర్జన్యం చేయటం, హింసించటం చట్టం దృష్టిలో నేరం. ఆ నేరాన్ని పోలీసుల వరకూ పోనీయకుండా చేసి, నోళ్లు మూయించి రాజీకి ప్రయత్నిస్తున్న వారు కూడా నేరంలో భాగస్వాములే అని గుర్తించాలి. అసలు 2022 తర్వాత ఎన్‌సీఆర్‌బీ నివేదికలు కేంద్రం వెలువరించటం లేదు. కనీసం పోలీసుల వరకూ వస్తున్న కేసుల గణాంకాలైనా తెలియక పోతే సమాజాన్ని పీడిస్తున్న సమస్యపై కఠిన చట్టాలతోపాటు ఇతరత్రా ఏం చేయాలో ఆలోచించటం ఎలా సాధ్యం? విపిన్ లాంటివాళ్లు భార్యల్ని హింసించడం మామూలే అన్న ధోరణికి పోవటాన్ని చూసైనా తీరు మార్చుకోవాలి. మౌనంగా ఉండిపోయి మనమంతా పరోక్షంగా ఆ నేరాల్లో భాగస్వాములమవుతున్నామని గుర్తుంచుకోవాలి.

# ఇదేనా పారదర్శకత! ఇదేనా 'నిష్పాక్షికత'?



''చట్టసభల్లో వాదోపవాదాలుండాలి, అవి లేకపోతే సభలు జీవంలేని రాతి భవనాలుగా మిగిలిపోతాయి'' అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభిప్రాయపడ్డారు. ఆదివారం అఖిల భారత స్పీకర్ల సమావేశంలో షా ఈ వ్యాఖ్యలు చేశారు. సార్ చెప్పిన మాటలు అక్షర సత్యాలు. కానీ, పార్లమెంటులో వీరు అనుసరిస్తోందేమిటి? మంద బలంతో ప్రతిపక్షాల గొంతునొక్కుతున్న వారే ఇప్పుడు చట్టసభల్లో వాదోపవాదాలుండాలని సెలవిస్తున్నారు! అంతే కాదు ''చట్టసభలు రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, ప్రజల సమస్యలను లేవనెత్తడానికి సభ నిష్పక్షపాత వేదిక కావాలి'' అని కూడా షా ఆకాంక్షించారు. మరి ఈ నిష్పాక్షికత ఎందుకు కొరవడుతోంది? ప్రజాసమస్యలు చర్చించ కుండా సభలను వాయిదాలు వేస్తుందెవరు? కేంద్రంలో వీరు అధికారంలోకి వచ్చింది మొదలు ప్రజల హక్కుల హననం అప్రతి హతంగా కొనసాగుతూనే ఉంది కదా. వాటి మాటేంటి? ప్రజాస్వామ్యానికి ఊపిరి చట్టసభలు. వాటిలో చర్చలు జరిగితేనే నిజానిజాలేమిటో ప్రజలకు తెలుస్తాయి. ప్రభుత్వం తీసుకోస్తున్న చట్టాల లోటుపాట్లేమిటో ఇక్కడ చర్చలు జరిగితేనే తెలుస్తాయి. కానీ విపక్ష పార్టీలు చర్చలకు పట్టుపడ్డం పాలకపక్షం దానికి ససేమిరా అనడం పరిపాటిగా మారి పోయింది. ఏవరికైనా పట్టువిడుపులుండాలి. కానీ, విపక్షాలు ఇచ్చిన అన్ని వాయిదా తీర్మానాలను బుట్టదాఖలు చేస్తూ చర్చకు ఆస్కారమివ్వనిది సర్కారు వారే కాదా! పైగా ''విపక్షాలు దారి తప్పాయని పార్లమెంట్‌ను జరగనీయకుండా అడ్డం పడుతున్నాయి'' అని వారిమీదకే నెపం నెట్టి చేతులు దులుపుకుంటున్నారు? ఫలితంగా ప్రజా సమస్యలపై చట్టసభలో చర్చలు జరగడం లేదు. కానీ వీధి పోరాటాలు మాత్రం జరుగుతున్నాయి. దీనివల్ల ప్రజలకు.. దేశానికి ఎలాంటి మేలు జరుగు తుంది? దానికి పాలకపక్షంగా మీ బాధ్యతెంత? పార్లమెంట్‌లో ఎంపీలు లిఖిత పూర్వకంగా అడిగే ప్రశ్నలకు, మంత్రులు ఇచ్చే జవాబుల్లో పస కనబడడంలేదు. అంతా యాంత్రికంగా, మొక్కుబడిగా జరుగుతు న్నట్టు కనపడు తోంది. నిజానికి గత కొద్ది సంవత్సరాలుగా పార్లమెంట్‌లో అద్భుతమైన ప్రసంగాలు కానీ, చర్చలు కానీ జరిగిన దాఖలాలు లేనేలేవు. ఒకప్పుడు హేమాహేమీలైన నేతలు మాట్లాడుతుంటే మీడియా, అతిథుల గ్యాలరీలు కిక్కిరిసిపోయి కనిపించేవి. ఇప్పుడు పార్లమెంట్ గ్యాలరీలు మీడియా ప్రతినిధులు కూడా లేక వెలవెలబో తున్నాయి. అందుకే చట్టసభలు ఒక ప్రహసనంలా మారిపోయాయి. విపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాల పాలనను గవర్నర్ల ద్వారా స్తంభింజేయడం మొదలు పహల్గాం ఉగ్రదాడి, బీహర్ 'సర్', కర్నాటక ధర్మస్థల వ్యవహారం, ఇప్పటికీ రావణకాష్టంలా రగులుతున్న మణిపూర్ గురించి కానీ, ఆర్టికల్ 370 రద్దు విషయం కానీ, రైతు, కార్మిక వ్యతరేక చట్టాలు కానీ.. ఇలా ఒకటేమిటి? ఇప్పుటి ''పదవీచ్యుతి'' బిల్లు సహా ఏ అంశాలను చర్చకు పెట్టారు? ఎన్ని సార్లు విపక్షాల ప్రశ్నలకు బాధ్యతగా సమాధానమిచ్చారు? ఇలా చెబుతూపోతే కొండవీటి చేంతాడంత జాబితా అవుతుంది. పహల్గాం ఉగ్రదాడి, తదనంతర ఆపరేషన్ సిందూర్‌తోపాటు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌ను, ఉగ్రవాదాన్ని ఒంటరిపాటు చేయడానికి వివిధ పార్టీల నేతలను దేశదేశాల్లో తిప్పిన సర్కారు ఈ దేశ ప్రజలకు వివరించడానికి మాత్రం పార్లమెంటును సమావేశ పర్చలేకపోయింది? ఇదేనా పారదర్శకత! ఇదేనా 'నిష్పాక్షికత'? వాస్తవానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఏ అంశంపైన అయినా సరే చర్చకు ప్రభుత్వం భయపడ కూడదు. బాధ్యతగా చర్చకు అవకాశమివ్వాలి. ప్రశ్నలకు సమాధానమివ్వాలి. విమర్శలను స్వీకరించాలి. సభ ఆమోదం పొందాలి. కానీ, ఈ ప్రభుత్వం భయపడుతోంది. అధిక సంఖ్యాక సభ్యులు తన పక్షాన ఉండి కూడా ఆందోళన చెందుతోంది? చర్చలను అనుమతించేందుకు నిరాకరిస్తోంది. ఎందుకు? అనుమతిస్తే ప్రజలకు సత్యాలు వెల్లడవుతాయని సర్కార్ జంకుతోందా? చర్చలకు అవకాశం లేని పార్లమెంటు శకంలోకి భారత్ ప్రవేశించిందా? అన్న అనుమానం కలుగుతోంది. ఇదే నిజమైతే ప్రజాసమస్యల పరిష్కారానికి అవసరమైన చట్టాలు, నిర్ణయాలు చేయాల్సిన చట్టసభలు నిర్జీవ రాతిభవనాలుగానే మిగిలిపోతాయి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620